

www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

16

ప్రకాశం

శుక్రవారం 18 ఆగస్టు, 2017



పత్తి విత్తనాలు విత్తుతున్న మహిళలు

ఊపందుకున్న ఖరీఫ్ సాగు


- 40 శాతం విస్తీర్ణంలో వివిధ పంటలు
- ఖరీఫ్‌కు జీవం పోసిన తాజా వర్షాలు
- 21 మండలాల్లో అధికం, 29 మండలాల్లో సాధారణ వర్షపాతం
- ఈ పక్షంలోనే 50వేల హెక్టార్లలో విత్తనం
- కంది, పత్తి, సజ్జ సాగు

జిల్లాలో తాజాగా కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ సాగుకు జీవం పోశాయి. పక్షం రోజుల క్రితం వరకు ఈ సీజన్‌లో ఇక పంటల సాగు కష్టమేనన్న వాతావరణం ఉంది. ఇటీవల కాలంలో ఓ మోస్తరు నుంచి భారీగా వర్షాలు కురియడంతో ఖరీఫ్ సాగును రైతులు ముమ్మరంగా చేపట్టారు. పది, పదిహేను రోజులుగా వివిధ ప్రాంతాలలో పంటల సాగు ఊపందుకుంది. ఈ మధ్య కాలంలో సుమారు 52వేల హెక్టార్లలో విత్తనం వేశారు. ఇప్పటి వరకు ఈ సీజన్‌లో సుమారు 97 వేల హెక్టార్లలో పంటల సాగు జరగ్గా అందులో అత్యధికంగా కంది, పత్తి, సజ్జ వేశారు.

వివరాలు 15లో..



వచ్చే నెలలో జిల్లాకు సీఎం



- గుండ్లకమ్మ, కొరిశపాడు ఎత్తిపోతల ప్రారంభం
- జిల్లా యంత్రాంగానికి అధికారిక సమాచారం
- పెండింగ్ సమస్యలపై అధికారుల దృష్టి
- నేడు గుండ్లకమ్మను సందర్శించనున్న కలెక్టర్

ఒంగోలు, ఆంధ్రజ్యోతి : వచ్చే నెలలో జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చే అవకాశం ఉంది. గుండ్లకమ్మ, కొరిశపాడు ఎత్తిపోతల పథకాలను ఆయన ఆ సందర్భంగా ప్రారంభిస్తారు. ఆ మేరకు జిల్లా యంత్రాంగానికి ఉన్నతస్థాయి అధికారుల నుంచి **మిగతా 15వ పేజీలో...**

బోర్లపై కదలిక

- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన
- పశ్చిమ ప్రాంతంలో పలు బోర్ల మూసివేత



15 లో

నిర్వాసితులకు న్యాయం చేస్తాం



చారిత్రక కంభం చెరువును పరిశీలిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్

వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేస్తామని, వచ్చే ఏడాది తొలిదశ పనులు పూర్తి చేస్తామని కలెక్టర్ వి. వినయ్‌చంద్ అన్నారు. గురువారం గిద్దలూరు నియోజకవర్గంలోని కంభం, బేస్తవారపేట మండలాల్లో ఆయన పర్యటించారు. నీరు -ప్రగతి కార్యక్రమంలో చేపట్టిన చెక్‌డ్యాంలు, పూడికతీత పనులు, నీటి కుంటలతో పాటు మల్బరీ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కంభం చెరువును సందర్శించారు.


16 లో

నిరాడంబరంగా కొండపి ఎమ్మెల్యే వివాహం

కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి వివాహం గురువారం వేకువజామున 3 గంటలకు తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో నిరాడంబరంగా జరిగింది. ఉలవపాడు మండలం చాగొల్లు గ్రామానికి చెందిన లేళ్ల రాజేశ్వరిని ఆయన వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఆమె సింగరాయకొండ జూనియర్ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు.



జాగ్రత్తలతో నవవసంతం



వచ్చే శుక్రవారం నుంచి వినాయక నవరాత్రుల ప్రారంభం

ముందస్తు అనుమతి తప్పనిసరి

ఉత్సవ నిర్వహణ ఇలా

పూర్తిగా మట్టితో తయారు చేసిన వినాయకుడు

ఒంగోలు కల్చరల్ : వారం రోజుల్లో అంటే వచ్చే శుక్రవారం నుంచే వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కాబోతున్నాయి. ఏటా భాద్రపద శుక్ల చవితిని వినాయకచవితి పండుగగా జరుపుకుంటాం. ఆ రోజు నుంచి నవరాత్రుల ఉత్సవాలు నిర్వహించుకోవటం ఆనవాయితీ. వీటి నిర్వహణ కోసం ఊరూరా, వాడవాడలా పందిళ్ల వెలుస్తాయి. వివిధ రకాల్లో అపురూపమైన వినాయక విగ్రహాలను ఉంచి పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అనేక చోట్ల నిర్వాహకులు కమిటీగా ఏర్పడి భక్తులు, దాతల సహకారంతో అంగరంగవైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తుంటారు. నిర్వాహకులు వారి శక్తిని బట్టి ఉత్సవాలను మూడు రోజుల నుంచి పదకొండు రోజుల వరకు నిర్వహిస్తుంటారు. అనంతరం గణేశుని ఊరేగింపుగా దగ్గరలోని చెరువులు, నది, సముద్రం ఇలా పలుచోట్ల నిమజ్జనం చేస్తారు. ఈ ఉత్సవాల నిర్వహణకు, నిమజ్జనోత్సవానికి సంబంధించి కొన్ని ముందస్తు అనుమతులు, జాగ్రత్తలు నిర్వాహకులు తప్పనిసరిగా తీసుకోవాలి. అవేంటో చూద్దాం...

పోలీసు శాఖ నుంచి తీసుకోవాల్సిన అనుమతులివి...

- ☛ నిర్వాహకులు తాము ఏర్పాటు చేసే వినాయక పందిరి చిరునామా, విగ్రహం ఎత్తు, నిమజ్జనం తేదీ, నిమజ్జనోత్సవం వెళ్లే రూటు, నిమజ్జనం చేసే ప్రదేశం, నిర్వాహక కమిటీ సభ్యులు తదితర వివరాలను పొందుపరుస్తూ నిర్ణీత దరఖాస్తులో సంబంధిత పోలీసుస్టేషను నుంచి ముందస్తు అనుమతి తీసుకోవాలి.
- ☛ దీనికోసం ఏదేనా మీ సేవా కేంద్రంలో లేదా ఉపఖజానాలో నిర్ణీత రుసుం చెల్లించి, ఆ రశీదును దరఖాస్తుతో జతపరచాలి.
- ☛ సహజంగా ఉత్సవాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారో దాన్ని బట్టి రోజుకు 100 రూపాయల చొప్పున రుసుం చెల్లించాల్సి ఉంటుంది.
- ☛ నిమజ్జనోత్సవానికి విగ్రహాన్ని తీసుకువెళ్లే ట్రాక్టరు, లారీ వంటి వాహనాల రిజిస్ట్రేషను పత్రాలు, డ్రైవరు డ్రైవింగ్ లైసెన్స్ వంటి వాటి నకలూ జతపరచాలి.
- ☛ వీటిని పరిశీలించిన సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారి అనుమతిని మంజూరు చేస్తారు.

విద్యుత్‌శాఖ నుంచి...

- ◆ వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించే పందిళ్లలో విద్యుత్ దీపాలు, మైకు తదితరాలకు వినియోగించే విద్యుత్‌ను లైన్ల నుంచి ఉపయోగించు కోవటానికి విద్యుత్ శాఖ నుంచి తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది.
- ◆ ఏర్పాటు చేసే విద్యుద్దీపాల సంఖ్య, వాటి లోడును బట్టి ఆ శాఖ నిర్ణీత రుసుం వసూలు చేసి అనుమతిని మంజూరు చేస్తుంది.
- ◆ ముందస్తు అనుమతి లేకుండా విద్యుత్‌ను ఉపయోగించిన పక్షంలో ఆ శాఖకు చెందిన నిఘావిభాగం దాడులు చేసి భారీగా జరిమానా విధించే అవకాశం ఉంది.

ఆన్‌లైన్ పద్ధతి ప్రవేశపెడితే ఉపయోగం

ఉత్సవాలకు అవసరమైన అనుమతుల మంజూరు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆన్‌లైన్ పద్ధతిని ప్రవేశపెడితే ఉపయోగకరంగా ఉంటుందని పలువురు నిర్వాహకులు చెబుతున్నారు. దీని వలన సమయం ఆదా అవుతుందని వారు అంటున్నారు. ప్రస్తుతం మన పొరుగు రాష్ట్రమైన తెలంగాణ ప్రభుత్వం ఆన్‌లైన్‌లో అనుమతి మంజూరును ఈ ఏడాది నుంచి ప్రవేశపెట్టింది. దీని ప్రకారం దరఖాస్తు చేసుకోవటం, సంబంధిత పత్రాలను అప్‌లోడ్ చేయటం, రుసుం చెల్లింపు మొదలు అధికారులు అనుమతి మంజూరులాంటి ప్రక్రియలన్నీ ఆన్‌లైన్‌లోనే జరుగుతాయి. ఇందువలన నిర్వాహకులు పోలీస్‌స్టేషన్, మీసేవా కేంద్రాలు, విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ, సమయం ఆదా అవుతాయని వారంటున్నారు.

భక్తిభావంతో జరుపుకోండి... శాంతిభద్రతలకు సహకరించండి

ఒంగోలు డీఎస్పీ గుంటుపల్లి శ్రీనివాసరావు



వినాయక నవరాత్రి ఉత్సవాలను, నిమజ్జనోత్సవాన్ని భక్తిభావంతో జరుపుకోవాలి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు, ప్రజలు పోలీసుశాఖకు సహకరించాలి. ముఖ్యంగా నిమజ్జనం సందర్భంగా యువకులు మద్యం సేవించటం వలన శాంతిభద్రతలకు విఘాతం కలగటమే కాకుండా ఒక్కోసారి వారి ప్రాణాలకూ ముప్పు వాటిల్లుతుంది. ఇలాంటివి దొర్లకుండా పోలీసుశాఖ అన్ని చర్యలూ తీసుకుంటోంది. అందుకు నిర్వాహకులు, భక్తుల సహకారమూ తప్పనిసరి. తాటాకు, షామియానాలతో వేసే పందిళ్ల వద్ద ఏదేనా అగ్నిప్రమాదం సంభవిస్తే వెంటనే దానిని ఎదుర్కోవటానికి డ్రమ్ముల్లో నీరు, ఇసుక వంటివి నిర్వాహకులు ఏర్పాటుచేసుకోవాలి. ఉత్సవాలు జరిగినన్ని రోజులు రోజూ రాత్రిపూట పందిరి వద్ద తప్పనిసరిగా ఒకరిద్దరు ఉండాలి. ఇక విగ్రహాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణ, నిమజ్జనోత్సవానికి సంబంధించి పోలీసుశాఖ నుంచి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలి.

యువత నైపుణ్యాభివృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న రిటైర్డు ఐఏఎస్ అధికారి విద్యాసాగర్

- రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విద్యా సాగర్

ఒంగోలు కార్పొరేషన్ : యువత అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని, నైపుణ్యాభివృద్ధి సాధించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి విద్యాసాగర్ తెలి పారు. గురువారం ఒంగోలులోని వెలుగు శిక్షణ కేంద్రంలో స్కిల్స్ డెవల ప్మెంట్‌పై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఆనందం-న వమణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువత కోసం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్. మురళీ అధ్యక్షత వహించారు. విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అనేక పథకాలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. యువతను అభివృద్ధివైపు నడిపించేందుకు ఈ పథకాలపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. నైపుణ్యత ఉన్నప్పుడే వ్యక్తిత్వం, ఉన్నత లక్ష్యాలు సాధ్యపడతాయన్నారు. ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల్లోనూ నైపుణ్యం కలిగిన వారికి ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ప్రతిభ ఉంటే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని చెప్పారు. కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మీరావలి, రూడ్‌సెట్ డైరెక్టర్ వేణుగోపాల్, జె. రాంబాబు, జెడీఎం, ఎన్‌ఐఆర్‌డీ నాగరాజారావు, డీడీజీ కేవై విజయ్, నాక్ అధికారులు, పలువురు యువత పాల్గొన్నారు.

పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు

- నేటి సాయంత్రానికి దరఖాస్తు చేయాలి
- సోమవారానికి పాఠశాలలకు సిలిండర్లు
- ఇద్దరు ఎంఈవోలకు సన్మానం
- డీఈవో విజయభాస్కర్



మాట్లాడుతున్న డీఈవో విజయభాస్కర్, హాజరైన ఉపవిద్యాధికారులు, ఎంఈవోలు

ఒంగోలు విద్య : జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న అన్ని పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు ఏర్పాటు చేస్తున్నట్లు డీఈవో బి.విజయభాస్కర్ చెప్పారు. స్థానిక సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం నిర్వహించిన ఉపవిద్యాధికారులు, మండల విద్యాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులిచ్చిందన్నారు. పాఠశాలల్లో కట్టెల పొయ్యి మీద వంట చేస్తుండడం వల్ల ఆహారంలో నాణ్యత లోపిస్తోందని చెప్పారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలవుతున్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరూ శుక్రవారం ఉదయం గ్యాస్ కనెక్షన్ కోసం ఎంఈవోలకు దరఖాస్తు సమర్పించాలని చెప్పారు. ప్రతి పాఠశాలకు రెండు సిలిండర్లు ఇస్తారని, ఒక్కోదానికి రూ.1450 డిపాజిట్, రెగ్యులేటర్‌కు రూ.150 చెల్లించాలని చెప్పారు. అలాగే నిండు సిలిండర్లు ఇచ్చేందుకు రూ.510 చొప్పున అదనంగా చెల్లించాలన్నారు. గ్యాస్ కనెక్షన్ కోసం ప్రధానోపాధ్యాయుడు తమ ఆధార్‌కార్డు, పాస్‌పోర్టు ఫొటో, ఎస్.ఎంసీ ఖాతాలో ఉన్న బ్యాంకు పాస్‌పుస్తకం విధిగా తీసుకురావాలని, బ్యాంకు ఖాతాల్లో పాఠశాల గ్రాంటు నిల్వ లేకపోతే, సొంత నిధులతో దరఖాస్తు చేయాలని, గ్రాంటు రాగానే ఆ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారని చెప్పారు.

20లోపు ఓఎస్‌సీ సర్వే పూర్తి చేయాలి

ప్రజాసాధికార సర్వేలో తేలిన బడిబయట పిల్లల(ఓఎస్‌సీ) వివరాలను ధ్రువీకరించేందుకు జిల్లాలో చేపట్టిన సర్వేను ఈ నెల 20వ తేదీలోపు పూర్తి చేయాలని సర్వశిక్షాభియాన్ ప్రాజెక్టు అధికారి ఎం.వి. సుధాకర్ తెలిపారు. సీఆర్‌పీలు ఇతర విధులకు వెళ్లకుండా కేవలం సర్వే పైనే దృష్టి కేంద్రీకరించి 20తేదీ నాటికి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు.

ఉత్తమ ఎంఈవోలకు సన్మానం

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పతకాలు అందుకున్న పెదావీడు, మద్దిపాడు ఎంఈవోలు సిహెచ్.పి. వెంకటరెడ్డి, ఎం.వి.ఆర్. ఆంజనేయులను సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఎంఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు, చీమకుర్తి ఎంఈవో కిషోర్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో డీఎస్‌వో వెంకటేశ్వర్లు, ఏడీ విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ - 10.43 లక్షల స్టాక్ సీజ్



రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ అధికారులు

గిద్దలూరు : పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్లను, వాస్తవ స్టాకును పరిశీలించారు. ఎరువుల నాణ్యత శాంపిల్స్ తీసారు. పలు దుకాణాలలో సరైన బిల్లులు, అను మతి పత్రాలు లేని 62.35 మె ట్రిక్ టన్నుల ఎరువులను సీజ్ చేశారు. వీటి విలువ రూ.10.43 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. నాణ్యత లేని ఎరువులు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీలలో మార్కాపురం, గిద్దలూరు వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు కె.సుదర్శనరాజు, ఎం.నాగార్జునసాగర్, స్థానిక మండల వ్యవసాయాధికారి ఎస్.రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యం పట్టివేత



రేషన్ బియ్యం ట్రాక్టర్, పరిశీలిస్తున్న తహశీల్దార్

కనిగిరి: పట్టణం నుండి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం 80 బస్తాలు గురువారం తెల్లవారుజామున సీపీఎం కార్యకర్తలు కాపుకాసి పట్టుకున్నారు. పట్టణంలోని 11 వార్డులోని రేషన్‌షాపు నెంబరు 15 షాపు పక్కన గల ఇంటి నుండి రేషన్ బియ్యం ట్రాక్టరుకు లోడ్ చేసుకొని ఆర్టీసీ డిపో రోడ్డులో కందుకూరు వైపు తీసుక పోతుండగా స్థానిక సెయింట్ జోసఫ్ స్కూలు వద్ద సీపీఎం శ్రేణులు కాపు కాసి తెల్లవారు జామున పట్టకొని రెవిన్యూ అధికారులకు సమాచారం అందించారు. తహశీల్దార్ కె కిషోర్‌కుమార్ అక్కడకు చేరుకొని పట్టుబడిన రేషన్ బియ్యంను పరిశీలించారు. ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. 80 బస్తాలు రేషన్ బియ్యను స్వాధీనం చేసుకున్నారు. సీపీఎం నాయకులు పీసీ కేశవరావు బియ్యం ఎక్కడ నుంచి తరలించింది తహశీల్దార్‌కు వివరించారు. 15 నెంబరు రేషన్ షాపు పక్కగదిలో తాళాలు పగుల గొట్టి పరిశీలించగా అక్కడ 50 కిలోల రేషన్ బియ్యం ఉన్నట్లు గర్తించి స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యం తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై 6ఎ కేసు నమోదు చేసినట్లు ఆర్‌ఐ ధర్మతేజ తెలిపారు. రేషన్ డీలరుపై 6ఎ కేసు నమోదు చేస్తున్నామన్నారు.

రోడ్డు ప్రమాదంలో నూతన వధూవరులకు గాయాలు

బల్లికురవ: మండలంలోని చెన్నుపల్లి గ్రామానికి చెందిన నూతన వధూవరులు తిరుమలకు వెళ్తుండగా వాహనం లారీని ఢీకొని తీవ్ర గాయాలయ్యాయి. చెన్నుపల్లికి చెందిన రావూరి సుబ్బారావు కుమారుడు హసన్ బాబు వివాహం బుధవారం రాత్రి స్వగ్రామంలో జరిగింది. వివాహ అనంతరం నూతన వధూవరులు హసన్‌బాబు, భారతిదేవి మరియు వారి బంధువులు టవేరా వాహనంలో తిరుమల వెళ్తుండగా కావలి సమీపంలో ఆగి ఉన్నకారు డ్రైవర్ నిద్ర మత్తులో ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వాహనంలో ఉన్న నూతన వధూవరుల రావూరి హసన్‌బాబు, భారతిదేవి మరియు వరుడు తల్లిదండ్రులు, సుబ్బారావు, సుబ్బాయమ్మ,వధువు బంధువులు ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రులను వైద్య చికిత్సల నిమిత్తం విజయవాడ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. డ్రైవర్ నిద్ర మత్తువలన ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తుంది.

ప్రియుడి పెళ్ళి జరిగిందని మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం

నెయిల్ పాలిష్ రిమూవర్ తాగి అస్వస్థత

ఒంగోలు రిమ్స్‌కు తరలింపు

అద్దంకిటౌన్ : తన ప్రియుడు వివాహం చేసుకున్నాడన్న మనస్తాపంతో యువతి ఆత్మహత్యకు యత్నించిన సంఘటన గురువారం మండలంలోని మణికేశ్వరంలో జరిగింది. పోలీసులు తెలిపిన కథనం మేరకు మణికేశ్వరం గ్రామానికి చెందిన ఎస్‌కె కరిముల్లా, అదే గ్రామానికి చెందిన యువతి గతంలో ప్రేమించుకున్నారు. కొంత కాలం సక్రమంగా సాగిన వీరిద్దరి ప్రేమ వ్యవహారం 2014 సంవత్సరం వరకు సాగింది. ఆ యువతి ఉద్యోగం కోసం చెన్నై వెళ్లగా అప్పటి నుండి ఈ ఇద్దరి మధ్య మనస్పర్ధలు ఏర్పాడ్డాయి. ఉద్యోగం కోసం వెళ్ళిన యువతి అక్కడ మరొకరితో సంబంధం పెటు కుందనే అనుమానంతో ఇక అప్పటి నుండి కరిముల్లా ఆ యువతికి దూరంగా ఉంటున్నాడు. కొన్ని రోజుల క్రితం కరిముల్లా, అదే గ్రామానికి చెందిన మరో యువతిని పెళ్ళి చేసుకునేందుకు నిశ్చితార్ధం జరిగింది. ఈ నెల 17న పెళ్ళికి సిద్ధమయ్యారు. ఈ నెల 16వ తేదిన కరిముల్లా ప్రియురాలు కరిముల్లా తనను ప్రేమించి, శారీరకంగా అనుభవించి, పెళ్ళి చేసుకోకుండా మరో యువతిని పెళ్ళి చేసుకుంటున్నాడని, తనను మోసం చేశాడంటూ బాధిత యువతి పోలీసుల కు ఫిర్యాదు చేసింది. యువతి అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం మధ్యాహ్నం ఫిర్యాదు చేయగా పోలీసులు సాయంత్రం వరకు చర్యలు తీసుకోకపోవడంతో ఎస్పీ కి కూడా ఫిర్యాదు చేసినట్లు సమా చారం. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు బుధవారం అర్ధరాత్రి యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరిముల్లాపై కేసు నమోదు చేశారు. విషయం తెలుసుకున్న కరిముల్లా ముందుగా పెద్దలు నిశ్చయించిన యువతినే గ్రామంలోని మసీదులో గురువారం వేకువ జామున పెళ్ళి చెసుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న ఆ యువతి మనస్తాపానికి గురై గురువారం ఉదయం 8 గంటల సమయంలో ఇంటిలో అందుబాటులో ఉన్న నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు యువతిని వెంటనే అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.



వైద్యశాలలో చికిత్స పొందుతున్న యువతి

కరిముల్లాపై కేసు నమోదు చేసిన పోలీసులు కరిముల్లా కోసం వెళ్ళగా అతను అందుబాటులో లేడు. దీంతో అతని కుటుంబ సభ్యులు పలువురిని పోలీసులు పోలీస్టేషన్ కు తీసుకు వచ్చి కరిముల్లా జాడకోసం విచారిస్తున్నారు. యువతి ఫిర్యాదు మేరకు కరిముల్లాపై యువతిని ప్రేమించి మోసం చేసిన కేసుతో పాటు, తనని 2010లో శారీరకంగా అను భవించాడనే యువతి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేసిందని ఈ మేరకు రేప్ కేసు కూడా నమోదు చేయడం జరిగిందని, కేసును దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సుబ్బరాజు తెలిపారు.

పోలీస్ పేరుతో దౌర్జన్యం

చీరాలటౌన్ : పందిళ్ళపల్లి లో బుధవా రం పందిళ్ళమ్మవారి తిరునాళ్ళు జరిగాయి.ఈ సందర్భంగా రాత్రిపూట ఏర్పాటు చేసిన వేదికపై గ్రామస్థుడు ఏసు డ్యాన్స్ చేస్తుండగా అదే గ్రామానికి చెందిన నాగార్జునతో గొడవ జరిగింది. నాగార్జున తాను పోలీస్‌నంటూ దౌర్జన్యం చేసి రాయితో కొట్టి గాయపరిచినట్లు బాధితుడు చీరాల ఏరియా వైద్యశాల అవుట్‌పోస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

తండ్రిపై దాడి - మృతి

గిద్దలూరు: కొడుకు దాడిలో రిటైర్డ్ ఫారెస్టుగార్డు బెల్లంకొండ రంగయ్య (67)మృతిచెందారు. మద్యానికి బానిసైన కుమారుడు రాఘవ తరచూ డబ్బుల కోసం డిమాండ్ చేసేవాడు. బుధవారం రాత్రి మళ్ళీ డబ్బులు అడుగగా నిరాకరించిన తండ్రి రంగయ్య ఛాతిపై దాడిచేయగా తీవ్రంగా గాయపడిన రంగయ్యను ఆసుపత్రికి తరలించగా మృతిచెందాడు. రంగయ్య భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కుమారుడు రాఘవపై కేసు నమోదు చేసినట్లు, మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించినట్లు ఎస్ఐ మల్లికార్జున గురువారం తెలిపారు.

హైస్కూలుకు తాళాలు వేసి తరగతుల బహిష్కరణ

- **ఆంగ్ల మాధ్యమం నిలిచి పోవడంతో అయోమయంలో విద్యార్థులు**
- **బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులు**



తాళాలు వేసి ఆందోళన చేస్తున్న విద్యార్థులు, తల్లి దండ్రులు

సంతమాగులూరు: మండలంలోని వెల్లలచెరువు జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు గురువారం తరగతి గదులకు తాళాలు వేసి హైస్కూలు ఎదుట ఆందోళన చేశారు. హై స్కూలులో 6వ తరగతి నుంచి 10 వరకు ఇంగ్లీష్ మీడియంలో 48 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. వేసవి సెలవుల అనంతరం హైస్కూలు పునఃప్రారంభం జరిగి మూడు నెలలు గడిచింది. అయితే 50 మంది విద్యార్థులకు తక్కువగా ఉన్న హైస్కూళ్లలో ఇంగ్లీషు మీడియం బోధన నిలిపివేశారు. దాంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రదానోపాధ్యాయుడి నిర్లక్ష్యం వల్లనే హైస్కూలులో ఇంగ్లీషు మీడియం పోయిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇంగ్లీషు మీడియం తీసివేయటంతో ఆ విద్యార్థు లందరూ అందుబాటులో మరో హై స్కూలు లేక పోవటంతో ఆందోళన చెందుతున్నారు.

హెచ్‌ఎం వివరణ

దీనిపై ప్రదానోపాధ్యాయుడు బాలయ్య వివరణ ఇస్తూ విద్యార్థులు గాని, వారి తల్లి దండ్రులు కాని ఆందోళన చెందవద్దని, ఈ సమస్యను ఇప్పటికే జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.

నాశిరకంగా రహదారి నిర్మాణం

గిద్దలూరు : పట్టణంలోని కొంగళవీడు రోడ్డులో మున్సిపల్ నిధులతో చేపట్టిన డ్రైనేజీ కాలువ నిర్మాణం నాశిరకంగా జరుగుతోంది. దీనిపై బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేవీ చంద్రమోహన్ మున్సిపల్ ఉన్నతాధికారులకు, మంత్రికి ఫిర్యాదులు పంపారు. అధికారుల పర్యవేక్షణ లేకుండా కాం ట్రాక్టర్ పనులు చేపడుతున్నారని, కంకర, ఇసుక నాశిరకంగా ఉందని, నిర్మాణం కూడా సక్రమంగా జరగడం లేదని వివరించారు. వెంటనే జోక్యం చేసుకొని నాణ్యత పాటించేలా చూడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అసైన్డ్ కమిటీ సమావేశం నిర్వహించాలి

● కలెక్టర్‌ను కోరిన బీఎస్పీ నేత

బేస్తవారపేట : కంభం, అర్ధవీడు ప్రాంతంలో పేద రైతులు సాగు చేసుకుంటున్న భూములకు నేటికీ పట్టాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అసైన్డ్ కమిటీ సమావేశం నిర్వహించి, రైతుల భూములకు పట్టాలు మంజూరు చేయాలని బీఎస్పీ నాయకుడు పానుగంటి సతీష్‌కుమార్ కోరారు. ఈ మేరకు మండలంలోని చింతల పాలెం వద్ద జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ వినయ్‌చంద్‌కు వినతి పత్రం అందజేశారు.

రోడ్డుపైనే వ్యర్థాలు

దోమలు, దుర్వాసనతో స్థానికుల అవస్థలు

పారిశుధ్య చర్యలు చేపట్టాలని వినతి

బేస్తవారపేట : బేస్తవారపేట మేజర్ గ్రామ పంచాయతీలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. పాతపోస్టాఫీసు వద్ద జాతీయ గ్రామీణ బ్యాంక్ సమీపంలో రోడ్డుపైనే వ్యర్థాలను వేస్తున్నారు. రోజు రోజు కుప్పగా పేరుకుపోయి మురికి కూపంగా మారుతుంది. దీంతో తీవ్ర దుర్వానస వెలువడుతూ, దోమల బెడద అధికమైంది. దీనికి తోడు పందులు సంచరిస్తున్నాయి. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.



రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

నేడు కాకర్లలో శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు

కాకర (బేస్తవారపేట): అర్ధవీడు మండలం కాకర్ల గ్రామంలో కంభం త్రేత సిద్ధాంతం అధ్యక్షుడు డాక్టర్ బీవీ రంగనాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణ ప్రతి ఉరేగింపు కార్యాక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 14 నుంచి 17వ తేది వరకు గ్రామంలోని రామాలయం వద్ద కంభం శాఖ ఆధ్వర్యం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ముగింపు సందర్భంగా శుక్రవారం ఉదయం కోలాటం, పల్లకి సేవతో శ్రీకృష్ణ ప్రతిమతో ఉరేగింపు జరుగునుంది.

నేడు హెచ్‌ఎంల సమావేశం

కొమరోలు : మండలంలోని ప్రభుత్వ, ఎయిడెడ్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం ఉదయం 9 గంటలకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నట్టు ఎంఈవో వెంకటేశ్వర్లు తెలిపారు. హెచ్‌ఎంలు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

కొనసాగుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె



గిద్దలూరులో పోస్టాఫీస్ ఎదుట ఆందోళన చేస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులు

గిద్దలూరు : డిమాండ్ల సాధన కోసం గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె రెండవరోజైన గురువారం కొనసాగింది. పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఉద్యోగుల సంఘ మార్కాపురం డివిజన్ అధ్యక్షుడు పఠాన్ అబ్దుల్ ఆజాద్ మాట్లాడుతూ జీడీఎస్ కమిటీ రిపోర్టులో యూనియన్ సూచించిన సవరణలు చేపట్టాలని కోరారు. 8 గంటల పనివేళలు కల్పించాలని, రెగ్యులర్ చేయాలని, కోర్టు తీర్పులను అమలుచేయాలని, పింఛన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ డి. నారాయణరెడ్డి, యూనియన్ నాయకులు వీవీ కృష్ణారెడ్డి, షహీన్‌షా, నరవస్వామి, ఆర్.మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

దొనకొండ : పశువుల మేతకు కేటాయించిన ప్రభుత్వ భూములను ఎవరైన ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు గురువారం హెచ్చరించారు. బాదాపురం రెవెన్యూ పరిధిలోని పశువులమేత భూమిని కొందరు ఆక్రమించుకొని దున్నుతున్నారనే సమాచారం అందుకున్న ఆయన తన సిబ్బందితో గురువారం అక్కడికి చేరుకొని వాటిని పరిశీలించారు. పశువుల మేత భూమని దున్నడం చట్టరీత్యా నేరమని ఆక్రమణదారులను తహసీల్దార్ హెచ్చ రించారు. దున్నిన భూములను తాము స్వాధీనం చేసుకుంటున్నామని చెప్పారు. మళ్లీ ఆక్రమ ణలకు పాల్పడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

ఇంకుడు గుంతలో వ్యర్థాలు

● తొలగించాలని స్థానికుల వినతి



చెత్తాచెదారంతో ఉన్న ఇంకుడు గుంత

గిద్దలూరు : వర్షపు నీరు వృథాగా పోకుండా డీప్‌బోర్ల సమీపంలో భూమిలోకి ఇంకిపోతే భూగర్భజలాలు పెరిగి బోర్లకు నీటిసమస్య లేకుండా ఉంటుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఇంకుడు గుంతలను తవ్విస్తోంది ఇందులో భాగంగా పట్టణంలోని పలు డీప్ బోర్ల సమీపంలో మున్సిపల్ అధికారులు ఇంకుడు గుంతలను ఏర్పాటుచేశారు. అయితే కాలేజీ రోడ్డు నందు పీర్లచావిడి వద్ద గల బోరు సమీపంలో ఇంకుడు గుంతను వద్ద సమస్య తలెత్తింది. వర్షపునీటితో పాటు చెత్తాచెదారం గుంతలోకి చేరుతోంది. దీని వల్ల బోరులో నుంచి మురికితో కూడిన దుర్వాసన గల నీరు వస్తోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇంకుడు గుంతలో పేరుకున్న చెత్తాచెదారాన్ని తొలగించాలని, బోరు ద్వారా మంచినీరు వచ్చే ఏర్పాట్లు చేయాలని వారు కోరుతున్నారు.

మొక్కలు నాటడమే కాదు రక్షణ బాధ్యతలూ తీసుకోవాలి

● ఎంపీపీ లక్ష్మీదేవి

రాచర్ల : మొక్కలు నాటి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని, వాటిని బతికించే బాధ్యత కూడా తీసుకోవాలని ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి పేర్కొన్నారు. వెలుగు కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో రాచర్ల ఫారం గ్రామ సమీపాన మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలునాటాక, నిర్లక్ష్యంగా వదిలేయడం సరైన పద్ధతి కాదన్నారు. మొక్కల పెంపకం, రక్షణను అందరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ షేక్ నాయబ్ రసూల్, సర్పంచ్ బంధం శకుంతల, జన్మభూమి కమిటీ మండల సభ్యులు సూరా పాండురంగారెడ్డి పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎంపీపీ లక్ష్మీదేవి



ఆక్రమణలను అడ్డుకుంటున్న రెవెన్యూ అధికారులు

ప్రభుత్వ స్థలంలో ఆక్రమణల అడ్డగింత

కొమరోలు : మండల కేంద్రం కొమరోలులోని ఇస్లాంపేటలో 387/2ఎ సర్వే నెంబరులో రస్తా పోరంబోకు స్థలాన్ని ఆక్రమించుకుని కట్టడాలను ప్రారంభిస్తున్నట్లు సమాచారాన్ని అందుకున్న రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ భారతీభాయి, సర్వేయర్ ఆంజనేయులు, కొమరోలు వీ ఆర్‌వో శ్యాంరాజ్ గురువారం సంఘటనా స్థలానికి వెళ్లారు. కట్టడాలను నిర్మించేందుకు గుంతలు తీస్తుండగా నిలిపివేశారు. ఆక్రమణ దారులతో మాట్లాడి 2 సెంట్ల రస్తా పోరంబోకు స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ స్థలాలను ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ భారతీభాయి హెచ్చరించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులు

కనిగిరి టౌన్: రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు దిరిశవంచ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. కడప జిల్లా జమ్మలమడుగులో ఈ నెల 18 నుంచి 20 వరకూ జరగనున్న రాష్ట్రస్థాయి బేస్ బాల్ ఆటల్లో వారు పాల్గొంటారని హెచ్‌ఎం కె వెంకటేశ్వర్లు గురువారం విలేకరులకు తెలిపారు. పోటీలకు ఎంపికైన పి.సురేంద్ర, సీహెచ్ వెంకటరమేష్, అశోక్, నందిని, హేమలత, సుమతి తదితరులను పాఠశాల ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు.

నంద్యాల ఎన్నికల ప్రచారానికి ఎంపీ వైవీ

బేస్తవారపేట : కర్నూలు జిల్లా నంద్యాలలో జరుగుతున్న ఉప ఎన్నికల ప్రచారానికి గురువారం ఒంగోలు ఎంపీ వైవీ సుబ్బారెడ్డి వెళ్లారు. మార్గమధ్యలోని బేస్తవారపేట జంక్షన్‌లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో వైసీపీ గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఐవీరెడ్డి, కొండ రఘునాథరెడ్డి, బొల్లా బాలిరెడ్డి, మాజీ ఎంపీపీ పల్లెబోయిన వెంకటరాజు, చెన్ను విజయ, ఖాజీపురం కొండారెడ్డి, కంభం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బొగ్గు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీ వైవీ

దళితులపై వ్యాఖ్యలు అమానుషం

దర్శి : దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తఫ్ చేయాలని రాష్ట్రదళితసేన, ఎంఆర్‌పీఎస్, ప్రజాకళ వేదిక ప్రతి నిధులు డిమాండ్ చేశారు. వారంతా గురువారం ర్యాలీ చేశారు. తొలుత మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం గడియారం స్తంభం వరకూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా దళిత సేన ప్రధాన కార్యదర్శి జి. ప్రేమ్‌కుమార్ మాట్లాడారు.

రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి

గిద్దలూరు : దొనకొండ మండలం బాదాపురం గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ (27) గురువారం సాయంత్రం గిద్దలూరు పట్టణ శివార్లలో రైలు నుంచి జారిపడి మృతిచెందాడు. దొనకొండ నుంచి నంద్యాల వెళతున్న మహమ్మద్ డోన్ ప్యాసింజర్ రైలులో గేట్ వద్ద నిల్చుని ఉండగా పట్టణానికి సుమార్ రెండు కిలోమీటర్ల దూరంలో జారిపడి అక్కడికక్కడే మృతిచెందాడు. అతని జేబులో ఉన్న టికెట్ , ఇతరత్రా ఆధారాల ద్వారా రైల్వే పోలీసులు కుటుంబీకులకు సమాచారం అందించారు.

పట్టణాభివృద్ధికి అధిక నిధులు

దర్శి : దర్శి పట్టణ అభివృద్ధికి అధిక నిధులు విడుదలైనట్టు మాజీ ఎంఎల్‌ఏ నారపుశెట్టి పాపారావు చెప్పారు. దర్శిలో రూ.1.6కోట్లతో చేపట్టిన మురుగు కాల్వల నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ దర్శిలో మురుగు కాల్వల నిర్మాణానికి రూ.5.5కోట్లు విడుదలైనట్టు చెప్పారు. రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు ప్రత్యేక చొరవతో దర్శి పట్టణాభివృద్ధి చెందుతుందన్నారు. మురుగు కాల్వల నిర్మాణం పూర్తయితే దర్శి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని చెప్పారు.

సినిమాలు

గిద్దలూరు

కృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	- ఫిదా
వెంకటేశ్వర	- లై
నటరాజ్	- జయ జానకి నాయక

కంభం చెరువుకు నీరు వచ్చేలా చర్యలు

- ఆయకట్టు రైతులకు కలెక్టర్ హామీ

కంభం : చారిత్రాత్మక కంభం చెరువుకు న్యాయంగా రావాల్సి నీరు వచ్చేలా చర్యలు తీసుకుని ఈ ప్రాంత ప్రజలకు తాగు, సాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూస్తానని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ హామీ ఇచ్చారు. కంభం, బేస్తవారపేట మండలాల్లో నీరు-చెట్టు పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కంభం చెరువును సందర్శించారు. చెరువు చరిత్ర, విస్తీర్ణం, ఆయకట్టుకు సంబంధించిన వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐదు వేల హెక్టార్ల విస్తీర్ణం కలిగిన కంభం చెరువు ప్రస్తుతం 16 అడుగుల మేర పూడిపోయిందని తెలుసుకున్న ఆయన విచారం వ్యక్తం చేశారు. చెరువులో రెండు తూముల నుంచి వెళ్తున్న లీకేజీల విషయాన్ని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయన వాటిని పరిశీలించారు. చెరువు కట్టపై 500 సంవత్సరాల క్రితం నిర్మించిన వరదరాజమ్మ గుడిని సందర్శించారు. ఈ సందర్భంగా కంభం సర్పంచ్ స్టార్ బాషా, సీపీఐ నాయకులు మల్లికార్జునరావు, దాసరి రెడ్డి ఆయకట్టు రైతులకు కలెక్టర్‌ను కలిశారు. కంభం చెరువుకు ప్రధాన నీటి వనరు అయిన గుండ్లకమ్మ వాగుకు అడ్డంగా నిర్మిస్తున్న గుండ్ల బ్రహ్మేశ్వర రిజర్వాయర్ (రామన్నకతువ) నిర్మాణం వలన జరుగుతున్న నష్టాన్ని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన కాకర్ల డ్యాం నిర్మాణం పూరయి అక్కడి నుంచి కంభం చెరువుకు నీరు వచ్చే వరకు తాత్కాలికంగా రాచర్ల మండలం చినగానిపల్లి వద్ద నిర్మిస్తున్న రామన్నకతువ పనులను తాత్కాలికంగా నిలిపివేసి ప్రత్యామ్నాయ కాల్వల ద్వారా గుండ్లకమ్మ నుంచి కంభం చెరువుకు నీటిని వదలాలని కోరారు. లేనిపక్షంలో కంభం చెరువుకు నీరు రాక కంభం, బేస్తవారపేట, అర్ధవీడు, తర్లుపాడు మండలాల పరిధిలో భూగర్భ జలాలు అడుగంటి ప్రజలు తాగునీటికి కటకటలాడాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే చెరువు ఆయకట్టులోని 15 వేల ఎకరాలు బీడుగా మారుతుందన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అధికారులతో మాట్లాడి రైతులకు, ప్రజలకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ తురిమెళ్లలోని చెక్ డ్యాంలను, పంట పొలాలను పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో పి. కిశోర్, ఇరిగేషన్ ఎస్ఈ వెంకట రమణ, డీఈ నాగార్జునరావు, కంభం, బేస్తవారపేట తహసీల్దార్‌లు ఉషారాణి, రాజ్‌కుమార్, పలు శాఖల అధికారులు ఉన్నారు.



రామన్న కతువ గురించి కలెక్టర్‌కు వివరిస్తున్న ప్రజలు

తప్పుడు పత్రాలతో రుణాలు పొందిన వారిపై చర్యలు

- కలెక్టర్‌కు ఎమ్మార్పీఎస్ వినతి

కంభం, బేస్తవారపేట మండలాల్లోని అసైన్‌మెంట్ భూములకు తప్పుడు పత్రాలు సృష్టించి కొందరు బ్యాంకుల్లో కోట్ల రూపాయలు రుణాలు పొందారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి షాలేమ్‌రాజు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అందుకు సంబంధించి ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాలను జత చేస్తూ వినతిపత్రం సమర్పించారు. దీనిపై విచారణ నిర్వహించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విచారణకు ఆదేశించారు. అలాగే కంభం చెరువు అభివృద్ధికి విడుదలైన రూ. 9 కోట్ల జపాన్ నిధులను ఇరిగేషన్ అధికారులు దుర్వినియోగం చేశారని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు జయరాజు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.



కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుడు షాలేమ్‌రాజు

నీరు-ప్రగతి పనుల్లో నాణ్యత పాటించాలి

- అధికారులకు కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం
- బేస్తవారపేటలో చెక్‌డ్యాంలు, మల్బరీ తోటల పరిశీలన

బేస్తవారపేట : నీరు-ప్రగతి పనులను వేగవంతం చేయడంతో పాటు, నాణ్యత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ వినయ్‌చంద్ అధికారులను ఆదేశించారు. గురువారం బేస్తవారపేట మండలంలోని చిన్న ఓబినేనిపల్లె, సలకలవీడు, నేకునాంబాద్, పాపాయిపల్లె, బేస్తవారపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. ముందుగా చిన్న ఓబినేనిపల్లె వద్ద వ్యవసాయ భూముల్లోకి వెళ్లి అక్కడ డ్రిప్‌లను పరిశీలించారు. అనంతరం సలకలవీడు పరిధిలోని వేమలేటివాగు వద్ద నీరు-ప్రగతి కింద సుమారు రూ. 10 లక్షలతో చేపట్టిన పూడిక తీత పనులను చూశారు. చెక్‌డ్యాం కింది భాగంలో పూడిక తీత పనులు చేయించడంతో వర్షపు నీరు వృధాగా పోతున్నదని కొందరు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా స్పం దించిన ఆయన పూడిక తీత పనులు చేసిన కింది భాగాన నూతనంగా మరో చెక్ డ్యామ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. అక్కడి నుంచి నేకునాంబాద్ చేరుకురి పీతురు వాగులో ఏర్పాటు చేసిన చెక్‌డ్యాంను పరిశీలించారు. పాపాయిపల్లె వాగు వద్ద పూడిక తీత పనులు పరిశీలించి పెండింగ్ పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. బేస్తవారపేటలోని మల్బరీ సాగు రైతులతో మాట్లాడారు. అక్కడ షెడ్‌లను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఉద్యానవన, ఇరిగేషన్ శాఖలు, జాతీయ ఉపాధి హామీ అధికారుల తోపాటు స్థానిక తహసీల్దార్ ఎం. రాజ్‌కుమార్, ఎంపీడీవో రాజశేఖర్‌రావు, పట్టు పరిశ్రమాధికారి ఎ. బాలసుబ్రమణ్యేశ్వర రావు, బెల్లంకొండ కిషోర్, అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బేస్తవారపేటలోని మల్బరీ రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

పెండింగ్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

గృహ నిర్మాణ లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు

వీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దార్లకు జేసీ నాగలక్ష్మి ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్ : తహసీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తహసీల్దార్‌లను ఆదేశించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు వెంటనే పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని సూచించారు. గురువారం ఆమె కలెక్టరేట్ నుంచి తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన అర్జీలు ఎక్కువ సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే రైతులకు పట్టాదారు పుస్తకాలు ఇవ్వాలన్నారు. అత్యధిక అర్జీలు పెండింగ్‌లో ఉన్న కొన్ని మండలాలను ఈ సందర్భంగా ఆమె ఉదహరించారు. మీ కోసంలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం పలు అంశాలపై జేసీ తహసీల్దార్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మద్దిపాడు తహసీల్దార్ కె.ఎల్. నరసింహారావు పలు అంశాలను జేసీ దృష్టికి తీసుకువచ్చారు. పాత కంప్యూటర్ల వల్ల సమస్యలు వస్తున్నాయని, అందువల్ల వాటి స్థానంలో కొత్త కంప్యూటర్లు ఇవ్వాలని జేసీని కోరారు. మరో వైపు మీ సేవా కేంద్రాల నుంచి తహసీల్దార్ కార్యాలయాలకు రావాల్సిన పెండింగ్ బిల్లులను తహసీల్దార్లకు అందేలా చూడాలని జేసీ నాగలక్ష్మిని ఆయన కోరారు.



టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి

ఉద్యోగోన్నతుల ప్రతిపాదనకు డబ్బుల వసూలు

- టీచర్స్ గిల్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి ఆరోపణ

ఒంగోలు విద్య : జిల్లాలో ఎయిడెడ్ ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతుల్లో అవినీతి చోటుచేసుకుంటున్నదని టీచర్స్ గిల్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. డీఈవో కార్యాలయం వేదికగా వేలల్లో డబ్బులు చేతులు మారుతుందన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన ప్రతిపాదనలను డీఈవో కార్యాలయం నుంచి గుంటూరులోని పాఠశాల విద్య ఆర్‌జేడీ కార్యాలయానికి పంపించాల్సి ఉందని తెలిపారు. అందుకోసం ఒక్కో పోస్టుకు డీఈవో కార్యాలయ సిబ్బంది, అధికారులు రూ.35వేలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి ప్రతిదశకు ఒక రేటు నిర్ణయించి దండుకుంటున్నారన్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

● హజ్‌యాత్రకు బయలుదేరిన ముస్లింలు



ఒంగోలు నగరంలో గురువారం రాత్రి 90 మంది ముస్లింలు హజ్‌యాత్రకు బయలుదేరారు. ఇక్కడ్నుంచి బస్సుల్లో హైదరాబాద్ చేరుకుంటారు. అక్కడ్నుంచి విమానంలో వెళతారు. తొలుత అందరూ నమాజ్‌లు చేశారు. బంధువులు, స్నేహితులు ప్రయాణ శుభాకాంక్షలు తెలిపారు. -ఫొటో రాజు

నిలిచిపోయిన పక్కాగృహాలకు అదనపు నిధులు

సంతనూతలపాడు నియోజకవర్గంలో 347 గృహాలకు మంజూరు

ఒక్కో గృహానికి రూ. 25వేలు అదనంగా చెల్లింపు

చీమకుర్తి: ఇందిరమ్మ మూడుదశల్లో మంజూరైన గృహాలు , రచ్చబండ పథకంలో భాగంగా రెండు దశల్లో పక్కాగృహాలు మంజూరై నిర్మాణం పూర్తికాని గృహాలకు ప్రభుత్వం అదనపు నిధులు మంజూరు చేసిందని హౌసింగ్ డీఈ సుబ్బారావు తెలిపారు. గురువారం ఆయన చీమకుర్తి హౌసింగ్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో పక్కాగృహాలు మంజూరై బేస్‌మెంట్ లింటల్‌లెవల్‌లో నిలిచిపోయిన పక్కాగృహాలను పూర్తిచేయాలనే సదుద్దేశంతో గతంలో మం జూరు చేసిన నిధులకు అనందనంగా ఒక్కో గృహానికి 25వేల రూపాయలను అందజేస్తామన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో 347 గృహాలకు ఈ అవకాశం కల్పించామన్నారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకొని గృహనిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అదేవిధంగా ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో భాగంగా కొత్తగా మంజూరైన 611 గృహ లబ్ధిదారులు సెప్టెంబరు 15లోపు నిర్మాణాలు ప్రారంభించాలని ఆయన కోరారు.

ఈసారి వ్యవసాయం ఆశాజనకం

● ప్రస్తుత వర్షాలు అనుకూలం
● జేడీఏ మురళీకృష్ణ



కార్యక్రమంలో మాట్లాడుతున్న జేడీఏ మురళీకృష్ణ

చీరాల టౌన్ : జిల్లాలో ఈసారి వ్యవసాయం ఆశాజనకంగా ఉంటుందని వ్యవసాయశాఖ జిల్లా జేడీఏ జె.మురళీకృష్ణ పేర్కొన్నారు. చీరాల వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద ఉన్న ముస్లిం షాదీఖానాలో గురువారం సాయంత్రం 8 మండలాల స్థాయి వ్యవసాయంపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండేళ్లుగా అనుకున్న స్థాయిలో వర్షాలు లేకపోవడం వల్ల సాగు వృద్ధిరేటు మందగించిందని, ఈ ఏడాది పడుతున్న వర్షాల వల్ల ఆశాజనక వాతావరణం నెలకొంటుందన్నారు. జిల్లాలో ఆరు మండలాల్లో తప్ప అన్నిచోట్ల ఈ సారి మెరుగైన వ్యవసాయ వృద్ధి రేటు సాధిస్తామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 34 వేల వ్యవసాయ ధ్రువీకరణ పత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. కొందరు బ్యాంకర్లు రైతులకు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని, అటువంటి బ్యాంకులపై రైతులు ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వం కోట్ల రూపాయల రాయితీపై వ్యవసాయదారుల ప్రయోజనం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చీరాల ఏడీఏ కె.రాజకుమారి, పర్చూరు ఇన్‌చార్జి ఏడీఏ శివనాగప్రసాద్, చీరాల, వేటపాలెం, చినగంజాం, నాగులుప్పలపాడు ఏవోలు ఫాతిమా, పూర్ణచంద్రరావు, మేరమ్మ, యుగంధర్‌రెడ్డి, కారంచేడు, యద్దనపూడి, ఇంకొల్లు ఏవోలు ప్రవీణ, కుమారి, కిరణ్, 8 మండలాల ఏఈవోలు, ఎంపీఈవోలు, చీరాల, పర్చూరు డివిజన్ల ఆత్మ ఏటీఎం పాల్గొన్నారు.

టంగుటూరులో బాలికల గురుకుల పాఠశాల

వేటపాలెం : 2017-18 విద్యాసంవత్సరంలో టంగు టూరులో నూతనంగా మత్స్యకారుల బీసీ బాలికల గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తున్నట్లు వేటపాలెం బీ సీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఇనగంటి ప్రసన్నాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ విద్యాసంవత్స రంలో 5, 6 తరగతులు చదు వుతున్న బీసీ బాలికలందరూ గురుకుల పాఠశాల్లో చేర డానికి అర్హులని తెలియజేశారు. 5వ తరగతిలో 40 సీట్లు, 6వ తరగతిలో 40 సీట్లుతో టంగుటూరులో పాఠశాల ప్రారం భిస్తామన్నారు. దరఖాస్తు నమూనా, ప రీక్ష తేదీ, ఇతర వివరాలకు వేటపాలెం గురుకు ల పాఠశాలలో, లేదా 9618880036 నెంబ రులో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సుబాబుల్, జామాయిల్‌కు గిట్టుబాటు ధర

కనిగిరి : సుబాబుల్, జామాయిల్‌కు గిట్టుబాటు ధర కల్పించే 490 జీవోను ప్రభుత్వం అమలు చేయడం హర్షణీయమని ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక ఏఎంసీలో గురువారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ సుబాబుల్, జామాయి ల్ కలపకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఇటీవల గుంటూరులో జరిగిన సమావేశం లో రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిని, మం త్రి సీఎం చంద్రబాబును కోరినట్టు ఆయన చెప్పారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ వినయచం ద్ సుబాబుల్, జామాయిల్‌కు గిట్టుబాటు క ల్పించేందుకు జీవో 490 అమలు చేస్తున్నట్టు ప్రకటించారన్నారు. సుబాబుల్, జామాయి ల్‌కు టన్నుకు రూ 4 వేలు నుంచి రూ 42 వందల వరకు కల్పించినట్టు చెప్పారు. ఈ జీ వో ద్వారా మార్కెటింగ్ కమిటీల ద్వారా వ్యాపారస్థులకు లైసెన్సులు మంజూరు చేస్తా మని చెప్పారు. దీని వలన మిల్లర్లకు, వ్యాపా రులకు మధ్య పోటీ పెరిగి రైతులకు గిట్టుబా టు ధరలు వస్తాయన్నారు. 490 జీవో అ మలు పట్ల సీఎం చంద్రబాబుకు, మంత్రులకు జిల్లా కలెక్టర్‌కు దారపనేని కృతజ్ఞతలు తెలిపారు.

కొత్త మోటార్లతో విద్యుత్ ఆదా

● ఏడీఈ శ్రీనివాసరావు

అద్దంకి టౌన్ : నూతన పద్ధతుల ద్వారా తయారుచేసిన 5 హెచ్‌పీ మోటర్లను వినియోగించడం ద్వారా రైతులకు మేలు జరగడంతో పాటు విద్యుత్ ఆదా అవుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక శింగరకొండ రోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులకు నూతన విద్యుత్ మోటర్ల పంపిణీపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వద్ద ఉన్న 5 హెచ్‌పీ మోటర్లు ఈఈఎస్ఎల్ సంస్థ వారికి ఇస్తే వేస్తే వాటి స్థానంలో కొత్తగా వచ్చిన 5హెచ్‌పీ మోటర్లను అందజేస్తారన్నారు. మోటర్ల వద్ద స్మార్ట్ ప్యానల్ బిగించడం ద్వారా దాన్ని సెల్ ఫోన్‌తో అపరేట్ చేసుకోవచ్చని తెలిపారు. తద్వారా విద్యుత్ ఆదా చేయడంతో పాటు నీటిని వృథా కాకుండా చూడవచ్చన్నారు. కొత్తగా బిగించిన మోటర్ ఎటువంటి మరమతులకు గురైనా ఈఈఎస్ఎల్ సంస్థ ద్వారా 5 సంవత్సరాల వరకు ఉచితంగా మరమతులు చేస్తారన్నారు. మండలంలోని 5హెచ్‌పీ మోటర్లు కలిగిన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ ఏఈ మైలా శ్రీనివాసరావు, రూరల్ ఏఈ దీపక్‌రెడ్డి, ఈఈఎస్ఎల్ టెక్నికల్ ఇంజనీర్ రమేష్ ప్రతినిధులు రుద్ర మూర్తి, నాగరాజు, ఆయా గ్రామాల లైన్‌మ్యాన్‌లు, రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏడీఈ శ్రీనివాసరావు

కరువును అధిగమించేందుకే పశుగ్రాస క్షేత్రాలు

● డెయిరీ ఏపీవో చంద్రశేఖర రెడ్డి



మాట్లాడుతున్న డెయిరీ ఏపీవో చంద్రశేఖర రెడ్డి

సంతమాగులూరు : మూడు సంవత్సరాలుగా తీవ్రమైన కరువు నెలకొన్న నేపథ్యంలో దాన్ని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని డెయిరీ ఏపీవో చంద్రశేఖర రెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానిక మండల వెలుగు కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న పశుగ్రాస క్షేత్రాలపై చర్చించారు. ప్రతి గ్రామంలో 5 ఎకరాల క్షేత్రాలు ఏ ర్పాటుచేస్తామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఏక వార్షిక పంటలకు, బహువార్షిక పంటలకు, అనువైన నేలను గుర్తించి వారికి నాణ్యమైన విత్తనాలకు, దుక్కి దున్నేందుకు, నీరు పెట్టేందుకు నిధులు విడుదల చేస్తామని తెలిపారు.

మనకోడి ద్వారా నాటుకోళ్లు..

మన కోడి పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ నాటుకోళ్లను సబ్సిడీపై అందిస్తామన్నారు. 4 వారాల వయసు ఉన్న కోడి పిల్లలు పంపిణీ చేస్తామని, వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే కోడి గుడ్లతో పౌష్టికాహార లోపం నిర్మూలించడంతో పాటు గుడ్లను అమ్మడం ద్వారా కొంత ఆదాయం పొందవచ్చన్నారు.

వైభవంగా లక్ష పసుపు కొమ్ముల వాయన వ్రతం



మార్కాపురంవన్‌టౌన్: మార్కాపురంలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో గురువారం లక్ష పసుపుకొమ్ముల వాయనవ్రతం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించా రు. తొలుత గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు దుర్గా కుమారి దంపతులు వాసవీ మాతకు పూజలు నిర్వహించారు. లక్ష పసుపుకొమ్ము రాశిపై వరలక్ష్మి అమ్మవారిని కొలువు తీర్చారు. పురోహితులు జొ న్నాభట్ల రాము శర్మ ఆధ్వర్యంలో లక్ష పసుపు కొమ్ముల వ్రతం నిర్వహించారు. అన్నా వెంకట రాంబాబు దుర్గా కుమారి, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ అన్నా కృష్ణ చైతన్య ధనలక్ష్మిఅనూష దంపతులు ఈ వ్రతంలో కూర్చున్నారు. అనంతరం ముత్తైదువులకు పసుపు, కుంకు మ, పండ్లు, పూలు, రవిక వాయనంగా ఇచ్చారు. ఆర్యవైశ్య సంఘం అధ్య క్ష కార్యదర్శులు సత్యనారాయణ, వర చక్రపాణి, కౌన్సిలర్ చక్కా మధుసూధనరావు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

క్రమశిక్షణకు మారుపేరు ఎన్‌సీసీ



కాళాశాల సిబ్బంది, ఎన్‌సీసీ క్యాడట్లతో ఎసేశ్వర్

చీరాల : ఎన్‌సీసీ క్రమశిక్షణకు మారుపేరని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ఎన్‌సీసీ డైరెక్టరేట్ డైరెక్టర్ జనరల్ (డీజీ) ఎయిర్ మార్షల్ పి.ఎసేశ్వర్ అన్నారు. స్థానిక వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాలను గురువారం ఆయన సందర్శించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అడ్డగడ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ డాక్టరు జె.రేవతి, ఎన్‌సీసీ అధికారి పోతిన రఘులు ఆయనకు స్వాగతం పలికారు. తరువాత ఎన్‌సీసీ క్యాడెట్లు నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కళాశాల ఎన్‌సీసీ క్యాడెట్లు రాణిస్తుండటం అభినందనీయమన్నారు. స్థానిక స్థితిగతులను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో గుంటూరు గ్రూపు కమాండర్ హరికిషన్ నాయుడు, కమాండింగ్ ఆఫీసర్ శ్రీనివాసన్ పాల్గొన్నారు.

రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి

గిద్దలూరు : దొనకొండ మండలం బాదాపురం గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ (27) గురువారం సాయంత్రం గిద్దలూరు పట్టణ శివార్లలో రైలు నుంచి జారిపడి మృతిచెందాడు. దొనకొండ నుంచి నంద్యాల వెళతున్న మహమ్మద్ డోన్ ప్యాసింజర్ రైలులో గేట్ వద్ద నిల్చుని ఉండగా పట్టణానికి సుమార్ రెండు కిలోమీటర్ల దూరంలో జారిపడి అక్కడికక్కడే మృతిచెందాడు. అతని జేబులో ఉన్న టికెట్ , ఇతరత్రా ఆధారాల ద్వారా రైల్వే పోలీసులు కుటుంబీకులకు సమాచారం అందించారు.

కొనసాగుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె



ర్యాలీ నిర్వహిస్తున్న గ్రామీణ తపాల ఉద్యోగులు

అద్దంకిటౌన్ : గ్రామీణ తపాల ఉద్యోగుల డిమాండ్ల సాధన కోసం చేపట్టిన సమ్మె గురువారం రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా స్థానిక తపాల కార్యాలయం నుంచి స్థానిక బంగ్లారోడ్డులోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్లేట్లు పట్టుకుని భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కారించే వరకు సమ్మె వి వరించబోమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రవి చంద్ర రెడ్డి, సాయి, శింగరకొండ, నాగార్జున, ఇతర గ్రామీణ తపాల ఉద్యోగులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి పాటుపడతాం

మేదరమెట్ల : మేదరమెట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఉప సర్పంచ్ మన్నే దుర్గారావు తెలిపారు. గురువారం మేదరమెట్ల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో రూ. 4.20 లక్షల ఉపాధి నిధులతో చేపట్టిన క్రీడా స్థలం అభివృద్ధికి పనులకు హెచ్‌ఎం ఝాన్సీలక్ష్మీ బాయ్, దుర్గారావులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దుర్గారావు మాట్లాడుతూ హైస్కూల్‌లో రన్నింగ్ ట్రాక్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, ఇతర క్రీడలకు అవసరమైన కోర్టులను నిర్మిస్తామన్నారు. గ్రామస్థుల సహకారంతో పాఠశాలను అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ దయాసాగర్, జన్మభూమి కమిటీ సభ్యులు రేగుల నాగేశ్వరరావు, పార్థసారధి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కంభం చెరువుకు నీరు వచ్చేలా చర్యలు

- ఆయకట్టు రైతులకు కలెక్టర్ హామీ

కంభం : చారిత్రాత్మక కంభం చెరువుకు రావాల్సి నీరు వచ్చేలా చర్యలు తీసుకుని ఈ ప్రాంత ప్రజలకు తాగు, సాగు నీటికి ఇబ్బందులు లేకుండా చూస్తానని కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ హామీ ఇచ్చారు. కంభం, బేస్తవారపేట మండలాల్లో నీరు-చెట్టు పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కంభం చెరువును సందర్శించారు. చెరువు చరిత్ర, విస్తీర్ణం, ఆయకట్టుకు సంబంధించిన వివరాలను ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఐదు వేల హెక్టార్ల విస్తీర్ణం కలిగిన కంభం చెరువు ప్రస్తుతం 16 అడుగుల మేర పూడిపోయిందని తెలుసుకున్న ఆయన విచారం వ్యక్తం చేశారు. చెరువులో రెండు తూముల నుంచి వెళ్తున్న లీకేజీల విషయాన్ని ఇరిగేషన్ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయన వాటిని పరిశీలించారు. చెరువు కట్టపై 500 సంవత్సరాల క్రితం నిర్మించిన వరదరాజమ్మ గుడిని సందర్శించారు. ఈ సందర్భంగా కంభం సర్పంచ్ స్టార్ బాషా, సీపీఐ నాయకులు మల్లికార్జునరావు, దాసరి రెడ్డి ఆయకట్టు రైతులకు కలెక్టర్‌ను కలిశారు. కంభం చెరువుకు ప్రధాన నీటి వనరు అయిన గుండ్లకమ్మ వాగుకు అడ్డంగా నిర్మిస్తున్న గుండ్ల బ్రహ్మేశ్వర రిజర్వాయర్ (రామన్నకతువ) నిర్మాణం వలన జరుగుతున్న నష్టాన్ని వివరించారు. వెలిగొండ ప్రాజెక్టులో అంతర్భాగమైన కాకర్ల డ్యాం నిర్మాణం పూరయి అక్కడి నుంచి కంభం చెరువుకు నీరు వచ్చే వరకు తాత్కాలికంగా రాచర్ల మండలం చినగానిపల్లి వద్ద నిర్మిస్తున్న రామన్నకతువ పనులను తాత్కాలికంగా నిలిపివేసి ప్రత్యామ్నాయ కాల్వల ద్వారా గుండ్లకమ్మ నుంచి కంభం చెరువుకు నీటిని వదలాలని కోరారు. లేనిపక్షంలో కంభం చెరువుకు నీరు రాక కంభం, బేస్తవారపేట, అర్ధవీడు, తర్లుపాడు మండలాల పరిధిలో భూగర్భ జలాలు అడుగంటి ప్రజలు తాగునీటికి కటకటలాడాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే చెరువు ఆయకట్టులోని


రామన్న కతువ గురించి కలెక్టర్‌కు వివరిస్తున్న ప్రజలు

15 వేల ఎకరాలు బీడుగా మారుతుందన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అధికారులతో మాట్లాడి రైతులకు, ప్రజలకు తగు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టర్ తురిమెళ్లలోని చెక్ డ్యాంలను, పంట పొలాలను పరిశీలించారు. ఆయన వెంట ఆర్డీవో పి. కిశోర్, ఇరిగేషన్ ఎస్ఈ వెంకట రమణ, డీఈ నాగార్జునరావు, కంభం, బేస్తవారపేట తహసీల్దార్‌లు ఉషారాణి, రాజ్‌కుమార్, పలు శాఖల అధికారులు ఉన్నారు.

తప్పుడు పత్రాలతో రుణాలు పొందిన వారిపై చర్యలు

- కలెక్టర్‌కు ఎమ్మార్పీఎస్ వినతి

కంభం, బేస్తవారపేట మండలాల్లోని అసైన్‌మెంట్ భూములకు తప్పుడు పత్రాలు సృష్టించి కొందరు బ్యాంకుల్లో కోట్ల రూపాయలు రుణాలు పొందారని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి షాలేమ్‌రాజు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అందుకు సంబంధించి ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాలను జత చేస్తూ వినతిపత్రం సమర్పించారు. దీనిపై విచారణ నిర్వహించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విచారణకు ఆదేశించారు. అలాగే కంభం చెరువు అభివృద్ధికి విడుదలైన రూ. 9 కోట్ల జపాన్ నిధులను ఇరిగేషన్ అధికారులు దుర్వినియోగం చేశారని ఎమ్మార్పీఎస్


కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకుడు షాలేమ్‌రాజు

జిల్లా నాయకుడు జయరాజు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

నీరు-ప్రగతి పనుల్లో నాణ్యత పాటించాలి

- అధికారులకు కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశం
- బేస్తవారపేటలో చెక్‌డ్యాంలు, మల్బరీ తోటల పరిశీలన

బేస్తవారపేట : నీరు-ప్రగతి పనులను వేగవంతం చేయడంతో పాటు, నాణ్యత ప్రమాణాలు పాటించాలని కలెక్టర్ వినయ్‌చంద్ అధికారులను ఆదేశించారు. గురువారం బేస్తవారపేట మండలంలోని చిన్న ఓబినేనిపల్లె, సలకలవీడు, నేకునాంబాద్, పాపాయిపల్లె, బేస్తవారపేట గ్రామాల్లో ఆయన పర్యటించారు. ముందుగా చిన్న ఓబినేనిపల్లె వద్ద వ్యవసాయ భూముల్లోకి వెళ్లి అక్కడ డ్రిప్‌లను పరిశీలించారు. అనంతరం సలకలవీడు పరిధిలోని వేమలేటివాగు వద్ద నీరు-ప్రగతి కింద సుమారు రూ. 10 లక్షలతో చేపట్టిన పూడిక తీత పనులను చూశారు. చెక్‌డ్యాం కింది భాగంలో పూడిక తీత పనులు చేయించడంతో వర్షపు నీరు వృధాగా పోతున్నదని కొందరు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా స్పం దించిన ఆయన పూడిక తీత పనులు చేసిన కింది భాగాన నూతనంగా మరో చెక్ డ్యామ్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు ఆదేశించారు. అక్కడి నుంచి నేకునాంబాద్ చేరుకుని పీతురు వాగులో ఏర్పాటు చేసిన చెక్‌డ్యాంను పరిశీలించారు. పాపాయిపల్లె వాగు వద్ద పూడిక తీత పనులు పరిశీలించి పెండింగ్ పనులను త్వరతిగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. బేస్తవారపేటలోని మల్బరీ సాగు రైతులతో మాట్లాడారు. అక్కడ షెడ్‌లను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఉద్యానవన, ఇరిగేషన్ శాఖలు, జాతీయ ఉపాధి హామీ అధికారుల తోపాటు స్థానిక తహసీల్దార్ ఎం. రాజ్‌కుమార్, ఎంపీడీవో రాజశేఖర్‌రావు, పట్టు పరిశ్రమాధికారి ఎ. బాలసుబ్రమణ్యేశ్వర రావు, బెల్లంకొండ కిషోర్, అంబటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


బేస్తవారపేటలోని మల్బరీ రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినయ్‌చంద్

పెండింగ్ అర్జీలను సత్వరం పరిష్కరించాలి

గృహ నిర్మాణ లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్లు

వీడియో కాన్ఫరెన్స్‌లో తహసీల్దార్లకు జేసీ నాగలక్ష్మి ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్ : తహసీల్దార్ కార్యాలయాల్లో పెండింగ్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి తహసీల్దార్‌లను ఆదేశించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు వెంటనే పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని సూచించారు. గురువారం ఆమె కలెక్టరేట్ నుంచి తహసీల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన అర్జీలు ఎక్కువ సంఖ్యలో పెండింగ్‌లో ఉన్నాయని, వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే రైతులకు పట్టాదారు పుస్తకాలు ఇవ్వాలన్నారు. అత్యధిక అర్జీలు పెండింగ్‌లో ఉన్న కొన్ని మండలాలను ఈ సందర్భంగా ఆమె ఉదహరించారు. మీ కోసంలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం పలు అంంశాలపై జేసీ తహసీల్దార్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మద్దిపాడు తహసీల్దార్ కె.ఎల్. నరసింహారావు పలు అంశాలను జేసీ దృష్టికి తీసుకువచ్చారు. పాత కంప్యూటర్ల వల్ల సమస్యలు వస్తున్నాయని, అందువల్ల వాటి స్థానంలో కొత్త కంప్యూటర్లు ఇవ్వాలని జేసీని కోరారు. మరో వైపు మీ సేవా కేంద్రాల నుంచి తహసీల్దార్ కార్యాలయాలకు రావాల్సిన పెండింగ్ బిల్లులను తహసీల్దార్లకు అందేలా చూడాలని జేసీ నాగలక్ష్మిని ఆయన కోరారు.


టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి

పొదిలి చిన్నచెరువులో పురాతన విగ్రహాలు

- కట్టపైకి తెచ్చి పూజలు చేస్తున్న భక్తులు

పొదిలి : పొదిలి చిన్నచెరువులో పురాతన విగ్రహాలు లభ్యమయ్యాయి. దేవతామూర్తుల విగ్రహాలు కావటంతో స్థానికులు చెరువుకట్టపై తీసుకువచ్చి పూజలు చేయటం ప్రారంభించారు. ఇటీవల స్థానిక నావాబ్‌మిట్టకు చెందిన ఒక మహిళ చిన్నచెరువులో ఉన్న విగ్రహాలను వెలికితీసి పూజలు చేస్తే వర్షాలు కురిసి చెరువు నిండుతుందని చెప్పినట్లు తెలుస్తోంది. ఆమేరకు ఒక యువ కుడు సమీపంలోని చెరువులోకి వెళ్లినప్పుడు రాతి విగ్రహాలు కనిపించాయి. వెంటనే వాటిని చెరువు కట్టపైకి తీసుకువచ్చి పసుపు, కుంకుమలతో పూజిస్తున్నారు.


చెరువులో బయటపడిన దేవతామూర్తుల విగ్రహాలు

ఉద్యోగోన్నతుల ప్రతిపాదనకు డబ్బుల వసూలు

- టీచర్స్ గిల్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి ఆరోపణ

ఒంగోలు విద్య : జిల్లాలో ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతుల్లో అవినీతి చోటుచేసుకుంటున్నదని టీచర్స్ గిల్డ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్. ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. డీఈవో కార్యాలయం వేదికగా వేలల్లో డబ్బులు చేతులు మారుతుందన్నారు. ఎయిడెడ్ ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన ప్రతిపాదనలను డీఈవో కార్యాలయం నుంచి గుంటూరులోని పాఠశాల విద్య ఆర్‌జేడీ కార్యాలయానికి పంపించాల్సి ఉందని ఆయన తెలిపారు. అందుకోసం ఒక్కో పోస్టుకు డీఈవో కార్యాలయ సిబ్బంది, అధికారులు రూ. 35వేలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రతిపాదనల ఆమోదానికి సంబంధించి ప్రతి దశకు ఒక రేటు నిర్ణయించి దండుకుంటున్నారన్నారు. ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుని అవినీతిని అడ్డుకోవాలని కోరారు.

తపాలా ఉద్యోగుల సమ్మె

దొనకొండ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు గురువారం సమ్మె చేశారు. ఈ సందర్భంగా తపాలా ఉద్యోగులు ఎం.శ్రీదర్, ఆర్ కొండయ్య మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల వేతన సవరణ విషయంలో కమలేష్ చంద్ర ఇచ్చిన నివేదికను తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతన సవరణ చేపట్టకుండా బకాయిలు ఎగ్గొకొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సివిల్ ఉద్యోగుల మాదిరిగానే తమను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం సబ్ పోస్టుమాస్టర్ రాంసింగ్ నాయక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలకు దిరిశవంచ విద్యార్థులు

కనిగిరి టౌన్: రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు దిరిశవంచ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. కడప జిల్లా జమ్మలమడుగులో ఈ నెల 18 నుంచి 20 వరకూ జరగనున్న రాష్ట్రస్థాయి బేస్‌బాల్ ఆటల్లో వారు పాల్గొంటారని ప్రధానోపాధ్యాయుడు కె వెంకటేశ్వర్లు గురువారం విలేకరులకు తెలిపారు. పోటీలకు ఎంపికైన పి. సురేంద్ర, సిహెచ్. వెంకటరమేష్, అశోక్, నందిని, హేమలత, సుమతి తదితరులను పాఠశాల ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో పీడీ జ్యోతిబాబు, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు మురిగిన గుడ్లు

- ఉడికిస్తుండగానే కంపు
- కాంట్రాక్టర్ నిర్వాకం
- ఆందోళనలో విద్యార్థులు


దొనకొండ పాఠశాలలో మురిగిపోయిన గుడ్లు


గిద్దలూరు జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పురుగులు పట్టి కుళ్లిన గుడ్లు

గిద్దలూరు/ దొనకొండ: పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సరఫరా అయ్యే గుడ్లు కుళ్లిపోయి పురుగులు పడుతున్నాయి. చూడకుండా ఇస్తే అనారోగ్యం బారిన పడడం ఖాయం. గతంలో కుకుంగ్ ఏజెన్సీ నిర్వాహకులే ఏరోజు కారోజు కోడి గుడ్లను కొనుగోలు చేసి వారంలో మూడురోజులు ఉడక పెట్టి ఇచ్చేవారు. కానీ, ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుంచి అన్నీ పాఠశాలలకు కలిపి కాంట్రాక్టర్‌ను నియమించగా అతను 15 రోజులకు సరిపడా గుడ్లను ఒకేసారి ఇచ్చిపోతున్నాడు. ఈ క్రమంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు వారం రోజుల క్రితం గుడ్లు సరఫరా చేసి వేళ్లగా చాలా పాఠశాలలకు ఇచ్చిన గుడ్లలో కొన్ని గుడ్లు కుళ్లిపోయి దుర్వాసన వస్తుండటంలో వాటిని ఉపాధ్యాయులు గమనించి పక్కన పడవేసి మంచి వాటిని ఉడకబెట్టి పంపిణీ చేస్తున్నారు. గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం గుడ్లను ఉడక బెట్టేందుకు ప్రయత్నిస్తుండగా సుమారు 30కి పైగా కోడి గుడ్లు కుళ్లి పోయి ఉండటమే కాక దుర్వాసన వెదజల్లుతూ పురుగులు పట్టి ఉండటాన్ని గమనించారు. కుళ్లిపోయి పురుగులు పట్టిన వాటిని మంచి గుడ్ల నుంచి తీసివేశారు. వారం రోజుల క్రితం గుడ్లు 15 రోజులకు సరిపడా సరఫరా చేసి వెళ్లారని, వారానికే ఇలా కుళ్లిపోయి పురుగులు పడితే మరో వారం వరకూ ఎన్ని గుడ్లు కుళ్లి పోతాయో అని ఉపాధ్యాయులు ఆందోళనకు గురవుతున్నా రు. కుళ్లిపోయి, పురుగులు పట్టడం బయటకు కనిపించడంతో తీసివేయగలిగారని, లోపల కుళ్లి ఉంటే వాటిని ఉడికించి న తరువాత పిల్లలు తిని ఉంటే పరిస్థితి ఏమిటని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పగడాల వెంకటేశ్వర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. గుడ్ల నాణ్యత బాగాలేదని, సైజు కూడా చిన్నదిగా ఉన్నదని ఫిర్యాదు చేశారు. ఎప్పటికప్పుడు తాజా గుడ్లను సరఫరా చేయాలని కోరారు. సరఫరా అయిన నాణ్యత లేని గుడ్లను పూర్తిగా తొలగించి తాజావి సరఫరా చేయాలని బాలికల తల్లిదండ్రులు కోరుతున్నారు. పలు పాఠశాలల్లో కుళ్లిన గుడ్లు కనిపిస్తుండగా వాటిని తీసివేసి మంచివాటిని ఉడకిస్తున్నట్లు తెలియవచ్చింది.

దొనకొండ పాఠశాలలో మురిగిన గుడ్లు

ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పౌష్టికాహారంలో భాగంగా అందించిన కోడి గుడ్లు ఉడికిస్తుండగానే దుర్వాసన రావటంతో నిర్వాహకులు బెంబేలెత్తిన సంఘటన దొనకొండ పాఠశాలలో గురువారం చోటుచేసుకుంది. రెండు వారాలుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు కోడి గుడ్లు సరఫరా చేసేందుకు కాంట్రాక్టు తీసుకున్న వ్యక్తులు ఆటోలో పంపిణీ చేశారు. బుధవారం పంపిణీ చేసిన గుడ్లు గురువారం ఉదయం పాఠశాల పిల్లలకు పెట్టేందుకు నిర్వాహకు లు ఉడికిస్తుండగానే విపరీతంగా దుర్వాసనలు రావటం గుర్తించారు. ఉడికిన గుడ్లును పెక్కులు వలుస్తుండగా లోప ల నలుపు రంగులో మచ్చలు మురిగిన వాసనలు రావటంతో పాఠశాల హెచ్‌ఎంకు పిర్యాదు చేశారు. వాటిని పరిశీలించిన హెచ్‌ఎం, ఉపాధ్యాయులు మురుగు వాసనతో పాటు పెంకులు తొలగించగా నల్లటి మచ్చలు ఉండటం గుర్తించి వెంటనే మండల విద్యాధికారికి విషయం వివరించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పౌష్టికాహారం అందజేయాలనే ధ్యేయంతో వారంలో మూడురోజులు కోడిగుడ్లు పెట్టేలా చర్యలు చేపట్టారు. గతంలో నిర్వాహకులు కోడి గుడ్లు కొనుగోలు చేసి విద్యార్థులకు ఉడికించి పెట్టేవారు. గత రెండు వారాలుగా కాంట్రాక్టు పొందిన వారు సరఫరా చేసిన గ్రుడ్లు సైజు తక్కువగా ఉండటం స్టాకు గుడ్లు కావటంతో చెడిపోయి ఉడికించగానే దుర్వాసన వస్తున్నట్లు సమాచారం. పాఠశాలల్లో తమ పిల్లలకు పౌష్టికాహారం పేరుతో ఇటువంటి గుడ్లు అందిస్తే తమ పిల్లలు అనారోగ్యాలకు గురయ్యే ప్రమాదాలు ఉన్నాయని పలువురు తల్లితండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే తమ పిల్లలకు నాసిరకం గుడ్లు కాకుండా నాణ్యమైన, స్వచ్ఛమైన వాటిని అందించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం

ఎన్.సాంబశివరావు, ఎంఈవో, దొనకొండ

కోడి గుడ్లు మురిగి దుర్వాసన వస్తున్న విషయం ఎంఈవో సాంబశివరావు దృష్టికి తీసుకెళ్లగా ఒంగోలులో మధ్యాహ్న భోజన పథకంపై నిర్వహించే సమీక్షలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పగిలిన పాల ప్యాకెట్లు

- మూడు నెలలు నిల్వ ఉండని వైనం
- 20 రోజులు గడవక ముందే ఉబ్బి వాసన
- గర్భిణులు, బాలింతల ఆందోళన


20 రోజులు గడవక ముందే పగిలి వాసన వస్తున్న పాల ప్యాకెట్లు

గుర్రాల కాలనీ(అద్దంకిటౌన్): ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే పాల ప్యాకెట్లలో లోపాలతో ఆయా కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కేంద్రాలకు వచ్చే పాల ప్యాకెట్లు ఉబ్బి పగిలిపోయి వాసన వస్తుండం, అవి తాగితే తమ ఆరోగ్య పరిస్థితి ఏమిటని ప్రశ్నిస్తున్నారు. పాల ప్యాకెట్లు ఏజెన్సీ వారు చెప్పిన ప్రకారం నిల్వ ఉండకుండా ఇలా కొన్ని రోజులకే పగిలిపోవడం పట్ల కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు

అద్దంకి నగర పంచాయతీ పరిధిలోని గుర్రాలకాలనీలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ ప్రీ స్కూల్ పరిధిలో మొత్తం 35 మంది వరకు గర్భిణులు, బాలింతలు ఉండగా, 50 మంది చిన్నారులు ఉన్నారు. ఈ అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అన్న అమృత హస్తం పథకాన్ని అమలు చేస్తుంది. దీనిలో భాగంగా ప్రతిరోజు చిన్నారులకు 100 ఎంఎల్ పాలు, గర్భిణులు, బాలింతలకు 200 ఎంఎల్ పాలను అందజేస్తున్నారు. అయితే కేంద్రాలకు ఏజెన్సీ కాంట్రాక్ట్ ద్వారా అందించే పాల ప్యాకెట్లు మూడునెలల పాటు నిల్వ ఉంటాయని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నారు. అవి కేవలం 20 రోజులు కూడా నిల్వ ఉండటం లేదు. కొద్దిరోజులకు పాల ప్యాకెట్లు ఉబ్బి పగిలిపోయి వాసన వాస్తున్నాయి. ఈ క్రమం లో గుర్రాల కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాలనికి ఈ నెల 1 తేదీన ఏజెన్సీ వారు 225 పాల ప్యాకెట్లను అందజేశారు. వాటిలో బుధవారం సుమారు 12 పాల ప్యాకెట్లు పగిలిపోయి వాసన వస్తుండడంతో అవి తాగడానికి వచ్చిన గర్భిణులు, బాలింతలు ఆందోళన చెందారు. కార్యకర్తలకు ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి.



నాణ్యమైన పాలను అందజేయాలి

శ్రావణి, గర్భిణి, గుర్రాల కాలనీ, అద్దంకి

అంగన్‌వాడీ కేంద్రంలో ప్రభుత్వం అందించే పాలు నాణ్యత లేకపోతే ఎలా? అవి మేము తాగితే తమ ఆరోగ్య పరిస్థితి ఏమిటి? అధికారులు దీనిపై దృష్టి పెట్టి నాణ్యత కలిగిన పాలను సరఫరా చేయాలి.



వాసన వచ్చే పాలు ఎలా తాగాలి?

శాంతికుమారి, బలిజపాలెం, అద్దంకి

అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పాలు వాసన వస్తుంటే ఎలా తాగగలం. పాలను తాగిన మా చిన్నారుల పరిస్థితి ఏమిటి. అధికారులు వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలి. లేని పరిస్థితుల్లో మా పిల్లలను కేంద్రాలకు పంపం.


దర్శి మండలం వెంకటాచలంపల్లిలో రోడ్డుపై వరదలా ప్రవహిస్తున్న నీరు


దొనకొండ మండలం రుద్రసముద్రం చప్టా వద్ద ఇరుక్కుపోయిన లారీ, పరిశీలిస్తున్న పోలీసులు


కురిచేడులోని దర్శి రోడ్డులో ప్రవహిస్తున్న వాగు


పడమర గంగవరం పొలాల్లో నిలిచిన నీరు


తుమ్మెదలపాడు వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో నిలిచిన రాకపోకలు

దర్శి ప్రాంతంలో భారీ వర్షం

- పొంగిన వాగులు, వంకలు
- పలుచోట్ల నిలిచిన రాకపోకలు
- మెట్ట పైర్లకు జీవం

దర్శి : దర్శిలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సుమారు 3 గంటల పాటు ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో వాగులు, వంకల్లో నీరు చేరింది. గ్రామీణ ప్రాంతాలలో కురిసిన వర్షానికి చెరువులు నిండాయి. కంది, జొన్న, సజ్జ, తదితర పైర్లకు జీవం లభించినట్టుయ్యింది. మెట్ట ప్రాంతాలలో ఇప్పటివరకు వర్షం లేకపోవడంతో విత్తనాలు పడలేదు. ప్రస్తుతం కురిసిన వర్షాలకు భూములు బాగా పదునెక్కడంతో ఖాళీగా ఉన్న భూముల్లో వాటిని వేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

స్తంభించిన జనజీవనం

భారీ వర్షంతో దర్శి మండలంలోని వివిధ గ్రామాల్లో జనజీవనం స్తంభించిపోయింది. వెంకటచలంపల్లి, తుమ్మెదలపాడు, మారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో రోడ్లపై ఉధృతంగా నీరు ప్రవహించింది. మరికొన్ని ప్రాంతాల్లో గృహాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు ఏకదాటిగా వర్షం పడడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యా యి. గృహాల్లో వంట చేసుకొనే వీలు లేకపోవడం తో ప్రజలు అవస్థలు పడ్డారు. తుమ్మెదలపాడు, మారెడ్డిపల్లి వాగులు ఉధృతంగా ప్రవహించడంతో దర్శి-దొనకొండ రోడ్డులో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దర్శి ఎస్సై ఎం.సుబ్రహ్మణ్యం తన సిబ్బందితో అక్కడికి వెళ్లి వాహనాలను నిలుపుదల చేయించారు. వెంకటచలంపల్లిలో అంతర్గత రోడ్లు ఎక్కడ ఉన్నాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇళ్లల్లోకి వరద చేరడంతో ప్రజలు రోడ్లపైకి చేరుకోవాల్సి వచ్చింది. మునుపెన్నడూ లేనివిధంగా దర్శి మండలం పశ్చిమప్రాంతంలో భారీవర్షం కురవడంతో చెరువులకు జలకళ వచ్చింది.

దొనకొండ మండలంలో...

మండలంలోని పలు గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం రెండుగంటల పాటు కుండపోతగా వర్షం కురిసింది. దీంతో రైతుల భూముల్లో వర్షపు నీరు చేరింది. మరికొన్ని గ్రామాల్లోని పొలాల్లో వరద నీరు వచ్చి చేరింది. గత మూడేళ్లలో ఇలాంటి వర్షాలు కురవలేదని స్థానికులు చెబుతున్నారు. గంగదేవిపల్లె-తుమ్మెదలపాడు మధ్య ఉన్న మల్లెల వాగుకు వరద పోటు ఎక్కువ కావడంతో వాగు ప్రవాహం అధికమైంది. దీంతో దొనకొండ-దర్శి మధ్య వాహనాల రాకపోకలు గంటల తరబడి స్తంభించిపోయాయి. వరదపోటు తగ్గిన తరువాత వాగులో ప్రయాణాలు మళ్లీ పునః ప్రారంభమయ్యాయి. రుద్రసముద్రం చప్టా వద్ద వరద నీరు ఉధృతంగా ప్రవహించింది. రహదారి మధ్యలో టిప్పర్ లారీ ఇరుక్కుపోవడంతో మార్కాపూర్, దోర్నాల మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. మరికొందరు వేరే మార్గం ద్వారా గమ్యానికి చేరుకున్నారు.


మల్లెలవాగు పోటెత్తటంతో దెబ్బతిన్న రోడ్డు

కురిచేడు మండలంలో....

మండలంలోని పడమరగంగవరం, రెడ్డెన్నపల్లె, గంగదొనకొండ, ఆవులమంద, ముష్ణగంగవరం గ్రామాలలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. చేలల్లో వర్షపు నీరు ప్రవహించింది. పడమరగంగవరం రెడ్డెన్నపల్లె గ్రామాల మధ్య నారాయణ వంక పొంగి పొర్లి రాకపోకలకు ఇబ్బంది కలిగింది. రెండు గంటల పాటు వాహనాలు నిలిచిపోయాయి. దర్శి రోడ్డులో వెంకటాచలం వద్ద ఉన్న వాగులో నీరు ప్రవహించింది. పెనగమూరు వద్ద నీటి కుంట నిండింది.

రాళ్లపాడు ఎడమ కాలువ పొడిగింపు పనులలో కదలిక

- భూ సేకరణ ప్రక్రియకు శ్రీకారం

(కందుకూరు)

రాళ్లపాడు రిజర్వాయరు ఎడమ కాలువ పొడిగింపు పనులలో కదలిక వచ్చింది. దశాబ్ధ కాలంగా ఎడమ కాలువ పొడిగింపు పనులపై ఆశలు పెట్టుకుని ఎదురుచూస్తున్న పలు గ్రామాల రైతులలో మళ్లీ ఆశలు చిగురించాయి. రాళ్లపాడు ఎడమ కాలువ పొడిగింపునకు 2010లో నిధులు మంజూరైనా నేటికీ అడుగు ముందుకు పడకపోవటం, అంచనా వ్యయాలు ఒకటికి మూడింతలు పెరిగిపోవటంతో ఇక ఈ పని అటకెక్కినట్లేనన్న ఆందోళన రైతులలో నెలకొన్న దశలో అధికారులు భూ సేకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టడం ఆశలు చిగురింపజేస్తోంది. ఎడమ కాలువ పొడిగింపు పనుల ద్వారా పది గ్రామాలకు లబ్ధి చేకూరే అవకాశం ఉండటంతో ఎలాగైనా ఈ కాలువ పొడిగింపు పనులను పూర్తి చేయించాలన్న సంకల్పంతో ఎమ్మెల్యే పోతుల రామారావు కృషి చేస్తుండటంతో కదలిక వచ్చింది. దీంతో ఎడమ కాలువ పొడిగింపు జరిగితే వేలాది ఎకరాలకు సాగునీరందుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రాళ్లపాడు రిజర్వాయరుకు సోమశిల జలాలు వచ్చే ఉత్తర కాలువ పొడిగింపు పనులు, ఉప్పుటేరు వరద మళ్లింపు పనులు కూడా శరవేగంగా జరుగుతున్నందున ఎడమ కాలువ పొడిగింపు ద్వారా రమారమి 5 వేల ఎకరాలలో రెండు పంటలు పండించుకునే అవకాశం లభిస్తుందని ఆయా గ్రామాల రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మంజూరై ఏడేళ్లు ...

రాళ్లపాడు రిజర్వాయరు ఎడమ కాలువ పొడిగింపు పనులు చేపట్టాలన్న ఆలోచన 2006లో రాగా అప్పటి ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి ప్రత్యేక కృషితో ఎడమ కాలువ పొడిగింపుకి ప్రభుత్వం 2010 అక్టోబరులో 21 కోట్ల 44 లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయటంతో పాటు భూ సేకరణకు అవసరమైన 3 కోట్లు విడుదల చేయటం కూడా జరిగింది. అయితే భూ సేకరణకు సర్వేలో జాప్యం కావటమే గాక కాలువ అలైన్‌మెంటు నిర్ణయించటం, సర్వే పూర్తి చేయటం లాంటి పనులు 2013లో జరిగాయి. ఆ క్రమంలో దిగువనున్న కొన్ని గ్రామాల రైతులు భూ సేకరణకు అభ్యంతరాలు చెప్పటంతో సమస్య తలెత్తి ఆ ప్రక్రియ నిలిచిపోగా అనంతరం ప్రభుత్వం మారటంతో రాళ్లపాడు ఎడమ కాలువ పొడిగింపు పనులు అటకెక్కాయి. రాళ్లపాడు ఎడమ కాలువ పొడిగింపు పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసే సమయానికి నూతన భూసేకరణ చట్టం అమలులోకి రాకపోవటంతో భూ సేకరణకు 3 కోట్లు సరిపోతాయని భావించారు. అయితే ప్రస్తుతం నూతన భూసేకరణ చట్టం ప్రకారం భూమిని సేకరించాల్సి వస్తుండటంతో కేవలం భూసేకరణకే 18 కోట్లు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. అనాధీనం, వాగు పోరంబోకులు, కాలువ పోరంబోకులు లాంటి ప్రభుత్వ భూమి పోను 94 ఎకరాలు రైతుల పట్టా భూమిని 56 ఎకరాల అసైన్‌మెంటు భూమిని సేకరించాల్సి ఉంటుందని నిర్ధారించిన అధికారులు ఇందుకోసం 18 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. అదేవిధంగా 2010లో వేసిన అంచనాలు కావటంతో సవరించిన అంచనాల ప్రకారం 40 కోట్ల 77 లక్షల రూపాయలు ఎడమ కాలువ పొడిగింపు పనులకు అవసరమవుతాయని ప్రతిపాదించారు. ఈ అంచనా మరింత పెరిగే అవకాశం ఉన్నప్పటికీ ఈ పనిని ప్రాధాన్యత క్రమంలో తీసుకుని ఎమ్మెల్యే పోతుల రామారావు కృషి చేస్తున్నందున ఖచ్చితంగా పూర్తవుతుందని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.


రాళ్లపాడు ఎడమకాలువ

6 వేల ఎకరాలకు ప్రయోజనం

రాళ్లపాడు రిజర్వాయరు ఎడమ కాలువ కింద ప్రస్తుతం కేవలం 1500 ఎకరాలు మాత్రమే అధికార ఆయకట్టు ఉండగా అనధికారికంగా మరో వెయ్యి ఎకరాల వరకు సాగవుతోంది. ప్రస్తుతం కాలువ పొడవు కేవలం 3 కిలోమీటర్ల మాత్రమే కాగా దాని పరిమాణాన్ని పెంచటంతో పాటు మరో 12.9 కిలోమీటర్ల మేర కాలువను పొడిగించటం ద్వారా మరో 2500 ఎకరాల అధికారిక ఆయకట్టుకి సాగునీరందించవచ్చునని అధికారులు ప్రతిపాదించారు. అయితే అనధికారికంగా మరో 2500 ఎకరాలకు సాగునీరందే అవకాశం ఉండటమే గాక తూములేరు వరకు అధికారిక ఆయకట్టు చూయిస్తున్నందున తూములేరు పరివాహకంలో నీటి లభ్యత రావటం ద్వారా ఏటికి అవతలి గ్రామాల భూములకు కూడా నీరందే అవకాశం ఏర్పడుతుంది. అధికారుల ప్రతిపాదన ప్రకారం రాళ్లపాడు ఎడమ కాలువ పొడిగింపు ద్వారా విఆర్ కోట, చీమలపెంట, శాఖవరం, కళవళ్ల, నలదలపూరు చెరువులను నీటితో నింపటంతో పాటు అదనంగా మరో 2500 ఎకరాలకు సాగునీరందిస్తారు. అంటే ఆ చెరువుల కింద ఉన్న రమారమి వెయ్యి ఎకరాల ఆయకట్టుకి, మరో 2500 ఎకరాలకు సాగునీరందించటం ద్వారా అధికారిక ఆయకట్టే 5 వేల ఎకరాలకు చేరుతున్నందున అనధికారికంగా మరో 4 వేల ఎకరాలకైనా నీరందే అవకాశం ఉంటుందని భావిస్తున్న రైతులు కనీసం 6 వేల ఎకరాలకు అదనంగా సాగునీరందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. సోమశిల జలాలు కూడా రాళ్లపాడుకి వస్తున్నందున తమ భూములలో రెండు పంటలు పండించుకోవచ్చుననేది వారి ఆశ. ఈ పనులు పూర్తయితే తూనుగుంట, చీమలపెంట, విఆర్ కోట, విశ్వనాథపురం, మాలకొండరాయునిపాలెం, విఆర్ కోట, శాఖవరం, కళవళ్ల, నలదలపూరు, పోకూరు, శింగమనేని పల్లి తదితర గ్రామాల రైతులకు లబ్ధి చేకూరనుంది.

భూ సేకరణ ప్రక్రియ ప్రారంభం

రాళ్లపాడు ఎడమ కాలువ పొడిగింపు పనులకు సంబంధించి అధికారులు భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేశారు. ఇప్పటికే సర్వే పూర్తి చేసి భూమి కోల్పోయే రైతుల జాబితా, భూమి విస్తీర్ణం తేల్చిన అధికారులు చట్టప్రకారం భూ సేకరణ పూర్తి చేసేందుకు అవసరమైన ప్రక్రియ ప్రారంభించారు. ప్రజాభిప్రాయ సేకరణకు సంబంధించిన గ్రామసభలను కందుకూరు ఆర్డీవో జి.మల్లిఖార్జునరావు ఆధ్వర్యంలో బుధవారం నుంచి ప్రారంభించారు. బుధవారం పెంట్రాల, గంగపాలెం, విశ్వనాథపురం గ్రామాలలో గ్రామసభలు పూర్తి కాగా గురువారం మాలకొండరాయునిపాలెం, విఆర్ కోట, శాఖవరం గ్రామాలలో పూర్తి చేశారు. శుక్రవారం మిగిలిన గ్రామాలలోను ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నారు.

ఈ గ్రామసభల అనంతరం రైతుల అభిప్రాయాలతో కూడిన నివేదిక జిల్లా కలెక్టరుకి పంపించి రెండు నెలలోగా భూసేకరణ నోటిఫికేషన్, డ్రాఫ్ట్ డిక్లరేషన్ కార్యక్రమాలు పూర్తి చేయటానికి సన్నాహాలు చేస్తుండటంతో భూ సేకరణ త్వరలోనే పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. భూ సేకరణ ప్రక్రియ జరిగితే ఎడమ కాలువ పొడిగింపు పనులు కూడా వేగవంతంగానే ప్రారంభమవుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ పోరాటాల్లో

భాగస్వామ్యం కావాలి

- ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐవీ సుబ్బారావు పిలుపు
- ఒంగోలులో యూనియన్ 60 వసంతాల వేడుకలు ప్రారంభం



సదస్సులో మాట్లాడుతున్న ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐవీ

ఒంగోలు కలెక్టరేట్ : పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వర్యంలో జరిగే పోరాటాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.వి. సుబ్బారావు పిలుపునిచ్చారు. ఏపీయూడబ్ల్యూజే 60 వసంతాల వేడుకలను స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా 'పత్రికా స్వేచ్ఛ - పరిరక్షణ' అన్న అంశంపై జరిగిన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర విభజన అనంతరం గత రెండున్నరేళ్లుగా జర్నలిస్టుల హక్కుల సాధనకు యూనియన్ చేసిన పోరాటాలను వివరించారు. ఈ ఏడాది ఏప్రిల్ 8న విజయవాడలో జరిగిన యూనియన్ సదస్సులో 13 తీర్మానాలు చేసి సమాచార శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. దీనిపై అదే నెల 26వతేదీన యూనియన్ నాయకులతో మంత్రి సమావేశం ఏర్పాటు చేసి జర్నలిస్టుల సమస్యలపై చర్చించారని తెలిపారు. అందులో భాగంగా రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ జీ ప్లస్-3లో ట్రిబుల్ బెడ్ రూంలు ఇచ్చేందుకు అంగీ కరించారన్నారు. జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని 50శాతం రాయితీతో ఆ ఇళ్లు ఇచ్చే విధంగా చూడాలని యూనియన్ కోరినట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని చెప్పారు. జిల్లా కేంద్రమైన ఒంగోలులోనూ ఇదే విధానం అమలు చేయాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌ను కలిసి కోరామని చెప్పారు. త్వరలో దీనిపై విధివిధానాలు ఖరారవుతాయని తెలిపారు.

యూనియన్ 60 వసంతాల వేడుకల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రాంతీయ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా వచ్చే నెలలో రాష్ట్ర రాజధాని అమరావతిలో సదస్సు జరుగుతుందని, నెల్లూరు, ప్రకాశం జిల్లాకు కలిపి ఒంగోలులో సదస్సు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇలా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సదస్సులు నిర్వహించి పత్రికా స్వేచ్ఛ పరిరక్షణపై చర్చించడం జరుగుతుందన్నారు. యూనియన్ నగర అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జిల్లా అధ్యక్షుడు ఎ. సురేష్, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇస్తేకర్ బాషా, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కార్యదర్శి ఎన్. శరత్‌బాబు, మన్నం మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

గాంధీ, అంబేడ్కర్ విగ్రహాలకు నివాళులు

యూనియన్ 60వసంతాల వేడుకలను పురస్కరించుకుని స్థానిక హెచ్‌సీఎం కళాశాల ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి మోటార్ సైకిల్ ర్యాలీతో బాపూజీ కాంప్లెక్స్ వద్దకు చేరుకుని అక్కడ మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు.

జిల్లాలో 4.0 మి.మీ సగటు వర్షపాతం

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లాలోని పలు మండలాల్లో బుధవారం రాత్రి ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది. గురువారం ఉదయానికి (గడచిన 24 గంటల వ్యవధిలో) 4.0 మి.మీ సగటు వర్షపాతం నమోదైంది. ఉలవపాడు మండలంలో అత్యధికంగా 55.2 మి.మీ కురవగా, అత్యల్పంగా వలేటివారిపాలెం మండలంలో 1.4 మిమీ పడింది. పొన్నలూరు మండలంలో 25.4 మి.మీ, సింగరాయకొండ మండలంలో 24.6మి.మీ, జరుగుమల్లిలో 23.2మి.మీ, పుల్లలచెరువులో 18.6మి.మీ, మద్దిపాడులో 15.2మి.మీ, కందుకూరులో 14.0 మి.మీ వర్షపాతం నమోదైంది. మరో ఏడెనిమిది మండలాల్లో జల్లులతో కూడిన వర్షం కురిసింది.

20న అక్షరాస్యత పరీక్ష

ఒంగోలు విద్య: వయోజన విద్య కేంద్రాల్లోని అభ్యాసకులకు ఈనెల 20న అక్షరాస్యత పరీక్ష నిర్వహిస్తున్నట్లు వయోజన విద్య ఉప సంచాలకురాలు ఎం.వి.ఎల్. నారాయణమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మార్చిలో నిర్వహించిన 14వ విడిత ఎన్ఐవోఎస్ పరీక్షకు హాజరు కాని వారు, సి గ్రేడు వచ్చిన వారు పరీక్షకు హాజరు కావాలని కోరారు.

21 నుంచి టీచర్లకు టెలీకాన్ఫరెన్స్

ఒంగోలు విద్య : విద్యార్థుల్లో అభ్యసనాన్ని ప్రోత్సహించేందుకు తీసుకోవాల్సిన చర్యలు, మార్గదర్శకాలను వివరించేందుకు ఈనెల 21, 22, 23 తేదీల్లో ఉపాధ్యాయులకు టెలీకాన్ఫరెన్సులు నిర్వహించనున్నారు. 21,22 తేదీల్లో ప్రాథమిక పాఠశాలలు, 23న ఉన్నత పాఠశాలల టీచర్లకు ఈ టెలికాన్ఫరెన్సు జరుగుతుంది.









దినఫలాలు



అదృష్టసంఖ్యలు : 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి.



మిథునరాశి: (మే21-జూన్21): బిల్లులు, చెక్కులు అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయాల్లో కొత్త ఆలోచనలు అమలు చేసేందుకు తగిన సమయం. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్టు23): సినీ, రాజకీయ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. దీర్ఘకాలంగా వాయిదాపడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. అలజడి తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది.



కన్యారాశి: (ఆగస్టు24-సెప్టెంబర్23): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రక్షణ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రాజకీయ, బోధన, న్యాయ, రక్షణ రంగాల వారు ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలకు అనుకూలం. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): స్పెక్యులేషన్లు, పెట్టుబడులపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. శ్రీవారు, శ్రీమతి సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. వైద్య, ఇంజనీరింగ్ విద్యార్థులకు శుభప్రదం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సాంకేతికతను అందిపుచ్చుకుని సరికొత్త సేవలందించండి


● స్టైఫండరీ కానిస్టేబుళ్ళ శిక్షణ ప్రారంభ సభలో ఎస్పీ ఏసుబాబు



మాట్లాడుతున్న ఎస్పీ సత్య ఏసుబాబు

ఒంగోలు క్రైం: క్రమశిక్షణతో శిక్షణ పొంది పోలీసు శాఖ ప్రతిష్ట పెంచాలని ఎస్పీ బి.సత్యఏసుబాబు పిలుపునిచ్చారు. గురువారం జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో స్టైఫండరీ కానిస్టేబుళ్ళకు శిక్షణ ప్రారంభం సందర్భంగా జరిగిన కార్యక్రమానికి వైస్‌ప్రిన్సిపాల్ శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందే కానిస్టేబుళ్ళనుద్దేశించి ఎస్పీ ఏసుబాబు మాట్లాడుతూ శిక్షణ కేంద్రం తల్లి లాంటిదని కానిస్టేబుళ్ళు శిక్షణలో నైపుణ్యత పెంపొందించుకొని పోలీసుశాఖకు అత్యుత్తమ సేవలందించాలన్నారు. పోలీసు శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం అత్యంత కీలకమైనదని తెలిపారు. క్షేత్రస్థాయిలో పనిచేసేది కానిస్టేబులేనని మీరిచ్చే సమాచారంతో అనేక కేసులలో పురోగతి సాధించవచ్చని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పద్ధతుల్లో కానిస్టేబుళ్ళ శిక్షణ ఇవ్వనుందని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందుకోసం మే పోలీసు శిక్షణ కేంద్రంలో వైఫై, ఇంటర్ నెట్ సౌకర్యాన్ని కల్పించామని, దానిని సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. ఇతర వెబ్ సైట్‌ల కోసం వినియోగిస్తే అట్టివారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆధునిక యుగంలో సమాచార వ్యవస్థ బాగా పెరిగిందని హోంగార్డు నుంచి డీజీపీ వరకు నిమిషాల్లో సమాచారం చేరే అవకాశాలున్నాయని, ఇలాంటి సాంకేతిక పద్ధతులపై మరింత పట్టు సాధించాలని ఆయన కోరారు. కానిస్టేబుళ్ళకు ప్రస్తుతం సౌకర్యవంతమైన జీతం ఉంటుందని వివరించారు. ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చినవారు ఉన్నారని శిక్షణ కేంద్రంలో ఎలాంటి అవసరమున్నప్పటికి అధికారుల దృష్టికి తీసుకురావా లని కోరారు. నేరాలు అదుపు చేయడంతో పాటు దర్యాప్తు వేగవంతం చేసేందుకు అధునాతన పద్ధతులను అవలంబించాలని అన్నారు. కానిస్టేబుళ్ళ ప్రతిభను గుర్తించేందుకు అనేక అవార్డులు ఉన్నాయని, వాటిని అందిపుచ్చుకొనేందుకు ప్రయత్నం చేయాలన్నారు. అంతే కాకుండా శిక్షణ పొందు తున్నవారిలో 83 మంది గ్రాడ్యుయేట్స్, 12 మంది పోస్టుగ్రాడ్యుయేట్స్, 67 మంది బిటెక్ విద్యార్థులు ఉన్నారని వీరంతా అత్యు న్నతమైన ఉద్యోగాలు సాధించేదుకు కృషి చేయాలని సూచించారు. శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్, అదనపు ఎస్పీ ఎబిటిఎస్ ఉదయరాణి పోలీసుశిక్షణా కేంద్రం పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. మొత్తం 233 మంది శిక్షణ పొందుతుండగా వీరిలో గుంటూరు జిల్లా 141 మంది, విజయవాడసిటీ 15, ప శ్చిమగోదావరి జిల్లా 77మంది ఉన్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది మే 18న పాసింగ్ ఆవుట్ పెరేడ్ ఉంటుందన్నారు. అనంతరం పోలీసుశిక్షణా కేంద్రంలో కానిస్టేబుళ్ళకు ఏర్పాటు చేసిన భోజన వసతి, తరగతి గదులు, మౌలిక సదుపాయాలను ఎస్పీ పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో అదపు ఎస్పీ ఎఆర్ టి.శివారెడ్డి, ఒంగోలు డీఎస్పీ జి.శ్రీ నివాసరావు, ట్రాఫిక్ డీఎస్పీ రాంబాబు, సిసిఎస్‌డిఎస్పీ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సాహితీవేత్త ధేనువకొండ శ్రీరామమూర్తి కన్నుమూత



ఒంగోలు కల్చరల్ : జిల్లాకు చెందిన సీనియర్ సాహితీవేత్త డాక్టర్ ధేనువకొండ శ్రీరామమూర్తి గు రువారం హైదరాబాదులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో గుండెపోటుతో కన్నుమూశారు. ఒంగోలులో ఆది లక్ష్మ మ్మ, రామసుబ్బారావు దంపతులకు 1947లో జన్మించిన శ్రీరామమూర్తి ఒంగోలు సి.ఎస్.ఆర్. కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం హైదరాబాదులో ఆయుర్వేదంలో డిగ్రీ పట్టాపొంది, ప్రకాశం జిల్లా చీరాలలో ఆయుర్వేద వైద్యునిగా స్థిరపడ్డారు. ఆయన ఆయుర్వేద వైద్యునిగా ఉంటూనే సాహిత్యం పట్ల ఉన్న మక్కువతో ఎన్నో విలువైన రచనలను చేశారు. నాటి ఒంగోలు, పరిసర ప్రాంతాల చరిత్రను కళ్ళకు కట్టినట్టు ఆవిష్కరిస్తూ ఐలాండ్‌విల్లా పేరిట ఆయన కథలసంపుటిని రచించారు.

ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారి ఇంటిపేరు ఐలాండ్‌విల్లా పేరిట రచించిన ఈ సంపుటికి ఒంగోలుకు చెందిన ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ మాచిరాజు రామచంద్రరావు ఆనాటి ప్రకాశం పంతులుగారి ఇంటి చిత్రాన్నే ముఖచిత్రంగా వేశారు. ఈ రచన జిల్లా సాహితీ వేత్తల మన్ననలం దుకుంది. డాక్టర్ ధేనువకొండ శ్రీరామమూర్తి తొలి రచన స్నిగ్ధఛాయ. ఆ తర్వాత ఆయన చింతయా మి, ఆశల సముద్రం, వల్మీకం, మోహ తిమిరం అనే కవితా సంపుటా లను, అమ్మఒడి అనే దీర్ఘ కవితను రచించారు. రాష్ట్రంలో ప్రఖ్యాతి చెందిన రచయితలు అంపశయ్య నవీన్ వంటి వారెందరితోనో డాక్టర్ శ్రీరామమూర్తికి సాహిత్య బంధం ఉంది. 2010లో అప్పటి భూగర్భ గనుల శాఖా మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా ఒంగోలులో కుర్రా కోటిసూర్యమ్మ సాహితీ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ ధేనువ కొండ శ్రీనివాసమూర్తి జిల్లాలోని సాహితీవేత్తలందరికీ సుపరిచితులు.

శ్రీరామమూర్తికి పలువురి నివాళి...


శ్రీరామమూర్తి మృతికి పలువురు సాహితీవేత్తలు నివాళులర్పించారు. ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు బి.హనుమారెడ్డి, చిత్ర కారుడు డాక్టర్ మాచి రాజు రామచంద్రరావు, ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య అధ్యక్ష, కార్యద ర్శులు డాక్టర్ నూనె అంక మ్మరావు, కుర్రా ప్రసాద్ బాబు, తెలుగు సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి వెంకటరత్నం, సీనియర్ సాహితీవేత్త ఆర్.వి. యస్. భరద్వాజ, ముస్లిం రచయితల సంఘ అధ్య క్షుడు షేక్ మహబూ బీజాన్, ఎర్రన సాహితీ సమితి కన్వీ నర్ మైనంపాటి సాయికు మార్, పద్య సారస్వత పరిషత్ జిల్లా అధ్యక్షుడు మాగంటి శ్రీరామమూర్తి, జాతీయ అధ్య క్షుడు చదల వాడ లక్ష్మీ నరసింహారావు, విశ్వభారతి అధ్యక్షుడు డాక్టర్ ఆకొండి విశ్వనాథం తదితరులు నివాళులర్పించినవారిలో ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వలేటివారిపాలెం: రోడ్డు మార్జిన్లో నిలుపుకొని ఉన్న మోటారు బైకును వేగంగా వస్తున్న మరో మోట ర్‌బైక్ ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని కూనిపాలెం బస్టాండ్ సమీపంలో గురువారం రాత్రి 8 గంటల సమయంలో జరిగింది. ఈ ప్రమాదంలో లింగసముద్రం మండలం విఆర్‌కోట గ్రామానికి చెందిన జయ కృష్ణకు, వలేటివారిపాలెం మండలం కూనిపాలెం గ్రామానికి చెందిన లక్ష్మీ నారాయణకు తీవ్ర గాయాలయ్యాయి. లక్ష్మీనారాయణ కూనిపాలెం బస్టాండ్ సమీపంలోని రోడ్డు మార్జిన్లో మోటారుబైక్ నిలుపుకొని ఉండగా ఎదురుగా వస్తున్న జయకృష్ణ ఆ మోటార్‌బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో జయకృష్ణ తలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిద్దరికి వలేటివారిపాలెం 108 వాహనంలో కందుకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స చేస్తున్నారు.

అదృశ్యమైన అనకర్లపూడి వాసి

● కుమారుడి ఫిర్యాదుతో కేసు నమోదు



మర్రిపూడి లక్ష్మీనారాయణ

అనకర్లపూడి(కొండపి): తన తండ్రి కన్పించకుండా పోయాడని కొడుకు ఫిర్యాదు మేరకు కొండపి పోలీసులు కేసు నమోదు చేశారు. అనకర్లపూడి గ్రామానికి చెందిన 45 ఏళ్ల మర్రిపూడి లక్ష్మీనారాయణ కన్పించకుండాపోయాడని ఆయన కొడుకు బ్రహ్మేంద్ర కొండపి పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశాడు. దాదాపు 40 రోజుల క్రితం ఇంటిలో చెప్పకుండా లక్ష్మీనారాయణ వెళ్లాడని, అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్ రెండు రోజులపాటు రింగ్ అయిందని, తర్వాత స్విచాఫ్ వస్తున్నదని, తాము అంతటా వెదికినా ఆచూకీ దొరకనందున పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నానని బ్రహ్మేంద్ర ఫిర్యాదులో పేర్కొన్నాడు. బ్రహ్మేంద్ర ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అంబటి చంద్రశేఖర్ గురువారం తెలిపారు.

Who can approach Insurance Ombudsman?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

BANK PO/ CLERKS EXAM SPECIAL

1. **What is PMVVY? Give details.**
a) Pradhan MantriVayaVandanaYojana (PMVVY)
b) The scheme is open to people aged 60 years and above
c) For monthly pension, the minimum amount to be invested is Rs.1.5 lakhs and the maximum is Rs.7.5 lakhs. LIC has been given mandate to operate the scheme
d) The scheme is exempt from GST
e) All the above

2. **When currency notes of denominations of Rs. 1000 and Rs. 500 (specified bank notes or SBNs), valued at Rs. 15.4 trillion and constituting 86.9 percent of the value of total notes in circulation, were demonetized?**
a) 2015 b) November 8, 2016
c) 2014 d) 2012 e) 2011

3. **MSM releases will also feature salient facts, data and tables that are germane to the topic. What is MSM (in RBI)?**
a) Money Street Memos
b) Mint Street Memos
c) Many Street Memos
d) Most Stressed Memos
e) None of these

4. **Current Account and Saving Account (CASA) deposits are called as what?**
a) High cost deposits b) Costly deposits
c) Low cost deposits d) Fixed deposits
e) None of these

5. **Pradhan Mantri Jan-DhanYojana (PMJDY) accounts can be linked with which of the following?**
a) Aadhar card number and mobile phone number
b) PMSBY or PMJJBY c) APY
d) All the above e) None of these

6. **A significant amount of Specified Bank Notes (SBNs) viz., Rs.500 (old) & Rs. 1000 (old) flowed into which of the following special types of accounts in 2016?**
a) Basic Saving Bank Deposit Account (BSBDA);
b) PMJDY Accounts; Kisan Credit Card (KCC);
c) Dormant or inoperative accounts; co-operative banks' accounts with SCBs;
d) Bullion trader/jewellers' accounts; and loan accounts.
e) All the above

7. **About 85 per cent of the total collections by LIC of India in November 2016 were under which of the following?**
a) The 'single premium' policies, which are paid in lump sum
b) Monthly c) Quarterly
d) Annually e) None of these

8. **The Reserve Bank's Central Board, at its meeting held recently, approved the transfer of surplus to the Government of India amounting to Rs. 306.59 billion for the year ended________ .**
a) June 30, 2017 b) December 2016
c) March 31, 2017 d) April 30, 2017
e) None of these

9. **Which type of General Insurance Policies can be purchased online?**
a) Motor (2-wheeler & Private car)
b) Health/ Personal Accident/
c) Overseas Mediclaim/ Householder/
d) Shopkeeper/ Pravasi Bhartiya Bima Yojana
e) All the above

10. **When a person can renew his general insurance policy?**
a) Only from 30 days before the expiry date of policy till the date of expiry
b) Within one year from the date of expiry
c) Within 2 years from the date of expiry
d) Within 5 years from the date of expiry
e) None of these

11. **Who are entitled to join PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA?**
a) All savings bank account holders in the age 18 to 70 years in participating banks
b) Below 5 years of age
c) Below 10 years of age
d) Below 12 years of age
e) None of these

12. **What is the premium per member under PMSBY?**
a) Rs.12/- per annum per member
b) Rs.100/- c) Rs.150/-
d) Rs.250/- e) None of these

13. **Who is the Master Policy Holder for PMSBY?**
a) LIC b) RBI
c) Participating Bank will be the Master policy holder on behalf of the participating subscribers
d) NABARD e) None of these

14. **What is "Group insurance"?**
a) Insurance for only one person
b) Insurance cover obtained by a group of individuals, either through an employer or otherwise, under a single contract;
c) Insurance for a married couple only
d) Insurance only for unmarried person
e) None of these

15. **What is the method of Appropriation of Premium in PMSBY?**
a) Insurance Premium to Insurance Company: Rs.10/- per annum per member
b) Reimbursement of Expenses to BC/ Micro/Corporate/Agent : Rs.1/- per annum per member
c) Reimbursement of Administrative expenses to participating Bank: Rs.1/- per annum per member
d) All the above e) None of these

16. **Insurance Ombudsmen are appointed by the Governing Body and are empowered to entertain which type of complaints in respect of personal line insurances?**
a) any partial or total repudiation of claims by an insurer
b) Any dispute in regard to premium paid or payable in terms of the policy
c) any dispute on the legal construction of the policies in so far as such disputes relate to claims
d) delay in settlement of claims; and non-issue of any insurance document to customers after receipt of premium
e) All the above

17. **Who can approach Insurance Ombudsman?**
a) Any aggrieved individual who has taken an insurance policy on persona lines
b) if deceased the legal heir(s) under such policy
c) Both (a) and (b) d) Supreme Court
e) None of these

18. **Is there any time limit to approach the insurance ombudsman?**
a) Within one year of the rejection by the insurer of the representation of the complaint or the insurer's final reply to the representation
b) Within 2 years c) Within 4 years
d) Within 5 years e) None of these

19. **When the accident cover for the member shall terminateand nobenefit will be payable, under PMSBY?**
a) On attaining the age of 50 years
b) On attaining age 70 years (age nearest birth day).
c) On attaining the age of 40 years
d) On attaining the age of 30 years
e) None of these

20. **Aninsurance Ombudsman shall be appointed for a term of how many years? Give details?**
a) 3 years
b) Shall be eligible for reappointment provided that no person shall hold office as an Ombudsman after he has attained the age of seventy years.
c) Both (a) and (b)
d) After the age of 75 years
e) None of these

21. **"Health insurance business" means the effecting of contracts for which of the following ?**
a) For sickness benefits
b) Medical, surgical or hospital expense benefits, whether in-patient or out-patient travel cover and
c) Personal accident cover
d) All the above e) None of these

22. **No policy of life insurance shall be called in question on any ground whatsoever after the expiry of how many years from the date of the policy? (i.e., from the date of issuance of the policy or the date of commencement of risk)**
a) three years b) 4 years c) 5 years
d) 6 years e) None of these

23. **A contract of marine insurance is an agreement whereby the insurer undertakes to indemnify the assured, in the manner and to the extent thereby agreed, against which of the following?**
a) Marine losses, that is to say, the losses incidental to marine adventure
b) Air cargo c) Railway transport
d) Road transport e) None of these

24. **State Bank of India (SBI) has informed that it has introduced 'Work from Home Policy' for whom? Give details?**
a) Permanent Officers in the Bank.
b) The facility can be availed occasionally up to 5 days a month or for a longer duration
c) It is subject to approval by the Competent Authority not less than officers in the grade of TEGS-VI i.e. Deputy General Manager/TEGSS-I i.e. Chief General Manager
d) All the above e) None of these

25. **Which bank has launched a facility where by its existing customers can avail personal loansupto Rs.15 lakhs at its ATMs?**
a) ICICI Bank b) Citi Bank
c) American Express d) SBI
e) None of these

26. **The second life insurer in India to go public soonis?**
a) SBI Life b) LIC
c) New India Insurance
d) United India Insurance
e) Oriental Insurance

Praturi Potayya Sarma

ANSWERS

1) e 2) b 3) b 4) c 5) d 6) e 7) a 8) a 9) e 10) a 11) a 12) a 13) c 14) b 15) d 16) e 17) c 18) a 19) b 20) c 21) d 22) a 23) a 24) d 25) a 26) a

ఉద్యోగాలు

బిఎంఆర్‌సిఎల్

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బిఎంఆర్‌సిఎల్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సెక్షన్ ఇంజనీర్ పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 20

కాంట్రాక్ట్ వ్యవధి: మూడేళ్లు

విభాగాలు - ఖాళీలు: టెలికం 2, ట్రాక్షన్ 2, ఎఎఫ్‌సి 2, సిగ్నలింగ్ 1, సివిల్ / ఆర్ఎస్ఎస్ 2, సిస్టం డిజైన్ 2, ఇ & ఎం లిఫ్ట్స్ & ఎస్కలేటర్స్ 3, టివిఎస్ & ఇసిఎస్ 2, డిపో 2

వేతనం: నెలకు రూ.35910 + ఇతర అలవెన్సులు

అర్హత: (డిప్లొమా/ బిఇ/ బిటెక్)(మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ మెకట్రానిక్స్/ ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇండస్ట్రియల్ కంట్రోల్/ టెలి కమ్యూనికేషన్/ అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ డిజిటల్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ నెట్ వర్కింగ్/ పవర్ ఎలక్ట్రానిక్స్/ సివిల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 35 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని దాని హార్డు కాపీని కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26

చిరునామా: General Manager(HR), Bangalore Metro Rail Corporation Limited, III Floor, BMTC Complex, K.H.Road, Shanthinagar, Bangalore 560027

వెబ్‌సైట్: www.kannada.bmrc.co.in

అడ్మిషన్స్

ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం (ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు)- ఉద్యాన **బిఎస్సీ (ఆనర్స్)**లో ప్రవేశానికి ఉద్దేశించిన **హార్టిసెట్ 2017**కు దరఖాస్తులు కోరుతోంది.

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు పంపాల్సిన చిరునామా: ద రిజిస్ట్రార్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్, హైదరాబాద్ - 500030

వెబ్‌సైట్: www.skltshu.ac.in

ఐఐఎఎస్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ (ఐఐఎఎస్)- కింద పేర్కొన్న రీసెర్చ్ విభాగాల్లో **ఫెలోషిప్**లకోసం దరఖాస్తులు కోరుతోంది

రీసెర్చ్ విభాగాలు: సోషల్/ పొలిటికల్ అండ్ ఎకనామిక్ ఫిలాసఫీ/ కంపేరటివ్ ఇండియన్ లిటరేచర్ (యాన్షెంట్/ మెడ్‌లెవల్/మోడ్రన్/ ఫోక్/ ట్రైబల్)/ కంపేరటివ్ స్టడీస్(ఫిలాసఫీ/ రెలిజియన్/ హిస్టరీ-హిస్టరియోగ్రఫీ, ఫిలాసఫీ ఆఫ్ హిస్టరీ)/ ఎడ్యుకేషన్/ కల్చర్/ ఆర్ట్స్ - పర్ఫార్మింగ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్రాబ్లమ్స్ ఆఫ్ లాజిక్ అండ్ మేథమెటిక్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్లాబ్లమ్స్ ఆఫ్ నేచురల్ అండ్ లైఫ్ సైన్సెస్/ స్టడీస్ ఇన్ ఎన్విరాన్‌మెంట్/ ఇండియన్ సివిలైజేషన్ ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ ఏషియన్ నైబర్స్/ ప్రాబ్లమ్స్ ఆఫ్ కాంటెంపరరీ ఇండియా ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ నేషన్ బిల్డింగ్

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30

చిరునామా: Secretary, Indian Institute of Advanced Study, Shimla- 171005

వెబ్‌సైట్: www.iias.ac.in

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్డన్ డి) ఎవరూ కాదు
5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కెటర్
6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
ఎ) హెకాటియస్ బి) అల్ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
ఎ) టాలమి బి) అల్ఇద్రిసి
సి) మెర్కెటర్ డి) హెకాటియస్
9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రాలజి బి) కాల్టోగ్రఫి
సి) ఆల్మజిస్ట్ డి) ఏదీకాదు
10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) డోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. డొలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జార్జ్ అబ్జెలియోటర్
బి) అలెన్‌శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యుయెల్ కాంట్
సి) చాంబర్లీన్ & మౌల్టాన్
డి) రస్సెల్స్
15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) ఇమాన్యుయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్
16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని
17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
ఎ) హైడ్రా బి) క్లెస్టర్
సి) ఆండ్రొమెడా డి) బెటిల్‌గ్లక్స్
18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ప్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. ఒక కాంతి సంవత్సరం =
ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km
21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
ఎ) ఉర్సుమెజర్ బి) గ్రెట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సుమైనర్
22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు
25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హకిన్స్ డి) ఆల్ఫ్‌వెన్
27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ప్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
ఎ) ప్రోటోస్పియర్ బి) కరోనా
సి) క్రోమోస్పియర్ డి) ఏదీకాదు
34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం
35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.
36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కరోనా డి) ఏదీకాదు
37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
ఎ) క్రోమోస్పియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు
38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు
40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

		13) బి	20) సి	27) ఎ	34) ఎ
1) సి	7) ఎ	14) బి	21) డి	28) డి	35) సి
2) బి	8) బి	15) డి	22) ఎ	29) సి	36) సి
3) సి	9) సి	16) ఎ	23) బి	30) ఎ	37) బి
4) ఎ	10) ఎ	17) సి	24) సి	31) బి	38) ఎ
5) బి	11) డి	18) డి	25) బి	32) ఎ	39) సి
6) డి	12) ఎ	19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur-613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్‌ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

సీపీఎస్ గోడపత్రిక ఆవిష్కరణ

త్రిపురాంతకం: మండల సీపీఎస్ ఉద్యోగుల సమావేశం స్థానిక జడ్పి పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ సీపీఎస్ ఉద్యోగ సంఘం సెప్టెంబరు 1న నిర్వహించతలపెట్టిన మిలియన్ మార్చ్, సీపీఎస్ ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. అనంతరం మిలియన్ మార్చ్ గోడ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ త్యాగరాజు, జవహర్ లాల్ నాయక్, సామేల్ జాన్, బాజీ పఠాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెక్‌పవర్ రద్దు

పెద్దారవీడు: పెద్దారవీడు మండలంలోని కంభంపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ వెన్నా రామిరెడ్డి చెక్‌పవర్ రద్దు అయినట్లు గురువారం ఎంపీడీవో బి. శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ నిధులు దుర్వినియోగం అయినవని ఇందుకు కారణంగా జిల్లా పంచాయతీ అధికారుల ఉత్తర్వుల మేరకు చెక్‌పవర్ రద్దు చేసినట్లు తెలిపారు.

ట్రిపుల్ ఐటీలో సీటు

త్రిపురాంతకం: మండలంలోని మేడపి జడ్పీ ఉన్నతపాఠశాలలో పదవతరగతి చదివిన విద్యార్థిని వై.సరిత నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు పొందినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాడు బి.భీమశేఖరరావు తెలిపారు. పదోతరగతిలో సరిత 9.7 జీపీఏ సాధించినట్లు ఆయన తెలిపారు. సీటు సాధించిన సరితను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు

చేతి పంపులవైపు చూడరా?

ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోని బోర్లు

పెద్దారవీడు: మండలంలోని 19 పంచాయతీల్లో గ్రామీణ ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు, ఇంటి అవసరాల నిమిత్తం ప్రభుత్వం చేతి పంపులను ఏర్పాటు చేసింది. చేతి పంపులు పాడై ఏళ్ళు గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. తాగునీటి పథకాల నుంచి సక్రమంగా నీరు రాకపోగా, చేతి పంపులు కూడా పని చేయకపోవడంతో ప్రజలు నీటి కోసం నానా పాట్లు పడుతున్నారు. వివిధ గ్రామాలలో దాదాపు 25 నుంచి 30 గ్రామాలు ఉన్నాయి. వేసవిలో చాలా గ్రామాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉంది. అధికారులు ట్యాంకర్ల ద్వారా రైతుల బోర్ల వద్ద నుంచి నీటిని సరఫరా చేస్తున్నా ప్రజల అవసరాలకు సరిపోవటం లేదు. చేతి పంపులు ఉంటే ఇంటి అవసరాలకు వాడుకొని ట్యాంకర్ల ద్వారా వచ్చే నీటిని తాగుతుంటారు. ప్రస్తుతం గ్రామాలలో చేతి పంపులు పని చేయటం లేదు. పై పంచాయతీలలో దాదాపు 270 చేతి పంపులు పని చేయటం లేదు. చాలా చోట్ల దిష్టి బొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. ఏళ్ల గడుస్తున్నా వాటి మరమ్మతులు చేయటంలో అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చూపుతున్నారు. కొన్ని బోర్లలో స్వల్పంగా నీరు వస్తున్నా మరమ్మతులు చేయకుండా విడిచిపెట్టారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిండిన చెరువులు

- **పెరగనున్న భూగర్భ జలాలు**
- **తాగునీటి సమస్యకు ఊరట**

ఎర్రగొండపాలెం : ఎట్టకేలకు నాలుగేళ్లకు చెరువులు కళకళలాడుతున్నాయి. గత రెండ్రోజులుగా కురిసిన వర్షానికి మండలంలోని రెండు, మూడు చెరువులకు నీరు చేరింది. పూర్తిగా ఒట్టిపోయిన చెరువులకు సైతం నీరు చేరడంతో ఎర్రగొండపాలెం, వై.కొత్తపల్లి రైతులు సంతృప్తి చెందుతున్నారు. అమానిగుడిపాడు, బోయలపల్లి చెరువులకు కొద్దిపాటి నీరు చేరడంతో సాగు, తాగు నీటి బోర్లలో భూగర్భ జలాలు పెరుగుతాయని భావిస్తున్నారు. పశువులకు సైతం తాగు నీరు ఇబ్బందులు తొలగనున్నాయి. ఎర్రగొండపాలెం దశబంధం చెరువులో రెండు నెలలకు సరిపోయే నీరు వాగుల ద్వారా చేరిందని సాగునీటి బోర్లకు ఊట వస్తుందని రైతులు చెప్తున్నారు. మంగళ, బుధవారాల్లో కురిసిన వానలకు చెరువులు, కుంటలో వరద నీరు చేరింది. వరద ఉధృతికి తీగలేరు కాల్వ కట్ట తెగి పైర్లు నీట మునిగాయి.

తీరనున్న తాగునీటి సమస్య

చెరువులు, కుంటలు, చెక్‌డ్యాంలలో వాన నీరు చేరింది. దీంతో భూగర్భ జలాలు పెరగి మండలంలో తాగు నీటి సమస్యలు తీరనున్నాయని ప్రజలు అంటున్నారు. మరోపక్క వానలు కురవాలని రైతులు మొక్కుతున్నారు.


ఎర్రగొండపాలెం చెరువుకు చేరిన వర్షపు నీరు

ఎన్టీఆర్ గృహాలు ప్రారంభించకుంటే రద్దు

పెద్ద దోర్నాల: ఎన్టీఆర్ గృహ కల్పలో భాగంగా మంజూరు ఇళ్లను ఈనెలాఖరు నాటికి ప్రారంభించాలని లేకపోతే అవి రద్దు అవుతాయని గృహ నిర్మాణ శాఖ అధికారి సర్వేశ్వరరావు తెలిపారు. పూర్తయిన ఇళ్లను ఈనెలాఖరు కల్లా ప్రారంభించకుంటే రద్దు చేస్తామని గృహ నిర్మాణ శాఖ అధికారి సర్వేశ్వరరావు తెలిపారు. స్థానిక గృహ నిర్మాణ శాఖ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో 2016-17 సంవత్సరానికి గాను 251, 2017-18 గాను 214, 2018-19 గాను 215 ఎన్టీఆర్ గృహాలు మంజూరు అయినట్లు తెలిపారు. గతంలో మంజూరు ఐఏవై గృహ నిర్మాణాలకు గాను అప్పటి ఇస్తున్న నిధులకన్నా అదనంగా మరో 25 వేలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలో 561 గృహాలు మంజూరు అయ్యాయని వివిధ దశల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇంటి సామగ్రికి, పునాదులు తీసినందుకు, శ్లాబులు వేసినందుకు ప్రతి దశలో నిర్మాణానికి ఎప్పటికప్పుడు బిల్లులు ఇవ్వనున్నట్లు లబ్ధిదారులు గుర్తించి ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని తెలిపారు. 2016-17 సంవత్సరానికి గాను గృహాలు ఈ నెలాఖరు కల్లా ప్రారంభించాలని, 2018-19 సంవత్సరానికి మంజూరైన గృహాలు నిర్మించుకున్నా ఇప్పుడే బిల్లులు చెల్లిస్తామని తెలిపారు. పీఎంఏవై కింద మంజూరైన ఇళ్లకు రూ.2 లక్షల నిధులు ఇవ్వనున్నామన్నారు. 200 చదరపు అడుగులు నుంచి 500 చదరపు అడుగులు మించకుండా ఇల్లు నిర్మించుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్లు కిశోర్ కుమార్, ఆవులయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న హౌసింగ్ ఏఈ సర్వేశ్వరరావు

పత్తిపంటకు సస్యరక్షణ చర్యలు


మాట్లాడుతున్న హౌసింగ్ ఏఈ సర్వేశ్వరరావు

త్రిపురాంతకం: సాగుచేసిన పత్తి పంటకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని డాట్ శాస్త్రవేత్తలు పి.సంధ్యారాణి. జి.రమేష్ తెలిపారు. మండలంలోని జి.ఉమ్మడివరం, శ్రీనగర్ కాలనీ, రామసముద్రం, మిట్టపాలెం గ్రామాలలో రైతులు సాగుచేసిన పత్తిపంటను వారు గురువారం పరిశీలించారు. పంటలో గులాబీ రంగు పురుగును గుర్తించి రైతులకు పలు సూచనలు చేశారు. దీని నివారణకు ఇక ఎకరానికి 6 నుండి 8 వరకు డెల్లా ఫిరమోన్ బుట్టలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉధృతి ఎక్కువైతే ప్రొఫినోఫాస్ ఎకరానికి 400 మిల్లీ లీటర్లు, థయోడికార్బ్ 300 మిల్లీలీటర్లు చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి పంటపై పిచికారీ చేయాలన్నారు. పొలం గట్లపై ఉన్న కలుపు మొక్కలను తొలగించి తగులబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బాలాజీనాయక్, ఎంపీఈవో పాల్గొన్నారు.

ఎంఈవోకు సత్కారం


ఎంఈవోను సత్కరిస్తున్న జిల్లా అధికారులు

పెద్దారవీడు: విద్యతోపాటు పాఠశాలను అభివృద్ధి దిశగా నడిపిస్తున్నందున పెద్దారవీడు మండల విద్యావనరుల శాఖాధికారి సీహెచ్‌పీ వెంకటరెడ్డి ఉత్తమ అవార్డు ఎన్నికైన సందర్భంగా గురువారం ఒంగోలు ఎస్ఎస్ఎస్ భవనంలో జిల్లా అధికారులు దుశ్శాలువ, పూలదండలతో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జి ల్లా విద్యాశాఖాధికారి విజయభాస్కర్, ఉప విద్య శాఖాధికారులు ఐ.సాల్మన్, రాంబాబు, సుబ్బరత్నం, శేషయ్య, విజయలక్ష్మి, కిశోర్‌బాబు, కాంతారావు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కరువు ఇన్‌పుట్ సబ్సిడీ విడుదల

పుల్లలచెరువు : గత సంవత్సవం పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు కరువు ఇన్‌పుట్ సబ్సీడీ విడుదల అయినట్లు ఏవో జవహర్‌లాల్ నాయక్ తెలిపారు.కంది, పత్తి పంటలు సాగు చేసిన 5489 మంది రైతులకు 2939 హెక్టార్లకు 3.31 కోట్లు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు.రైతుల బ్యాంకు అకౌంట్లు, ఆధార్‌కార్డుల తప్పులు సరిచేసేందుకు సమాచారం తీసుకోంటున్నమని తెలిపారు.

నిలిచిన అంగన్‌వాడీ భవన నిర్మాణం

పుల్లలచెరువు: అధికారుల నిర్లక్ష్యం, రాజకీదయ జోక్యంతో మండల కేంద్రంలోని అంగన్‌వాడీ భవన నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. ఎర్రగొండపాలెం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పుల్లలచెరువు ఎస్సీపాలెం అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి నాబార్డు నిధులు రూ.6.50లక్షలు మంజూరు చేసి, టెండర్ ఖరారు చేశారు. బేష్‌మెంట్ వరకు నిర్మాణం జరిగింది. ప్లింత్ బీమ్ నిర్మాణంలో రాజకీయ జోక్యం, స్థల విషయంలో వివాదంతో పనులు నిలచి ఏడాదైయింది. ఇప్పటి వరకు కాంట్రాక్టరు రూ.2లక్షల మేర నిధులు ఖర్చు చేశారు. సర్వే నెం.641-3లో4.5సెంట్లవీస్తీర్ణం కల్గిన స్థలాన్ని రెవెన్యూ అధికారులు అంగన్‌వాడీ భవనానికి కేటాయించారు. గ్రామస్తులు కొందరు ఆ స్థలం తమదని అడ్డుకున్నారు. దీనిపై తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారానికి నోచుకోలేదు.

దివ్యాంగ పిల్లలకు ఉచిత వైద్య సేవలు

ఆర్డీటీ రీజనల్ కోఆర్డినేటర్ రఫిక్

ఎర్రగొండపాలెం : దివ్యాంగులు, మానసిక రోగులకు ఆర్‌డీటీ సహయంతో పూర్తి స్థాయి వైద్య సేవలు అందిస్తామని ఆర్డీటీ శ్రీశైలం కోఆర్డినేటర్ రఫిక్ అన్నారు. వైకల్యం కలిగిన 72 మంది బాలబాలికలకు గురువారం ఎర్రగండపాలెంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎర్రగొండ పాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాల నుంచి మానసికరోగులు పాల్గొన్నారు. వారికి ఫిజియోథెరపీ వైద్య నిపుణులు డాక్టర్ ముత్యాలప్ప పరీక్షించారు. ఎక్కువ శాతం వైకల్యం ఉన్న వారిని అనంతపురం తీసుకెళ్లి చికిత్సను అందిస్తామని చెప్పారు. ప్రత్యేక అవసరాలు కల్గిన బాలబాలికలకు అవసరమైన అన్ని సహాయ కార్యక్రమాలు ఆర్డీటీ నిర్వహిస్తుందన్నారు. ఫిజియోథెరపీ డాక్టరు అంకారావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఎర్ర గొండపాలెం ఏరియాలో ప్రత్యేక అవసరాలు కల్గిన బాలబాలికలకు ఫిజియోథెరపి ద్వారా ఆరోగ్యం మెరుగుపడిందని తెలిపారు.


ఫిజియోథెరపి చేస్తున్న వైద్యులు

అసంపూర్తి గృహాలకు రూ.25 వేలు అదనం

మార్కాపురంవన్‌టౌన్: అసంపూర్తిగా నిలిచిపోయిన పీఆర్‌ఈ ఎన్‌టీఆర్ గృహాలను పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం అదనంగా 25 వేల రూపాయలు ఆర్థిక వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారి చేసిందని గృహ నిర్మాణ సంస్థ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ సీహెచ్.లక్ష్మినారాయణ గురువారం ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం జీవో నెంబరు 64 విడుదల చేసిందని, డివిజన్‌లో 2036 మంది లబ్దిదారులు అ ర్హులైన వారు ఉన్నారని తెలిపారు. బిబియల్ బియల్ కింద 237, యల్‌యల్ ఆర్ కింద 1493, ఐఏవై 2015-16లో 306 మంది ఉన్నారని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు ఉపయోగించుకొని గృహాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు.

జంబ్లింగ్ వర్డ్స్

1. BONB ▸......................
2. YABB ▸......................
3. TOAC ▸......................
4. CHIR ▸......................
5. ICNH ▸......................

జంతర్‌మంతర్

1. ర్లయని ▸......................
2. భఅయం ▸......................
3. దులుస్తు ▸......................
4. రోపక్షం ▸......................
5. యికిరా ▸......................

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ
ముసుగులో లేను
జేబులో ఉన్నా కానీ జాబులో లేను
గీతలో ఉన్నా కానీ గీటులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

సమస్త తప్పిదాలకూ కారణం మనసు. దాన్ని సరిగ్గా ఉంచుకుంటే ఎవ్వరికీ తప్పులు చేయవు.
- గౌతమ బుద్ధుడు

చిట్టిల్స్

'ఐక్యూ'లో ఐన్‌స్టీన్‌ను దాటేశాడు!



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రాహుల్ అనే కుర్రాడి ఐక్యూ (ఇంటెలిజెంట్ కోషంట్) గురించి గూగుల్‌ను ఎక్కువ శాతం అడుగుతున్నారట. బ్రిటన్‌లోని చానెల్ 4 టీవీలో 'చైల్డ్ జీనియస్' కార్యక్రమం ప్రారంభమైంది. తొలి రౌండ్‌లోనే గట్టోడు అనిపించుకున్న రాహుల్ ఓవర్‌నైట్ హీరో అయ్యాడు. ఈ బుడతడు భారత సంతతికి చెందినవాడు కావటం మరో విశేషం.

రాహుల్ కుటుంబం ఉత్తర లండన్‌లోని బార్నెట్ ప్రాంతంలో నివసిస్తోంది. రాహుల్ తండ్రి మనీష్ ఐటి కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తల్లి కోమల్ ఫార్మసిస్ట్. రాహుల్ వయసు పన్నెండేళ్లు. బ్రిటన్‌లోని 4 చానల్‌లో ఓ వారం పాటు జరిగిన 'చైల్డ్ జీనియస్' కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటున్నాడు. ఈ పోటీ కోసం సదరు కార్యక్రమ నిర్వాహకులు 8-12 ఏళ్లలోపు వయసున్న 20 మందిని ఎంపిక చేశారు. వారే పోటీలో పాల్గొంటారు. తొలి రౌండ్‌లోనే రాహుల్ కత్తిలాంటి కుర్రాడనిపించుకున్నాడు. స్పెల్లింగ్ టెస్ట్‌లో పూర్తి మార్కులు పొందాడు. జ్ఞాపకశక్తి పరీక్షలో 15 ప్రశ్నలకు గానూ 14 ప్రశ్నలకు సరైన సమాధానాలిచ్చాడు. అతని ఐక్యూ లెవల్‌ను 162గా నిర్ధారించారు. ఇది ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ ఐక్యూ లెవల్ కంటే ఎక్కువ కావటంతో రాహుల్ మోస్ట్ పాపులరయ్యాడు. ఇక తదుపరి పరీక్షల తర్వాత ఈ వీకెండ్‌లో విజేతను ప్రకటిస్తారు.



4 చానల్ 'చైల్డ్ జీనియస్' కార్యక్రమానికి హాజరైన చిన్నారులు

లాటిన్ భాషపై ప్రేమ..

"మ్యాథ్స్, జీకే అంటే ఇష్టం. నా ఫేవరేట్ భాష లాటిన్. నాకు తెలిసి నేను మేధావి అనుకుంటా. ఏ విషయాన్నైనా సులువుగా గుర్తుంచుకుంటాను. ఎప్పుడూ అందరికంటే ది బెస్ట్ ఉండాలి.. అనుకునే మెంటాలిటీ నాది" అంటూ రాహుల్ చెప్పుకొచ్చాడు. ఏదైనా రివైజ్ చేసుకోలేకపోతే రాహుల్ బాధపడిపోతాడట. ఆటలాడుకునే ఆడుకునే ఎక్స్ బాక్స్ తన దగ్గర ఉంటే తెగ హ్యాపీగా ఫీలవుతాడట ఈ బాల మేధావి.

మా వాడే విజేత

రాహుల్ జ్ఞాపకశక్తి భేష్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. అన్నట్లు విశేషమేంటంటే రాహుల్ శిక్షణ తీసుకుంది స్వయాన తన తండ్రి దగ్గరే. మొత్తానికి రాహుల్ తలితండ్రులు మాత్రం ఈ పోటీలో తమ కొడుకు విజేతగా నిలుస్తాడని నమ్మకంగా చెబుతున్నారు. ఈ వారాంతంలో జరిగే ఫైనల్‌లో రాహుల్ విజేత కావాలని మనమూ కోరుకుందాం!


టంగ్ ట్విస్టర్స్

1. Who ever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan
5. A black bloke's back brake-block broke.


ఔనా!

ఎక్కువ ఐక్యూ (ఇంటెలిజెంట్) ఉన్న వాళ్లకు బ్రెయిన్ యాక్టివిటీ కూడా ఎక్కువే! ఆ కారణంగా వీళ్ల డిప్రెషన్‌కు గురైతే ఆ ప్రభావం మిగతా వాళ్లకంటే వీళ్లపై 3 రెట్లు ఎక్కువగా ఉంటుంది.

బొమ్మ గీయండి



రంగు లు నింపండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : రోహిత్ కళ్లు మూసుకుని రాస్తున్నావేంటి?
రోహిత్ : పరీక్షల్లో చూసి రాయకూడదని మా అమ్మ చెప్పింది టీచర్.
టీచర్ : !!!

చుక్కలు కలపండి



దారి కనుక్కోండి



జత పరచండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. NOBB 2. BABY 3. COAT 4. RICH 5. CHIN జంతర్‌మంతర్ : 1. నిర్లయం 2. అభయం 3. దుస్తులు 4. పరోక్షం 5. కిరాయి చెప్పగలరా? : విజేత

ఊపందుకున్న ఖరీఫ్ సాగు

(ఆంధ్రజ్యోతి-ఒంగోలు)

సాధారణంగా జిల్లాలో జూన్ నుంచి ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుంది. జూన్, జూలై వరకు సజ్జ, నువ్వు, పెసర, పశుగ్రాస పంటలు, జూలై, ఆగస్టులలో కంది, పత్తి విస్తారంగా సాగు చేస్తారు. ఇక ఆగస్టు ఆఖరు నుంచి వరి, మిర్చి, మినుము, ఆముదం వంటివి వేస్తారు. అలాంటిది ఈ ఏడాది తొలకరి పైర్లకు వాతావరణం అనుకూలించలేదు. జూన్‌లో ఒక మోస్తరు జల్లులు పడినా, జూలైలో సరైన వర్షం కురియలేదు. దీంతో తొలకరి సాగు ఆశించిన మేర జరగకపోవడమే కాక ఖరీఫ్ ప్రధాన పంటలు సాగు కూడా మందగించింది. ఆగస్టు తొలి వారంలోనూ వర్షాభావ పరిస్థితులే కనిపించాయి. ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 2.43 లక్షల హెక్టార్ల కాగా ఆగస్టు తొలివారం నాటికి కూడా కేవలం 45,283 హెక్టార్లు(19శాతం) లోనే సాగు కావడం అందుకు నిదర్శనం. ఆ సమయంలో ఖరీఫ్‌లో వర్షాభావం తప్పదన్న భావన రైతాంగంలో వ్యక్తమైంది.

ఈపరిస్థితుల్లో పది రోజులుగా కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ సీజన్‌పై తిరిగి రైతులలో ఆశలు రేకెత్తించాయి. పలు మండలాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. జూలైలో బాగా తక్కువ వర్షం పడిన మండలాల్లో సైతం ఈ పది రోజులు కురిసిన వర్షాలతో పంటల సాగుకు రైతాంగం ఉపక్రమించింది. ఈ సీజన్‌లో ఇప్పటి వరకు కురియాల్సిన వర్షం కన్నా ప్రస్తుతం జిల్లా సగటు వర్షపాతం పది శాతం అధికంగా కనిపిస్తున్నది. జూన్ ఆరంభం నుంచి ఇప్పటి వరకు సగటున జిల్లాలో సుమారు 202.60 మి.మీ. వర్షపాతం నమోదు కావాలి. ఆలాంటిది 224.0 మి.మీ. నమోదు అయింది. సాధారణం కన్నా 21 మండలాల్లో అధిక వర్షపాతం నమోదు కాగా 29 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు అయింది. యర్రగొండపాలెంలో ఈ సమయానికి 191.5 మి.మీ. వర్షపాతం కురియాల్సి ఉండగా 355.6 మి.మీ. నమోదు అయింది. అలా ఆ మండలంలో 85శాతం పైగా అధిక వర్షపాతం నమోదు కాగా చీమకుర్తి, పీసీ పల్లి, టంగుటూరు, పుల్లలచెరువు, ఉలవపాడు, యద్దనపూడి, అద్దంకి, జే. పంగులూరు, కనిగిరి, కందుకూరు, త్రిపురాంతకం తదితర మండలాల్లో సాధారణం కన్నా 35 నుంచి 70శాతం మేర అధిక వర్షపాతం నమోదైంది. అలాగే ఆర్థవీడు, కొమరోలు, పెద్దారవీడు, కారంచేడు, దోర్నాల, తర్లుపాడు వంటి మండలాల్లో మినహా ఇతర మండలాల్లో సాధారణం అంతకన్నా ఎక్కువ వర్షపాతం నమోదైంది.

తాజాగా కురిసిన వర్షాలతో రైతాంగం పంటల సాగు విస్తారంగా చేపట్టింది. వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. జిల్లాలో ఈ పది, పదిహేను రోజుల్లోనే సుమారు 52వేల హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 2.36 లక్షల హెక్టార్లు కాగా జూలై 14 వరకు కేవలం 18202 హెక్టార్లు(7శాతం) మాత్రమే సాగు కాగా ఆగస్టు రెండు నాటికి పక్షం రోజులలో 45వేల హెక్టార్లలో సాగయ్యాయి. అలా ఆ 27వేల హెక్టార్లలో సాగు కాగా ఆగస్టు 2నుంచి ఈనెల 17వతేదీ వరకు ఇంచుమించు మరో 52వేల హెక్టార్లలో పంటలను సాగు చేశారు. అలా ఈసీజన్‌లో ఇప్పటి వరకు పంటలు సాగైన విస్తీర్ణం 96,981 హెక్టార్లకు పెరిగింది. ఈ పక్షంలో 52వేల హెక్టార్లలో పంటల సాగు కాగా అందులో అత్యధికంగా ఒక్క కంది పంటే ఇంచుమించు 30వేల హెక్టార్లలో పెరగ్గా సుమారు 8వేల హెక్టార్లలో పత్తి, మరో ఆరువేల హెక్టార్లలో సజ్జ సాగు పెరిగింది.

ఈసీజన్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 96,981 హెక్టార్లలో ఆయా పంటల సాగు కాగా అందు లో ఒక్క కంది పంటే అందులో 40 శాతంగా ఉంది. సుమారు 44వేల హెక్టార్లలో కంది పంట సాగు కాగా 17,533 హెక్టార్లలో పత్తి, 13,165 హెక్టార్లలో సజ్జ, 4745 హెక్టార్లలో నువ్వు, 2521 హెక్టార్లలో పెసర, 2041 హెక్టార్లలో వేరుశనగ, మరో 3వేలకు పైగా హెక్టార్లలో పశుగ్రాస, 2700 హెక్టార్లలో కూరగాయాలు సాగు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితితో రానున్న వారం, పది రోజుల్లో పంటల సాగు మరింతగా పెరిగే అవకాశం ఉందని వ్యవసాయశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తం మీద జిల్లాలో పది రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలు ఖరీఫ్ సాగుకు జీవం పోశాయనే చెప్పాలి.

బోరు బావుల మూసివేత

ఆంధ్రజ్యోతి కథనానికి స్పందించిన అధికారులు

కనిగిరి : చిన్నారుల ప్రాణాలు హరిస్తున్న బోరు బావులపై అధికార యంత్రాంగం కదిలింది. జిల్లాలో ప్రధానంగా పశ్చిమ ప్రాంతంలో తవ్వి విచ్చలవిడిగా వదిలేసిన బోరు బావులపై ఆంధ్రజ్యోతి జిల్లా ఎడిషన్‌లో ప్రచురించిన కథనానికి యంత్రాంగం స్పందించింది. మండల, గ్రామ స్థాయిలో తవ్వి వదిలేసిన బోరు బావుల మూసివేతకు రంగంలోకి దిగారు. కనిగిరి ప్రాంతంలో తవ్వి వదిలేసిన బోరు బావులు 10వేలు పైనే ఉంటాయని అంచనా. జిల్లాలోని కనిగిరి, గిద్దలూరు, మార్కాపురం,కంభం, యర్రగొండపాలెం,పుల్లల చెరువు తదితర ప్రాంతాల్లో బత్తాయి, నిమ్మతోటలు అధికంగా ఉండటంతో బోర్ల తవ్వకం ఎక్కువగా ఉంది. వినియోగంలో లేని బోరు బావులను మూసి వేయాలని కందుకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి మండల తహశీల్దార్లను ఆదేశించారు. దీంతో రెవెన్యూ అధికారులు గ్రామాలకు కదలి వదిలేసిన బోరు బావుల మూసివేత చర్యలు తీసుకున్నారు. కనిగిరి మండలంలోని పొనుగోడు, సిద్దారెడ్డిపల్లి, బొమ్మిరెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో మండల తహశీల్దార్ కె. కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో వీఆర్వోలు, గ్రామ సహాయకులు బోరు బావులు మూసి వేస్తున్నారు.



పొనుగోడులో బోరు బావులను మూసి వేస్తున్న రెవెన్యూ అధికారులు

గ్రామాల్లో నీరు రాక వదిలేసిన బోరు బావులను వెంటనే వీఆర్వోలు గుర్తించి మూసివేతకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ భూముల్లో బోర్లు వేసేవారు విధిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని వెల్లడించారు.

వచ్చేనెలలో జిల్లాకు ముఖ్యమంత్రి

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం రావడంతో వారు అప్రమత్తం అయ్యారు. ఆ ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ పనులపై ఇప్పటికే దృష్టిసారించారు. మరోవైపు ఆయా పథకాలను పరిశీలించి అక్కడ తీసుకోవాల్సిన చర్యలను పరిశీలించేందుకు కలెక్టర్ వినయ్‌చంద్ శుక్రవారం ఆ రెండింటిని సందర్శించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి ప్రాధాన్యత జాబితా ప్రకటించిన 28 ప్రాజెక్టులలో మన జిల్లాలోని గుండ్లకమ్మ, కొరిశపాడు ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. గుండ్లకమ్మ ప్రాజెక్టును 2003లో ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయగా అనంతరం అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పనులు చేపట్టారు. అలా 2004లో గుండ్లకమ్మ పనులు ప్రారంభం కాగా కొన్ని పనలు మిగిలి ఉండగానే 2008 నవంబరు 24న ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. అప్పట్లో ప్రా జెక్టు పూర్తి కాక ఆయకట్టుకు నీరందించే అవకాశం లేకపోయినా 2009 ఎన్నికల నేపథ్యంలో ప్రాజెక్టును ప్రారంభించారు. అయితే అనంతరం ఐదేళ్ల కాలంలోనే ఆ ప్రాజెక్టుకు సంబంధించిన పెండింగ్ పనులు పూర్తికాగా ప్రాజెక్టు లక్ష్యానికి అనుగుణంగా వినియోగంలోకి రాలేదు. తిరిగి టీడీపీ ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుండ్లకమ్మను సందర్శించారు. తక్షణం పెండింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ క్రమంలో కొన్ని పనులు పూర్తికాగా గత రెండేళ్ల నుంచి ప్రాజెక్టు నుంచి ఆయకట్టుకు నీరు ఇచ్చేందుకు ఎప్పటికప్పుడు సన్నాహాలు చేస్తూనే ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా పలుమార్లు తేదీలను కూడా ఇచ్చారు. అయితే వరుసగా రెండేళ్ల పాటు వర్షాలు లేక, కృష్ణా నది నుంచి సాగర్ కాలువలకు నీరు రాక గుండ్లకమ్మలోకి జలం రాలేదు. దీంతో ముఖ్యమంత్రి కార్యక్రమం వాయిదా పడుతూ వచ్చింది. అయితే ఈ సీజన్‌లో ఎట్టి పరిస్థితులలో గుండ్లకమ్మ, అలాగే కొర్శిపాడు ఎత్తిపోతల పథకాలను ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. అందుకు జిల్లా యంత్రాంగం సన్నాహాలు చేస్తూ పెండింగ్ పనులపై దృష్టి పెట్టింది. గుండ్లకమ్మకు సంబంధించి కాలువల పనులు కొన్ని పెండింగ్‌లో ఉన్నాయి. దుద్దుకూరు వద్దకాలువల భూసేకరణ ప్రక్రియ ఆగిపోయింది. రైతులు కోర్టుకు వెళ్లడంవల్ల 37 ఎకరాల భూ సేకరణ నిలిచిపోగా దీనివల్ల దాదాపు 10 వేల ఎకరాలకు నీరు అందే అవకాశం లేకుండా పోయింది. ఈ సమస్య పరిష్కారంలో ఇటీవల అధికారులు కొంతమేరకు విజయం సాధించారు. మరికొంత చేయాలిల్సి ఉంది. అలాగే రూ. 177 కోట్లతో 2008లో చేపట్టిన కొరిశపాడు ఎత్తిపోతల పథకం పనులు చాలా వరకు పూర్తియ్యాయి. అక్కడ కూడా కొంత భూసేకరణ , మరికొంత పునరావాస పనులు పెండింగ్‌లో ఉండగా జేసీ నాగలక్ష్మి తరచూ దృష్టి పెట్టి కొలిక్కితెస్తున్నారు. ప్రభుత్వం ప్రాధాన్యత జాబితాలో చేర్చడంతో పనులు జరుగుతూ వస్తున్నాయి. ఈ క్రమంలో ఆ రెండు ప్రాజెక్టులను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో వస్తారని అందుకు సిద్ధంగా ఉండాలని ఉన్నతాధికారుల నుంచి జిల్లా యంత్రాంగానికిసమాచారం అందింది. దీంతో అధికారులు అప్రమత్తం ఆయ్యారు. వచ్చేనెలలో సీఎం వచ్చేందుకు అవకాశం ఉన్నట్లుగా తెలుస్తుండడంతో తక్షణ చర్యలపై కలెక్టర్ వినయ్ చంద్ దృష్టిపెట్టారు.

శుక్రవారం ఆయన సంబంధిత అధికారులతో గుండ్లకమ్మ ,కొరిశపాడు ఎత్తిపోతల పథకాలను పరిశీలన చేయనున్నారు. అనంతరం తక్షణ చర్యలపై నిర్ణయాలను తీసుకొని సీఎం ఎప్పుడు వచ్చినా వాటిని ప్రారంభించేందుకు వీలుగా ఏర్పాట్లు చేసే యోచనలో ఉన్నారు. అయితే ఈ ఏడాది కూడా సరైన వర్షాలు లేక గుండ్లకమ్మలోకినీరు చేరక పోవడం ప్రతికూలంగా కనిపిస్తున్నది. ఆ కారణంగా ప్రాజెక్టు ప్రారంభం కొంత ఆలశ్యం ఆయ్యే అవకాశం కూడా లేకపోలేదు.

తండ్రిని చంపిన తనయుడి అరెస్ట్



హత్య వివరాలు వెల్లడిస్తున్న కందుకూరు డీఎస్పీ కె. ప్రకాశరావు, సీఐ నరసింగరావు. నిందితుడు మోహనరావు

కందుకూరు : లింగసముద్రం మండలం ముత్తంవారిపాలెం గ్రామంలో రోకలి బండతో కొట్టి తండ్రిని హత్య చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. ముత్తంవారిపాలెం బీసీ కాలనీకి చెందిన మల్లె సుధాకర్ ఈనెల 6న ఆయన కుమారుడు మల్లె మోహనరావు కొట్టడంతో బలమైన గాయాలై హాస్పటల్‌కి తీసుకెళ్లేలోగా మృతిచెందిన విషయం తెలిసిందే. తండ్రి మృతికి కారకుడైన మోహనరావుపై హత్య కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కందుకూరు డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ కె. ప్రకాశరావు, సీఐ కె. నరసింగరావు హత్య జరిగిన తీరుని వివరించారు. మృతుడు సుధాకర్, ఆయన కుమారుడైన మోహనరావులిద్దరూ బేల్దారి పని జీవనాధారంగా జీవిస్తూ ఒకే ఇంట్లో నివాసం ఉండేవారు. అయితే కొడుకుకి వివాహమైనప్పటి నుంచి ఇద్దరి మధ్య తరచూ వివాదాలు జరుగుతుండేవని చెప్పారు. మోహనరావు గుడ్లూరులో నవ్య అనే యువతిని పెళ్లి చేసుకోగా ఆపెళ్లికి అయిష్టంగా ఒప్పుకున్న తండ్రి సుధాకర్ అప్పటి నుంచి కోడలిని తిడుతుండటంతో ఆమె అలిగి పుట్టింటికి వెళ్తుండటం, తిరిగి పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడుకుని తీసుకొచ్చుకోవటం జరుగుతుండేదని వివరించారు. ఈ క్రమంలో తండ్రిపై మోహనరావు అసంతృప్తి పెంచుకోగా ఇద్దరికి మద్యం అలవాటు కూడా ఉండటంతో వారిద్దరు కూడా అప్పుడప్పుడు గొడవపడేవారని చెప్పారు. ఈ క్రమంలో ఈనెల 6న నిందితుడు మోహనరావు మద్యం సేవించి ఇంట్లో ఉన్న సమయానికి తండ్రి సుధాకర్ కూడా మద్యం సేవించి వచ్చి ఆయన భార్యతో గొడవపడ్డాడు. తండ్రి మీద మనసులో కోపం పెంచుకుని ఉన్న కుమారుడికి ఆయన తన తల్లితో గొడవ పడుతుండటంతో వెళ్లి అడ్డగించి వాదనకు దిగాడు. దీంతో మృతుడు సుధాకర్ కూడా కొడుకుతో ఎదురువాదనకు దిగటంతో మాటా మాటా పెరిగింది. అప్పటికే ఇద్దరూ మద్యం మత్తులో ఉండటంతో పక్కనే ఉన్న రోకలి బండ తీసుకుని తలపై కొట్టడంతో బలమైన గాయమైన తండ్రి సుధాకర్ కుప్పకూలిపోయాడు. దీంతో చుట్టుపక్కల వారు, మృతుడి భార్య హడావుడిగా కావలి ప్రభుత్వ హాస్పటల్‌కి తీసుకెళ్లారు. అప్పటికే ఆయన మృతిచెందినట్లు డాక్టర్లు నిర్దారించారు. మృతుడి అన్న మల్లె ముసలయ్య ఫిర్యాదు మేరకు మోహనరావుపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు.

మినీ లోకం



నువ్వే నిలువెత్తు బంగారానివి డియర్...
నీకు బంగారంతో పనేంటి...!

వచ్చే ఏడాది చివరికి వెలిగొండ తొలి దశ పూర్తి

- నిర్వాసితులకు అన్ని విధాలా న్యాయం
- కలెక్టర్ వినయ్‌చంద్ వెల్లడి
- కంభం, బేస్తవారపేట మండలాల్లో పర్యటన
- కంభం చెరువు సందర్శన



కంభం చెరువును పరిశీలిస్తున్న కలెక్టర్ వినయ్‌చంద్

కంభం : వెలిగొండ తొలి దశ పనులను వచ్చే ఏడాదికి పూర్తి చేయాలన్న సంకల్పంతో ఉన్నట్లు కలెక్టర్ వాడరేవు వినయ్‌చంద్ తెలిపారు. కనీసం ఒక టన్నెల్ నిర్మాణం అయినా పూర్తి చేసి సాగు నీరు అందిస్తామని చెప్పారు. ఇప్పటికే కొల్లవాగు వద్ద హెడ్ రెగ్యులేటరీ నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ప్రాజెక్టు నిర్వాసితులకు అన్ని విధాలా న్యాయం చేస్తామని చెప్పారు. వారి కోరినట్లు ఆర్‌ఆర్ ప్యాకేజీ, ఇతరత్రా పలు అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు. దీనిపై త్వరలోనే ఒక నిర్ణయం వస్తుందన్నారు. గురువారం కలెక్టర్ గిద్దలూరు నియోజకవర్గంలోని కంభం, బేస్తవారపేట మండలాల్లో పర్యటించారు. నీరు-ప్రగతి కార్యక్రమంలో చేపట్టిన చెక్ డ్యాంలు, పూడికతీత పనులు, నీటి కుంటలతోపాటు మల్బరీ తోటలను పరిశీలించారు. కంభం చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా విలేఖరులతో మాట్లాడారు. సాగు నీటి ప్రాజెక్టులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని చెప్పారు. అందులో భాగంగా వెలిగొండ పనులను వేగవంతం చేసిందన్నారు. ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించి నేటికీ వినియోగంలోకి రాని గుండ్లకమ్మ ప్రాజెక్టు నుంచి వచ్చే నెలలో సాగు నీటి విడుదలకు సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రాజెక్టులో పరిమాణం మేర నీరు వస్తే ముఖ్యమంత్రి చేతుల మీదుగా నీటి విడుదల చేయిస్తామన్నారు.

జిల్లాలో ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో 27వేల హెక్టార్లలో సూక్ష్మసేద్యం అమలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. అందులో ఇప్పటికే 11వేల హెక్టార్లు ఈ విధానంలో సాగులోకి తెచ్చామన్నారు. జిల్లాలో రెండేళ్లుగా నెలకొన్న వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలమట్టం పూర్తిగా పడిపోయిందన్నారు. తీవ్ర దుర్భిక్ష పరిస్థితుల నేపథ్యంలో ప్రతి వర్షపు నీటి బొట్టునూ ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భూగర్భ జల మట్టం రానురాను పడిపోతున్నందున రైతులు తమ పొలాల్లో సేద్యపు నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ ప్రాంతంలో ఇప్పటికే రైతులు పత్తి సాగు చేశారని వారు వ్యవసాయాధికారుల సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. జిల్లాలో నీరు-ప్రగతి కింద 250 చెక్ డ్యాంలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. అందులో రెండు చెక్ డ్యాంలను తాను పరిశీలించానన్నారు. వీటితోపాటు చంద్రన్న బాట కింద సీసీ రోడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయన్నారు. కరువును దృష్టిలో ఉంచుకొని పశ్చిమ ప్రాంతంలో ఉన్న 25 లక్షలకు పైగా పశువులకు గ్రాసం కొరత లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలలో పశువులకు 5 వేల నీటి తొట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అంతకు ముందు ఆయన కంభం చెరువును సందర్శించారు. దీని చరిత్ర, ఆయకట్టు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయకట్టు రైతులు, స్థానికులు, ప్రజాప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి రామన్నకతువ నిర్మాణం వలన కంభం చెరువుకు నీటి లభ్యత ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్య లేకుండా చూస్తామన్నారు. అనంతరం ఆయన బేస్తవారపేట మండలంలో పర్యటించారు.

దేవాదాయ శాఖ ఏసీపై కలెక్టర్ సీరియస్

- ఆయనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు
- తక్షణం ఇక్కడి నుంచి పంపాలని విజ్ఞప్తి

ఒంగోలు, ఆంధ్రజ్యోతి : దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి తీరుపై కలెక్టర్ వి. వినయ్‌చంద్ తీవ్ర అసంతృప్తి, ఆగ్రహంతో ఉన్నారు. శ్రీనివాసులరెడ్డిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన కలెక్టర్ తక్షణం ఆయన్ను ఇక్కడ విధుల నుంచి తొలగించాలని కూడా కోరినట్లు తెలిసింది. అందిన సమాచారం మేరకు వినయ్‌చంద్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం దేవాదాయ శాఖతో సంబంధం ఉండే సమావేశాలు మూడు నిర్వహించగా మూడింటికీ శ్రీనివాసరెడ్డి హాజరు కాలేదు. తాజాగా బుధవారం రాత్రి పర్యాటక రంగంపై కలెక్టర్ సమావేశం నిర్వహించగా దానికీ డుమ్మా కొట్టారు. అప్పటికే ఏసీ పని తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న కలెక్టర్ తాజాగా ఆయన వ్యవహార శైలిపై మరింత సీరియస్ అయ్యారు. వెంటనే ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్ సింగ్‌కు ఆ సమావేశం నుంచే కలెక్టర్ ఫోన్ చేశారు. ఏసీ శ్రీనివాసరెడ్డి పనితీరు ఏమాత్రం బాగోలేదని వివరించి తక్షణం ఇక్కడి నుంచి తొలగించాలని కోరారు.

దేవాదాయశాఖ కమిషనర్ అనురాధ ప్రస్తుతం విదేశీ పర్యటనలో ఉన్నారు. రెండు, మూడు రోజులలో ఆమె వచ్చే అవకాశం ఉంది. ఆ వెంటనే ఏసీ శ్రీనివాసరెడ్డిని ఇక్కడ నుంచి తొలగించి వేయవచ్చని సమాచారం. ఇదిలా ఉండగా ఏసీ తీరుపై గుంటూరులోని ఆశాఖ డిప్యూటీ కమిషనర్ ఎం.వి. సురేష్‌బాబుతో కూడా కలెక్టర్ వినయ్‌చంద్ మాట్లాడారు. కమిషనర్ వచ్చి ఏసీని ఇక్కడ నుంచి మార్పు చేసేంత వరకు కూడా ఆగవద్దని, తక్షణం ఆయన్ను సెలవులో పంపించాలని డీసీకి సూచించినట్లు సమాచారం.

నిరాడంబరంగా కొండపి ఎమ్మెల్యే స్వామి వివాహం



వధూవరులు ఎమ్మెల్యే స్వామి, రాజేశ్వరి

కొండపి : కొండపి శాసనసభ్యుడు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి వివాహం గురువారం వేకువజామున 3 గంటలకు తిరుమలలోని శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో నిరాడంబరంగా జరిగింది. వేద మంత్రాల నడుమ ఉలవపాడు మండలం చాగొల్లు గ్రామానికి చెందిన లేళ్ల రాజేశ్వరిని ఆయన వివాహం చేసుకున్నారు. రాజేశ్వరి ప్రస్తుతం సింగరాయకొండ జూనియర్ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. వధూవరుల కుటుంబ సభ్యులు, కొద్దిమంది బంధువులు మాత్రమే ఈ వేడుకకు హాజరయ్యారు. సమాచారం తెలుసుకున్న జిల్లాలోని పలువురు ప్రముఖులు, టీడీపీ నాయకులు స్వామికి మెసేజ్‌లు, వాట్సప్‌ల ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. వధూవరుల పరిచయ కార్యక్రమం త్వరలో ఒంగోలులో జరిగే అవకాశం ఉంది.

పోరాడి గెలిచిన కడప

గుంటూరుపై రెండు వికెట్ల తేడాతో విజయం

ఒంగోలు కార్పొరేషన్ : ఒంగోలు శర్మ కళాశాల క్రీడా మైదానం వేదికగా జరుగుతున్న అంతర్ జిల్లాల అండర్-16 క్రికెట్ మూడు రోజుల మ్యాచ్‌లో కడప జిల్లా జట్టు విజయం సాధించింది. తొలి ఇన్నింగ్స్‌లో తడబడినప్పటికీ రెండో ఇన్నింగ్స్‌లో బౌలర్లు విజృంభించడంతో గుంటూరుపై రెండు వికెట్ల తేడాతో గెలుపొందింది. తొలి ఇన్నింగ్స్‌లో మొదట బ్యాటింగ్ చేసిన గుంటూరు జట్టు 68.1 ఓవర్లలో 172 పరుగులకు ఆలౌట్ కాగా, అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కడప జట్టు 136 పరుగులకే కుప్పకూలింది. దీంతో గుంటూరు జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో 36 పరుగుల ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లో కడప బౌలర్ల ధాటికి గుంటూరు జట్టు బ్యాట్స్‌మెన్ ఒకరి వెంట ఒకరు పెవిలియన్‌కు క్యూ కట్టారు. దీంతో ఆజట్టు 34.4 ఓవర్లలో 107 పరుగులకు మాత్రమే పరిమితమైంది. 143 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కడప జట్టు 53.4 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయిన 144 పరుగులు చేసి విజయం సాధించింది. కడప బ్యాట్స్‌మెన్‌లు ఎస్‌ఎండీ అబ్బాస్ 33, ఎస్. ఆసిఫ్ హుస్సేన్ 22, ఎన్. హరిప్రసాద్ 35 పరుగులతో రాణించారు. గుంటూరు బౌలర్‌లలో పి. అక్షయ్ 30 పరుగులకు 2, జి. కార్తీక్ రెడ్డి 37 పరుగులకు మూడు వికెట్లు తీశారు. ఈ విజయంతో కడప జట్టుకు 6 పాయింట్‌లు దక్కాయి.



విజయం సాధించిన కడప జట్టు

జూనియర్ కళాశాలల్లో పారా మెడికల్ కోర్సుల పునరుద్ధరణ

ఒంగోలు విద్య : రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గతంలో రద్దు చేసిన పారా మెడికల్ కోర్సులను పునరుద్ధరిస్తూ విద్యాశాఖ కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రభుత్వ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. సురేష్, వై. జాన్‌బాబు, టి. వాసుబాబులు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 2015-16 వరకు కొనసాగిన ఈ కోర్సులను ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో ఆ పోస్టుల్లో పనిచేస్తున్న 130 మంది కాంట్రాక్టు అధ్యాపకుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. తాజాగా ఈ కోర్సులను పునరుద్ధరించడంతో గతంలో పనిచేసిన 130 మంది కాంట్రాక్టు అధ్యాపకుల సేవలు కొనసాగుతాయని సురేష్ తెలిపారు.

ఒంగోలు నుంచి విజయవాడ వైపు..

రైలు నెం.	రైలు పేరు	నుంచి-వరకు	సమయం
12709	సింహపురి	గూడూరు-సికింద్రాబాద్	20:40
17487	తిరుమల	తిరుపతి-విశాఖపట్నం	00:53
22802		చెన్నై - విశాఖపట్నం (ఆదివారం)	01:28
12829		చెన్నై - భువనేశ్వర్ (శనివారం)	01:28
12852		చెన్నై -బిలాస్ పూర్ (మంగళ)	01:28
22870		చెన్నై-విశాఖపట్నం (బుధవారం)	01:28
12664	తిరుచ్చి	తిరుచునాపల్లి-హౌరా (బుధ,శని)	03:10
12666		కన్యాకుమారి-హౌరా (ఆది)	03:10
15929		చెన్నై - ఎగ్మోర్-గౌహతి (శుక్ర)	03:10
12897		పాండిచ్చేరి-భువనేశ్వర్ (గురు)	03:10
22646	అహల్య నగరి	త్రివేంద్రం-ఇండోర్ (ఆది)	03:30
22648	కోర్బా	త్రివేంద్రం-కోర్బా (మంగళ, శుక్ర)	03:30
12522		ఎర్నాకులం- బరోని (శని)	03:30
12512	రప్తీసాగర్	త్రివేంద్రం-ఘోరక్‌పూర్(సోమ,బుధ,గురు)	03:30
12840	మెయిల్	చెన్నై - హౌరా	03:45
13352	బొకోరో	అలప్పీ-ధనబాద్-టాటా	04:27
17229	శబరి	కొచ్చివేలి-హైదరాబాదు	04:40
12864	యశ్వంత్‌పూర్	యశ్వంతపూర్-హౌరా	06:53
12611	గరీబ్ రథ్	చెన్నై-నిజాముద్దీన్(శని)	09:50
17405	కృష్ణా	తిరుపతి-అదిలాబాద్	09:58
16031	అండమాన్	చెన్నై-జమ్ముతావి(బుధు,గురు,ఆది)	10:26
16093	లక్నో	చెన్నై-లక్నో (మంగళ, శని)	10:26
12515	గౌహతి	త్రివేంద్రం-గౌహతి	10:50
12509		బెంగుళూరు-గౌహతి(గురు,శుక్రు,శని)	10:50
16309		యర్నాకులం-పాట్నా(మంగళ,బుధ)	10:50
12077	జనశతాబ్ది	చెన్నై-విజయవాడ (మంగళ మినహా)	11:45
12643		త్రివేంద్రం-నిజాముద్దీన్(బుధ)	11:36
12645	మిలీనియం	యర్నాకులం-నిజాముద్దీన్ (ఆది)	11:36
12390		చెన్నై - గయా (మంగళ)	12:01
12842	కోరమాండల్	చెన్నై-హౌరా	12:50
16317	హిమసాగర్	కన్యాకుమారి-జమ్ముతావి (శని)	13:45
15905		కన్యాకుమరి-బిబ్రానగర్ (పట్టణం) (ఆది)	21:05
16687	నవయుగ	మంగళూరు-జమ్ముతావి (మంగళ)	13:33
12659	గురుదేవ్	నాగర్‌కోయిల్-షాలిమార్ (సోమ)	13:45
12656	నవజీవన్	చెన్నై-అహ్మదాబాద్	13:57
22641		త్రివేంద్రం-షాలీమార్ (శుక్ర,ఆది)	14:31
12507		త్రివేంద్రం-షాలీమార్ (బుధ)	14:31
15901		యశ్వంత్‌పూర్-దిబ్రూఘర్ టౌన్(మంగళ)	14:31
22611		చెన్నై-న్యూజల్పాయిగురీ (బుధ)	15:05
17480		తిరుపతి-పూరి (గురు,ఆది లేదు)	15:22
17482		తిరుపతి-బిలాస్‌పూర్ (గురు, ఆది తప్ప)	15:22
22880		తిరుపతి-భువనేశ్వర్ (ఆది)	16:45
18568		కొల్లం-విశాఖ (శని)	16:45
16359		ఎర్నాలకులం-పాట్నా(ఆది)	17:45
15119		రామేశ్వరం-మద్వాండ్ (గురు)	17:45
12712	పినాకినీ	చెన్నై- విజయవాడ	18:29
22613	హల్దీయ	చెన్నై-హల్దీయ (గురు)	19:00
22852	వివేక్	మంగుళూరు-సంత్రాగచ్(ఆది)	19:00
12890		యశ్వంతపూర్-టాటా (సోమ)	19:00
12375		చెన్నై-అసన్‌సోల్(శని)	19:00
12890		యశ్వంత్‌పూర్-టాటా(సోమ)	19:00
12295	సంఘమిత్ర	బెంగళూరుసిటీజంక్షన్-పాటలీపుత్ర రోజూ	19:54
12578	భాగ్‌మతి	బెంగళూరు-దర్భంగా (శని)	20:37
12763	పద్మావతి	తిరుపతి-సికింద్రాబాద్(గురు, ఆది లేదు)	20:50
15905		కన్యాకుమారి-దిబ్రూనగర్(శుక్ర)	21:00
22860		చెన్నై-పూరి (సోమ)	21:00
22826		చెన్నై-షాలిమార్ (గురు)	21:00
22606		విల్లుపురం-పుర్లియా (శని)	21:00
12603	హైదరబాదు	చెన్నై-హైదరాబాద్	21:27
12669	గంగా-కావేరి	చెన్నై-చాప్రా (సోమ, శని)	21:45
17209	శేషాద్రి	బెంగుళూరు-కాకినాడ	21:59
12733	నారాయణాద్రి	తిరుపతి-సికింద్రాబాద్	22:18
17643	సర్కారు	చెన్నైఎగ్మోర్ - కాకినాడ	22:37
12759	చార్మినార్	చెన్నై-హైదరాబాదు	22:43
12615	జీటీ	చెన్నై-ఢిల్లీ సరై రోహిల	23:25
17401		తిరుపతి-మచిలీపట్నం	23:37
12253		యశ్వంత్‌పూర్-బాగల్‌పూర్(శని)	23:53
16864		మన్నార్‌గుడి-భగత్‌కోటి(మంగళ)	00:30

ప్యాసింజర్ రైళ్ల సమయాలు

57641	బిట్రగుంట-విజయవాడ	05:30
57257	తిరుపతి-కాకినాడ	07:25
57277	గూడూరు-విజయవాడ	09:10
67257	ఒంగోలు-తెనాలి	12:35
67260	ఒంగోలు-విజయవాడ	14:35
67279	గూడూరు-ఒంగోలు	18:15
67297	ఒంగోలు-విజయవాడ	18:35
57329	తిరుపతి-గుంటూరు	20:19

నగరంలో పర్యటించిన టీడీపీ నేతలు

ఒంగోలు కార్పొరేషన్ : నగరంలోని 33, 37 డివిజన్‌లలో నగర టీడీపీ కమిటీ నేతలు పర్యటించారు. త్వరలో జరగనున్న ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని పురస్కరించుకుని డివిజన్‌లలో సమస్యలు గుర్తించి, పరిష్కరించేందుకు చేపట్టిన ఈ పర్యటనలో కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు. చెన్నకేశవస్వామి లేఅవుట్‌తోపాటు, సుజాతనగర్, మంగమూరు రోడ్, రెవెన్యూ కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా కొద్దిపాటి వర్షం కురిసినా రహదారులన్నీ జలమయం అవుతున్నాయని తెలిపారు. దాంతోపాటు పారిశుధ్య సమస్య త్రీవంగా ఉందని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కమిషనరు సంకురాత్రి వెంకటకృష్ణ మాట్లాడుతూ కాలనీల అభివృద్ధికి చేపట్టాల్సిన పనులు టెండర్‌లు పిలిచామన్నారు. కాంట్రాక్టర్, సంబంధిత ఏఈల నిర్లక్ష్య వైఖరి కారణంగానే జాప్యం జరిగిందనీ త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దాయినేని ధర్మ, కార్యదర్శి షేక్ సైదా, నందూరి చంద్ర, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు చెరుకూరి వాసుబాబు, పోగుల శ్రీమన్నారాయణ, రామచంద్రరావు, అబ్బూరి వెంకటేశ్వర్లు పలువురు మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటకృష్ణ, కొఠారి, ధర్మా

గ్రామీణ డాక్ సేవకులను రెగ్యులర్ చేయాలి

ఒంగోలు వ్యవసాయం : అఖిల భారత గ్రామీణ డాక్ సేవక్‌లందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె గురువారానికి రెండో రోజుకు చేరింది. స్థానిక ప్రధాన తపాలా కార్యాలయ ఆవరణ ఎదుట బైఠాయించి పలువురు ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏడో వేతన సవరణ సందర్భంగా పరిశీలనకు వచ్చిన కమలేష్ చంద్ర కమిటీ పది నెలలు గడుస్తున్నా ఇంతవరకు పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అఖిల భారత గ్రామీణ డాక్ సేవకులు సూచించిన సవరణలను అమలుచేస్తూ కమలేష్ చంద్ర కమిటీ సిఫార్స్‌లను రూపొందించాలని డిమాండ్ చేశారు. జీడీఎస్‌లను రెగ్యులర్ చేసేంతవరకు సమ్మె కొనసాగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పెన్షన సౌకర్యాన్ని జీడీఎస్‌లకూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రెసిడెంట్ ఎన్. శ్రీనివాస్‌కుమార్, నాయకులు కె.బి.మీరా వలి, సత్యనారాయణ, ఎన్.బసవయ్య, పూర్ణ చంద్రరావు, రఫీ, అభి, రమేష్ పాల్గొన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటకృష్ణ, కొఠారి, ధర్మా

దళితులను చులకనగా మాట్లాడిన మంత్రిపై చర్యలు తీసుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్ : దళితులను కించపర్చే విధంగా మాట్లాడిన రాష్ట్రమంత్రి నారాయణ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేఎన్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయ ప్రసాద్ డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ కేఎన్‌పీఎస్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక కలెక్టరేట్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పి. వజ్రంబాబు, చప్పిడి రవిశంకర్, దుగ్గిరాల వంశీ వివేక్, టి. శాంసన్, వై. ఏసురత్నం, ఎం. కృపారావు, సిహెచ్. కోటేశ్వరరావు, వి. రాఘవులు, ముత్తన చెన్నయ్య పాల్గొన్నారు.

అప్పుల బాధతో కాంట్రాక్టర్ ఆత్మహత్యాయత్నం

ఒంగోలు క్రైం : కాంట్రాక్టర్ లింగాల బాలకోటయ్య పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన గురువారం పెళ్లూరులో చోటుచేసుకుంది. అప్పుల బాధతో బాలకోటయ్య పురుగుమందు తాగాడు. టంగుటూరు మండలం కాకుటూరువారిపాలేనికి చెందిన బాలకోటయ్య కాంట్రాక్టు పనులు చేస్తూ అప్పులపాలయ్యాడు. ఈ మేరకు ఆత్మహత్యకు పాల్పడిన బాలకోటయ్యను ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

రూపన్ వాలా కమిషన్‌ను తిరస్కరించాలి

ఒంగోలు కలెక్టరేట్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్కాలర్ వేముల రోహిత్ మృతి పై విచారణ చేసిన జస్టిస్ రూపన్ వాలా కమిషన్ రోహిత్ దళితుడు కాదని, అతని చావుపైనా రెండు నివేదికలు ఇవ్వడం అతని కులంపై దాడి చేసినట్లేనని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్. రాజశేఖర్, జిల్లా కార్యదర్శి ఎం. ధనరాజ్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

● వర్షం



హెచ్‌సీ ఎం స్కూలు వద్ద వానలో నే..



జోరు వానైనా తప్ప దాయే...:



రైల్వేస్టేషన్ వద్ద వానకు రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు



చర్చి సెంటర్ వద్ద జోరున వాన

ఒంగోలు నగరంలో గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్, లాయరుపేట, భాగ్యనగర్, రామ్‌నగర్, సంతపేట ప్రాంతాల్లో గట్టిజల్లు పడగా, రాత్రికి తుప్పర్లు పడ్డాయి. రెండు రోజుల నుంచి పగటిపూట ఎండదెబ్బకు కొంచెం ఇబ్బందిపడిన ప్రజలకు గురువారం ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతోపాటు జల్లులు పడడంతో ఉపశమనం పొందారు. - ఫొటోలు సర్వేశ్వరరావు, రాజు

ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి

బల్లికురవ : ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసి, విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని ఎంఈవో వీర రాఘవులు కోరారు. గురువారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఇటీవల బదిలీలు జరిగి విధుల్లో చేరిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. సమయపాలన పాటించడంతో పాటు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.


ప్రమాదకరంగా మార్జిన్‌లు

- రోడ్డుకు సమాంతరంగా లేని వైనం
- గోతులమయం, చిల్లచెట్ల అడ్డంకి
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- మొక్కుబడి మరమ్మతులే కారణం



పంగులూరు : మండలంలోని చందలూరు, కొణికి గ్రామాల మధ్య రహదారి పొడవునా మార్జిన్ గోతులమయమైంది. దీనికితోడు చిల్లర చెట్లు పెరిగి వాహన చోదకులకు తీవ్ర అసౌకర్యంగా మారింది.

రోడ్డుకు సమాంతరంగా ఉండాల్సిన మార్జిన్ ఎత్తు, పల్లాలు, గోతులతో ఉంది. రాత్రి పూట భారీ వాహనాలు ఎదురయిన సందర్భంలో లైట్లు కాంతికి మార్జిన్ వ్యత్యాసం గర్తింలేక ద్విచక్రవాహనదారులుతరచూ ప్రమాదాల పాలవుతున్నారు. అధికారులు మరమ్మత్తు పనులకు మొక్కుబడి గా చేయడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికులు ఇబ్బందులు గుర్తించి తగిన చర్యలు చేపట్టేలా ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టిపెట్టాల్సిన అ వసరం ఉంది.



రోడ్డుకు సమాంతరంగా లేని మార్జిన్, రోడ్డు మధ్యలో గుంత (ఇన్‌సెట్లో)

సత్వరమే పరిష్కరించాలి..



చందలూరు నుంచి ఇంకొల్లు వైపు ద్విచ క్రవాహనాలు, ట్రాక్టర్లు, ఆటోలు అధిక సంఖ్యలో రాకపోకలకు సాగిస్తుంటాయి. గోతులమయమైన మార్జిన్లు ప్రయాణాలకు ఇబ్బంది కల్గిస్తున్నాయి. తగిన మరమ్మతులు చేపట్టి సమస్యను సత్వరమే పరిష్కరించాలి.

- వి.దశరథరామయ్య, చందలూరు

మరుగుదొడ్ల నిర్మాణంపై అవగాహన కల్పించండి

సంతమాగులూరు : మండలంలో మరుగుదొడ్ల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో హేమాద్రినాయుడు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజుల్లో రికార్డులను పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా జరిగేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో శివరామకృష్ణ పాల్గొన్నారు.

భావనా వెల్ఫేర్ సొసైటీని ఆదర్శంగా తీసుకోవాలి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న రామారావు

మేదరమెట్ల : మేదరమెట్లలోని భావనా వెల్ఫేర్ సొసైటి చేపడుతున్న కార్యక్రమాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని టీడీపీ జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మన్నే రామారావు పేర్కొన్నారు. గురువారం స్థానిక యర్రం చిన్న పోలిరెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భావనా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 9వ రక్తదాన శిబిరాన్ని రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు, వృద్ధులకు దివ్యాంగులకు సొసైటీ సభ్యులు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా ఏడుగురు పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 7 వేలు చొప్పున, 15 మంది దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ. 1500 చొప్పున, 20 మంది వృద్ధులు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున నగదును పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్నాటి పూర్ణచంద్రరావు, సొసైటి బాధ్యులు తిరుమలశెట్టి మారుతి కుమార్, మేదరమెట్ల రాజశేఖర్, కర్నాటి అర్జున్, మురవనేని సత్యనారాయణ, మన్నే యుగంధర్, వెంకటేశ్వర్లు, రావిపాటి రామారావు, ప్రసాద్, మక్కెన శ్రీనివాసరావు, మన్నే శ్రీనివాసరావు(చిన్న), మన్నే సాంబశివరావు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఏపీఎం హనుమంతరావు

సంతమాగులూరు : బ్యాంకుల ద్వారా తీసుకునే రుణంలో ప్రతి రూపాయిని సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపీఎం హనుమంతరావు సూచించారు. గురువారం మండలంలోని పాతమాగులూరు గ్రామంలో డ్వాక్రా మహిళలతో నెలవారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతినెలా సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని డ్వాక్రా గ్రూపు లీడర్లకు ఆదేశించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందే సమయంలో గ్రామైక్య సంఘం కాతాలో రూ. 1200 జమ చేయాలన్నారు. అంతకు మించి ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొన్ని గ్రామాల్లో బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన సమయంలో డ్వాక్రా సభ్యుల వద్ద రూ. 3 వేల నుంచి 5 వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.



డ్వాక్రా మహిళలతో మాట్లాడుతున్న ఏపీఎం హనుమంతరావు

ఏపీయూడబ్ల్యూజే పోరాటాల వల్లే జర్నలిస్టులకు పథకాలు

- రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాంబాబు
- ఘనంగా 60వ వార్షికోత్సవం



ర్యాలీలో నిర్వహిస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు, జర్నలిస్టులు

అద్దంకిటౌన్ : 60 సంవత్సరాలుగా ఏపీయూడబ్ల్యూజే చేస్తున్న పోరాటాల వల్లే ప్రస్తుతం జర్నలిస్టులకు పలు పథకాలు అమలవుతున్నాయని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చెన్నుపాటి రాంబాబు అన్నారు. గురువారం ఏపీయూడబ్ల్యూజే 60వ వార్షికోత్సవం, పత్రికా స్వేచ్ఛ పరిరక్షణ దినం సందర్భంగా అద్దంకి నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన దారుల్లో ర్యాలీగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బంగ్లా రోడ్డు, అంబేద్కర్, పాత బస్టాండ్ సెంటర్‌లోని గాంధీజీ విగ్రహాలకు పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ పత్రిక ప్రారంభంలో యూనియన్‌లు లేని సమయంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం 1957లో ఆగష్టు 17న మానికొండ చలపతిరావు ఏపీయూడబ్ల్యూజేను ఏర్పాటు చేశారన్నారు. 60 సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసి ఎన్నో సమస్యలను, హక్కులను సాధించుకున్నామన్నారు. ఏపీయూడబ్ల్యూజే పోరాట ఫలితంగానే జర్నలిస్టులు బస్సు పాస్‌లు, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు పొందగలిగారన్నారు. ఇటీవల విజయవాడలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఐవీ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సదస్సులో 13 డిమాండ్‌లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. వాటిని దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తామని తెలిపిందన్నారు. అలాగే గ్రామీణ జర్నలిస్టులకు రైల్వే పాసుల విషయం గురించి ఏపీయూడబ్ల్యూజే మాజీ అధ్యక్షుడు డి.సోమసుందర్ ఆధ్వర్యంలో ఢిల్లీలో రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారన్నారు. ఎందరో సీనియర్ జర్నలిస్టులు ఏపీయూడబ్ల్యూజే ఉండి నడిపిస్తున్నారని వారి సూచనల మేరకు జర్నలిస్టులకు ఏ చిన్న సమస్య వచ్చినా అందరూ కలసి పోరాడి ఐక్యతను చాటడంతో పాటు యూనియన్ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు బిక్షపతిరెడ్డి, నాతాని సురేష్, మానికొండ కుటుంబరావు, అడుసుమల్లి సోమా శ్రీనివాసరావు, నరిశెట్టి నాగేశ్వరరావు, మహ్మద్ వలి, గడ్డమోడుగు మురళి, చిక్కాల కొండలరావు, రామావతారం, శేషు, కృష్ణ, వేణు, దుర్గా ప్రసాద్, శ్రీనివాసరావు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నరశింహ యజ్ఞం

సంతమాగులూరు : మండలంలోని అడవిపాలెంలో మూడు రోజులుగా కృష్ణాష్టమి సందర్భంగా పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఇస్కాన్ ప్రత్యేక పూజారులచే అంగరంగ వైభవంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. గురువారం ఉదయం శ్రీ కృష్ణబలరామ దర్శన హారతి అనంతరం లోక కళ్యాణార్థ నరశింహ యజ్ఞం కన్నుల పండువగా జరిగింది. దీన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. అనంతరం ఆలయ విశేష ప్రసంగ, హారతి కార్యక్రమాలు చేశారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. మూడు రోజులుగా జరుగుతున్న ఈ వేడుకలు నరశింహ యజ్ఞంతో ముగిసాయి. కార్యక్రమంలో ఇస్కాన్ అర్చకులు నరోత్తమ దాసు, శ్రీనివాస్ దాసు, మురళీ కృష్ణ రామానుజ దాసు, కృష్ణ కిషోర్ దాసు, సీహెచ్ గోపాలకృష్ణ, సీహెచ్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.



యజ్ఞం చేస్తున్న అర్చకులు

రహదారిపనులకు బ్రేక్

తాళ్లూరు : తాళ్లూరులో రోడ్డు విస్తరణ పనులు అర్థంతంగా నిలిచిపోయాయి. దీంతో పలువురు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. వెంకటరెడ్డిపాలెం బజారునుంచి విఠలాపురం వెళ్లే మార్గంలో మహాలక్ష్మమ్మ అరుగు వద్ద వరకు ఇరువైపులా రోడ్డు విస్తరణకు అడ్డుగా వున్న కట్టడాలను తొలగించేందుకు అధికారులు మార్కింగ్ ఇచ్చారు. విఠలాపురం మార్గంలో కొంత వరకు పనులు చేపట్టి తరువాత నిలుపుదల చేశారు. 20 రోజుల నుంచి పనులు ముందుకు సాగడం లేదు. పనులు జరుగుతున్నచోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవ డంతో మరికొన్ని సమస్యలు నెలకొన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

వైభవంగా పందిళ్లమ్మ తిరుణాళ్ల

వేటపాలెం : మండలంలోని పందిళ్లపల్లి శివారు పంట పొలాల్లో వెలసిన గ్రామ దేవత పందిళ్లమ్మతల్లి తిరుణాళ్ల మహోత్సవం రెండు రోజులుగా వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం గ్రామంలోని పోతురాజు శిల నుంచి శిడిమాను ఊరేగింపుగా బయలుదేరింది. ఈ కార్యక్రమం రెండు రోజులు పాటు డప్పువాయిద్యాలు, బాణాసంచా, విద్యుత్ దీపాలంకరణల మధ్య సందడిగా సాగుతుంది.

అపారిశుధ్యం.. అసౌకర్యం

పురుగులపేట, మార్కండేయ పేటలో మౌలిక వసతుల కరువు

అధ్వానంగా కాలువలు, రోడ్లు, వీధి లైట్లు

వ్యాధుల భయంతో స్థానికులు



వెలగని వీధి లైటు



చెత్తపై పందుల గుంపు

చీరాల రూరల్ : మండలంలోని మేజర్ పంచాయతీల్లో ఈపూరుపాలెం ఒకటి. దీని పరిధిలోని పురుగులపేట, మార్కండేయ పేటల్లోని పారిశుధ్యం ముక్కు మూపిస్తుంది. రోజూ శుభ్రం చేస్తేనే దారికి రాని పారిశుధ్యం వారానికి ఒకసారి నామమాత్రంగా చర్యలు చేపడితే ఎలా ఉంటుందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

పారిశుధ్యం సమస్యతో అల్లాడుతున్న ప్రజలు పేరుకుపోయిన చెత్తలో పందులు తిరుగుతుండటంతో దుర్వాసన భరించలేకపోతున్నారు. ఇక స్ట్రయిట్‌కట్ కాలువ వెంట ఉన్న ప్రధాన రహదారి పరిస్థితి అయితే గోతులతో దారుణంగా మారింది. రోడ్లు గుంతలు పడి ఉండటం ఒక సమస్య అయితే వీధిలైట్లు వెలగక పోవడం మరో అవస్థ. నిత్యం రద్దీగా ఉండే రహదారి కావడంతో ద్విచక్రవాహనదారులు, పాదచారులు పలు మార్లు కింద పడి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ జంట పేటల్లో ఉన్న సమస్యలపై దృష్టిసారించి, పారిశుధ్య చర్యలు చేపట్టి, అనారోగ్యాల బారిన పడకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

పందులు ఇళ్లలోకి వస్తున్నాయి..



పందులు ఇళ్లలోకి వచ్చి ఇబ్బంది పెడుతున్నాయి. పంచాయతీ సిబ్బందికి చెబితే పందుల యజమానులకు చెప్పమని ఉచిత సలహాలు ఇస్తున్నారు. యజమానులకు ఎంత చెప్పినా వినరు. పేరుకుపోయిన చెత్తను కదిలించడం వల్ల దుర్వాసన వెలువడుతోంది. ఏ వ్యాధుల వస్తాయోనని భయంగా ఉంది. పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలి.

- ఆకురాతి సాంబశివరావు

వీధిలైట్లు వెలగడం లేదు..



వీధిలైట్లు పూర్తిగా పాడైపోయాయి. ఒక్క వీధిలో కూడా లైటు వెలగడం లేదు. రాత్రి సమయాల్లో రోడ్డు గుంతలు కనిపించక ద్విచక్ర వాహనదారులు పలుమార్లు కిందపడి గాయాలపాలయ్యారు. కనీసం లైట్లు వేస్తే కొంతవరకు ప్రమాదాలు జరగకుండా ఉంటాయి.

- కుంజా బాబు

ఇంటర్వ్యూ

మురుగుదొడ్ల బిల్లుల మంజూరుకు చర్యలు



కె.కోటేశ్వరరావు, ఎంపీడీవో చీరాల

ప్రశ్న: చీరాల ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టడంపై మీ అభిప్రాయం ?

జవాబు: చారిత్రాత్మక పట్టణంలో పదోన్నతిపై ఉద్యోగ బాధ్యతలు చేపట్టడం ఆనందంగా ఉంది.

ప్ర: కార్యాలయ సిబ్బంది సహకారం ఎలా ఉంది?

జ: పూర్తి సంతృప్తికరంగా ఉంది. దాదాపు అందరూ సీనియారిటీ ఉన్న వారే కావడంతో ఎవరి పని వారు సక్రమంగా చేసుకుంటున్నారు.

ప్ర: బాధ్యతలు చేపట్టిన తరువాత మీరు గమనించిన ప్రధాన సమస్య?

జ : పారిశుధ్యం విషయంలో మరింత కృషి చేయాల్సి ఉంది.

ప్ర: మండల ప్రజలకు మీరిచ్చే సూచనలు, సలహాలు?

జ : పారిశుధ్యం విషయంలో వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి కుటుంబం మురుగుదొడ్ల ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలి.

ప్ర: మరుగుదొడ్లు నిర్మించుకున్న వారిలో కొంతమందికి బిల్లులు రాలేదని అంటున్నారు ?

జ : విషయం నా దృష్టికి కూడా వచ్చింది. సమస్యను త్వరలో పరిష్కరిస్తాం.

- చీరాల రూరల్

మరుగుదొడ్లు లేనివారిని గుర్తించాలి

ఎంపీడీవో నేతాజీ

వేటపాలెం : మండలంలోని గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి వారికి మరుగుదొడ్లు మంజూరుచేసి వాటి నిర్మాణాలు వేగవంతం చేయాలని ఎంపీడీవో కె.నేతాజీ ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల పరిధిలో డంపింగ్ యార్డుల నిర్మాణాల కోసం స్థలం సేకరణ చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలనిన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. రక్షిత మంచినీటి పథకాల్లో క్లోరినేషన్ చేసి మంచినీటిని విడుదల చేయాలన్నారు. సమావేశంలో ఈవోఆర్‌డీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు

చీరాల

మోహన్	- జయ జానకి నాయక
సంగం	- లై
సాయిప్యాలెస్	- నక్షత్రం
శాంతి	- నేనే రాజు నేనే మంత్రి

ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం

చీరాల : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం చీరాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే 60 వసంతాలు పూర్తి చేసుకుందని తెలిపారు. మీడియా అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటుందని, జర్నలిస్టులు తమదైన రీతిలో సందర్భానుసారంగా సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటున్నారన్నారు. ఏరియా వైద్యశాలలో బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చీరాల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ఎన్.శేషసాయి, రమేష్, బద్రి, చందు, శివాజీ, గోపీ, కృష్ణారెడ్డి, సంజీవరావు, ప్రవీణ్, మహేష్, స్వామినాథ్, తదితరులు పాల్గొన్నారు.



బాలింతలకు పండ్లు పంపిణీ చేస్తున్న ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు

పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

• **సీఐ సూర్యనారాయణ**



మాట్లాడుతున్న వన్‌టౌన్ సీఐ సూర్యనారాయణ

చీరాల : ప్రజలకు నిరంతరం సేవలందించడంలో పోలీసులు ముందుంటారని వారి సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని వన్‌టౌన్ సీఐ వి.సూర్యనారాయణ అన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని విఠల్‌నగర్, హరిప్రసాద్‌నగర్‌లలో ఏపీ లాక్డ్ హౌస్‌మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్)పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌హెచ్‌ఎంఎస్ చీరాలలో అమలవుతుందన్నారు. దీని ద్వారా గృహస్థులు ఎవరైనా ఇంటికి తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు దొంగతనాలు జరగకుండా ఉండేందుకు పోలీస్ చర్యలో భాగంగా ఈ సిస్టంను అమలు పరుస్తున్నట్లు చెప్పారు. గృహస్థులు తమకు సంబంధించిన వివరాలను ముందుగా డౌన్‌లోడ్ చేసుకున్న యాప్‌ద్వారా లాగిన్ కావాల్సి ఉంటుందన్నారు. ఆ తరువాత ఎక్కడకైనా వెళ్లేటప్పుడు వివరాలను ఆ యాప్ ద్వారా సమాచారం తెలిపితే పోలీసులు అప్రమత్తం అవుతారన్నారు. అందుకు సంబంధించి మొబైల్‌కు సమాచారం వస్తుందన్నారు. ఊరు వెళ్లిన సమయంలో ఇంటికి సంబంధించి ఎల్‌హెచ్‌ఎంఎస్ ద్వారా నిఘా ఉంచుతామన్నారు. దీంతో ఎవరైనా అపరిచితులు ఇంట్లోకి ప్రవేశిస్తే సమాచారం పోలీసులకు అందుతుందన్నారు. తద్వారా దొంగతనాలు అరికట్టేందుకు వీలుపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానికులు వెలిబుచ్చిన సందేహాలను నివృత్తి చేశారు.

ధేనువుకొండ మృతి సాహితీలోకానికి తీరనిలోటు

చీరాల టౌన్ : చీరాలకు చెందిన ప్రముఖ వైద్యుడు, ప్రముఖ కథా రచయిత, కవి డాక్టర్ ధేనువకొండ శ్రీరామమూర్తి మృతి సాహితీ లోకానికి తీరని లోటని పలువురు సాహితీవేత్తలు, పురప్రముఖులు పేర్కొన్నారు. మొహతిమరం, ఐలాండ్‌విల్లా, అమ్మఒడి, స్నిగ్ధఛాయ వంటి గ్రంథాలను రచించి సాహితీ లోకంలో తనకంటూ ఒక స్థానాన్ని పొందారన్నారు. వడలి రాధాకృష్ణ, ఎస్‌వీఆర్ రాజేశ్వరశర్మ, కాకరపర్తి వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాస్‌గౌడ్, సజ్జా వెంకటేశ్వర్లు, డాక్టర్ బీరం సుందరరావు, అన్నాప్రగఢ సుబ్రహ్మణ్యం, రావూరి వెంకటేశ్వర్లు తదితర ప్రముఖులు సంతాపం తెలిపారు.

నేడు హెచ్‌ఎంల సమావేశం

వేటపాలెం : ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో సమావేశం జరుగుతుందని ఎంఈవో ఎన్.ఏకాంబేశ్వ రరావు గురువారం తెలిపారు.

రెండో రోజుకు చేరిన తపాలా ఉద్యోగుల దీక్ష

చీరాల రూరల్ : తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న దీక్ష రెండవ రోజుకు చేరింది. గురువారం స్థానిక హెడ్‌పోస్టాఫీస్ ఎదురుగా ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో ఏఐజీడీఎస్‌యూ ఇన్‌చార్జి టి.రమేష్‌బాబు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం అయ్యే వరకూ దీక్ష విరమించేంది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భారత్ యూనియన్ సభ్యులు శివ, ఏఐజీడీఎస్‌యూ సభ్యులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

చీరాల : క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని రిటైర్డ్ ఏఎస్పీ కట్టా రాజ్ వినయ్‌కుమార్, బేర్ హాస్పటల్ డైరక్టర్ ఫ్రెడిక్, న్యాయవాది రాజా సాల్మన్‌లు డిమాండ్ చేశారు. గురువారం సాల్మన్ హాస్పటల్ వద్ద భారతరాజ్యాంగం - క్రైస్తవ్యం అనే అంశంపై వాడరేవుకు చెందిన పాల్‌ట్రస్టు ఆధ్వర్యంలో చర్చావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులు, వాటిని అందిపుచ్చుకునేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. కార్యక్రమంలో పాల్‌ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్ కె.మధుసూదనరావు, పలువురు సంఘకాపరులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

చీరాల : చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని ఆల్టస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు గురువారం వేటపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ స్యామ్‌సన్ పర్యవేక్షణలో ఎంఆర్ వ్యాక్సిన్‌లు వేశారు. ఈ సందర్భంగా సీఈసీ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి తేళ్ళ అశోక్‌కుమార్ మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ ఫ్యామిలీ అండ్ హెల్త్ వెల్ఫేర్ వారి పిలుపు మేరకు 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ మీజిల్స్, రూబెల్లా వ్యాధులు సోకకుండా ఎంఆర్ వ్యాక్సిన్ వేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ఈ నెల 28 వరకు కొనసాగుతుందని, ఆ లోపు విద్యార్థులందరికీ వ్యాక్సినేషన్ వేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది పి.వెంకటేశ్వర్లు, సురేష్, స్టాఫ్‌నర్స్ అలివేలమ్మ, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



వ్యాక్సిన్ వేస్తున్న డాక్టర్ స్యామ్‌సన్

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

దొనకొండ : పశువుల మేతకు కేటాయించిన ప్రభుత్వ భూములను ఎవరైన ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు గురువారం హెచ్చరించారు. బాదాపురం రెవెన్యూ పరిధిలోని పశువులమేత భూమిని కొందరు ఆక్రమించుకొని దున్నుతున్నారనే సమాచారం అందుకున్న ఆయన తన సిబ్బందితో గురువారం అక్కడికి చేరుకొని వాటిని పరిశీలించారు. పశువుల మేత భూమని దున్నడం చట్టరీత్యా నేరమని ఆక్రమణదారులను తహసీల్దార్ హెచ్చరించారు. దున్నిన భూములను తాము స్వాధీనం చేసుకుంటున్నామని చెప్పారు. మళ్లీ ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.



హరిజనవాడలో సీతారాముల విగ్రహాల ప్రతిష్ఠ

దళితవాడలో ఆలయ ప్రతిష్ఠ

తాళ్లూరు : దారంవారిపాలెం దళితవాడలో గురువారం సీతారామచంద్రస్వామి ఆలయ ప్రతిష్ఠ వైభవంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం ఆర్థిక సాయంతో హిందూ ధర్మపరిరక్షణ ట్రస్టు, దేవదాయశాఖ నేతృత్వంతో సమరతా సేవా ఫౌండేషన్ సహకారంతో హరిజనవాడలో హనుమాన్, లక్షణ సమేత సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణాన్ని, ధ్వజ స్తంభాన్ని ఏర్పాటు చేశారు. వేదపండితులు పూనూరురాజశర్మ, కాకుమాను ఆంజనేయ శివాచార్య బృందం గత నాలుగు రోజులుగా నిత్యపూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయ ప్రతిష్ఠతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పీఠాధిపతులు పరిపూర్ణానందగిరి స్వాములు, మండవనా గేశ్వరరావు, నారిపెద్ది గోపాలరావు, తడిక హరిప్రసాదు, మిడసాల బాలకోటయ్య, తన్నీరు శ్రీనివాసరావు,తోట వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందిస్తున్న తపాలా ఉద్యోగులు

తపాలా ఉద్యోగుల సమ్మె

దొనకొండ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులు గురువారం సమ్మె చేశారు. ఈ సందర్భంగా తపాలా ఉద్యోగులు ఎం.శ్రీదర్, ఆర్ కొండయ్య మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగుల వేతన సవరణ విషయంలో కమలేష్ చంద్ర ఇచ్చిన నివేదికను తక్షణం అమలు చేయాలని కోరారు.వేతన సవరణ చేపట్టకుండా బకాయిలు ఎగరకొట్టేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. సివిల్ ఉద్యోగుల మాదిరిగానే తమను గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం సబ్ పోస్టుమాస్టర్ రాంసింగ్‌నాయక్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

తోటవెంగన్నపాలెం సందర్శన

తాళ్లూరు : జ్వరాలతో మంచంపట్టిన తోటవెంగన్నపాలెం గ్రామాన్ని స్థానిక ఎంపీడీవో సానికొమ్ము సత్యం గురువారం సందర్శించారు.గ్రామంలో పారిశుధ్యం అధ్వానంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు.రోడ్డుకు ఇరువైపులా పేడదిబ్బలు వుండడాన్ని గుర్తించారు. తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టాలని స్థానిక కార్యదర్శి జ్యోత్స్నకు సూచించారు. మురుగు నిల్వ వున్న ప్రాంతంలో బ్లీచింగ్ చల్లించారు. గ్రామంలో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బి యల్లమందరావు ఉన్నారు.



తోగవెంగన్నపాలెంలో
పారిశుధ్యంపై ఆరా తీస్తున్న ఎంపీడీవో



పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ

భీమవరానికి మౌలిక వసతులు

ముండ్లమూరు : భీమవరం గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఎంపీపీ మందలపు వెంకట్రావు హామీ ఇచ్చారు. ఆ గ్రామంలో గురువారం ప్రగతి పనులకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ భీమవరం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చుదిద్దుతామన్నారు. ఇప్పటికే గ్రామానికి రూ.2కోట్లు ఖర్చు వెచ్చించి వివిధ పనులు చేపట్టామని ఆయన వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంచాపు ఏడుకొండలు, జన్మభూమి కమిటీ సభ్యులు అబ్బూరి గోవిందయ్య, పూనూరి కృష్ణ తదితరులు ఉన్నారు.

దళితులపై వ్యాఖ్యలు అమానుషం



నిరసన ర్యాలీ చేస్తున్న దళిత నాయకులు

దర్శి : దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తఫ్ చేయాలని రాష్ట్రదళితసేన, ఎంఆర్‌పీఎస్, ప్రజాకళ వేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. వారంతా గురువారం ర్యాలీ చేశారు. తొలుత మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం గడియారం స్తంభం వరకూ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా దళితసేన ప్రధాన కార్యదర్శి జి. ప్రేమ్‌కుమార్ మాట్లాడారు.

నంద్యాలలో తాళ్లూరు నేతల ప్రచారం



నంద్యాలలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ
జి మోషే, జెడ్పీటీసీ సభ్యుడు వెంకటరెడ్డి

తాళ్లూరు : నంద్యాల ఉప ఎన్నికల ప్రచార సభలో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహనరెడ్డి తరుపున తాళ్లూరు ఎంపీపీ జి మోషే, జెడ్పీటీసీ సభ్యుడు మారం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. గురువారం వారు ఎన్నికల ప్రచా రాన్ని చేపట్టారు. టీడీపీ ప్రజా వ్యతిరేక విధానాలను చేపడుతుం దని వారు ఆక్షేపించారు. ఎన్నికల ప్రచారానికి తరలి వెళ్లిన వారిలో పాలం పెదసుబ్బారెడ్డి, పిచ్చిరెడ్డి, ఆవుల అంజిరెడ్డి, పాలం శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

విలేఖరికి కరణం వెంకటేష్ పరామర్శ



విలేఖరిని పరామర్శిస్తున్న కరణం వెంకటేష్

ముండ్లమూరు : రోడ్డు ప్రమాదానికి గురై గాయపడిన విలేఖరి కూరపాటి హరిబాబును అద్దంకి టీడీపీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ గురువారం పోలవరంలోని ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎంపీపీ మందలపు వెంకట్రావు, మాలెంపాటి మల్లికార్జునరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు కె. క్రిష్ణయ్య, డీసీ ఛైర్మన్ గంగినేని శేషగిరిరావుఉన్నారు.

అంబేడ్కర్‌కు ఏపీయూడబ్ల్యూజే నివాళులు

దొనకొండ : ఏపీయూ డబ్ల్యూజే 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల యూనియన్ సభ్యులు గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యూనియన్ సాధించిన విజయాలను, సభ్యులు పొందుతున్న రాయితీలను జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.సత్యనారాయణ వివరించారు. కార్యక్రమంలో మండలంలోని పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జర్నలిస్టులు

15 ఈ-చలనా కేసుల నమోదు

ముండ్లమూరు : పెద ఉల్లగల్లు వద్ద ఎస్ఐ బాలరంగయ్య గురువారం వాహనాలను తనిఖీ చేశారు. 15 వాహనాలకు సంబంధించి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్లు లేకపోవడంతో 15 ఈ-చలానా కేసులు నమోదు చేసినట్టు ఎస్ఐ బాలరంగయ్య తెలిపారు. వాహనచోదకులు తప్పనిసరిగా పై పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఎస్ఐ వెంట ఏఎస్ఐ డి. ఎలీషా ఉన్నారు.

దర్శి సినిమాలు

వెంకటేశ్వర	:	ఫిదా
శ్రీనివాస	:	లై
శివశంకర్	:	జయ జానికి నాయక
భాస్కర్	:	నేనే రాజు నేనే మంత్రి

రోడ్డు పనులకు బ్రేక్

తాళ్లూరు : తాళ్లూరులో రోడ్డు విస్తరణ పనులు అర్ధాంతంగా నిలిచిపోయాయి. దీంతో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంకటరెడ్డిపాలెం బజార్‌నుంచి విఠలాపురం వెళ్లే మార్గంలో మహాలక్ష్మమ్మ అరుగు వద్ద వరకు ఇరువైపులా రోడ్డు విస్తరణకు అడ్డుగా వున్న కట్టడాలను తొలగించేందుకు అధికారులు మార్కింగ్ ఇచ్చారు. విఠలాపురం మార్గంలో కొంతవరకు పనులు చేపట్టి తరువాత నిలుపుదల చేశారు. 20 రోజల నుంచి పనులు ముందుకు సాగడం లేదు. పనులు జరుగుతున్నచోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో మరికొన్ని సమస్యలు నెలకొన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

నేడు హెచ్ఎంల సమావేశం

వేటపాలెం : ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో సమావేశం జరు గుతుందని ఎంఈవో ఎన్.ఏకాంబేశ్వ రరావు తెలిపారు.

ధేనువుకొండ మృతి తీరనిలోటు

చీరాల టౌన్ : చీరాలకు చెందిన ప్రముఖ వైద్యుడు, ప్రముఖ కథా రచయిత, కవి డాక్టర్ ధేనువకొండ శ్రీరామమూర్తి మృతి సాహితీ లోకానికి తీరని లోటని పలువురు సాహితీవేత్తలు, పురప్రముఖులు పేర్కొన్నారు. మొహతిమ రం, ఐలాండ్‌విల్లా, అమ్మఒడి, స్నిగ్ధఛాయ వంటి గ్రంథాలను రచించి సాహితీ లోకంలో తనకంటూ ఒక స్థానాన్ని పొందారన్నారు.

పట్టణాభివృద్ధికి అధిక నిధులు

దర్శి : దర్శి పట్టణ అభివృద్ధికి అధిక నిధులు విడుదలైనట్టు మాజీ ఎంఎల్ఏ నారపుశెట్టి పాపారావు చెప్పారు. దర్శిలో రూ.1.6కోట్లతో చేపట్టిన మురుగు కాల్వల నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ దర్శిలో మురుగు కాల్వల నిర్మాణానికి రూ.5.5కోట్లు విడుదలైనట్టు చెప్పారు. రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు ప్రత్యేక చొరవతో దర్శి పట్టణాభివృద్ధి చెందుతుందన్నారు. మురుగు కాల్వల నిర్మాణం పూర్తయితే దర్శి పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ మరింత మెరుగుపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ పూసల సంజీవయ్య, దర్శి మండల టీడీపీ అధ్యక్షుడు నారపుశెట్టి పిచ్చయ్య, డీఈ రవీంద్రబాబు పాల్గొన్నారు.

జ్వరపీడితులకు మెరుగైన సేవలు

- **డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో కృష్ణమూర్తి నాయక్**

దర్శి : జ్వరపీడితులకు మెరుగైన సేవలు అందించాలని కందుకూరు డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో కృష్ణమూర్తి నాయక్ సూచించారు. నిమ్మారెడ్డిపాలెంలో నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్ని గురువారం ఆయన పరిశీలించారు. గ్రామంలో జ్వరాల ప్రభావంపై ఆరా తీశారు. జ్వరాలు తగ్గుముఖం పట్టాయని, ఇంటింటికి తిరిగి వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి మందులు సరఫరా చేస్తున్నారని చందలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ విజయ్‌కుమార్ వివరించారు.దోమల నివారణకు ఎబేట్ ద్రావణాన్ని పిచికారి చేయించాలని సూచించారు. జ్వరాలు తగ్గేవరకు వైద్యశిబిరం కొనసాగించాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో కృష్ణమూర్తి నాయక్ సూచించారు.కార్యక్రమంలో సీహెచ్‌వో రోజామణి పాల్గొన్నారు.



వైద్యశిబిరాన్ని పరిశీలించిన డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో కృష్ణమూర్తి నాయక్



సమావేశంలో పాల్గొన్న టీడీపీ నాయకులు

ప్రజల దృష్టికి ప్రభుత్వ పథకాలు

దర్శి : టీడీపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ నారపుశెట్టి పాపారావు పిలుపునిచ్చారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో గురువారం జరిగిన మండల టీడీపీ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికి గతంలో ఎన్నడు లేని విధంగా దర్శి నియోజకవర్గంలో రూ.1700 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు ఆయన వివరించారు. రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు నేతృత్వంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. అర్హులందరికీ, పింఛన్లు, పక్కాగృహాలు మంజూరు చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో దర్శి ఎంపీపీ పూసల సంజీవయ్య, దర్శి మండల టీడీపీ అధ్యక్షుడు నారపుశెట్టి పిచ్చయ్య, మాజీ అధ్యక్షుడు గొర్రె సుబ్బారెడ్డి, మండల టీడీపీ ఉపాధ్యక్షుడు ఆరికొండ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశం నిర్వహించాలి

- **కలెక్టర్‌ను కోరిన బీఎస్పీ నేత**

బేస్తవారపేట : కంభం, అర్థవీడు ప్రాంతంలో పేద రైతులు సాగు చేసుకుంటున్న భూములకు నేటికీ పట్టాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అసైన్డ్ కమిటీ సమావేశం నిర్వహించి, రైతుల భూములకు పట్టాలు మంజూరు చేయాలని బీఎస్పీ నాయకుడు పానుగంటి సతీష్‌కుమార్ కోరారు.

రోడ్డుపైనే వ్యర్థాలు

దోమలు, దుర్వాసనతో స్థానికుల అవస్థలు

పారిశుధ్య చర్యలు చేపట్టాలని వినతి

బేస్తవారపేట : బేస్తవారపేట మేజర్ గ్రామ పంచాయతీలో పారిశుధ్యం అధ్వానంగా ఉంది. పాతపోస్టాఫీసు వద్ద జాతీయ గ్రామీణ బ్యాంక్ సమీపంలో రోడ్డుపైనే వ్యర్థాలను వేస్తున్నారు. రోజు రోజు కుప్పగా పేరుకుపోయి మురికి కూపంగా మారుతుంది. దీంతో తీవ్ర దుర్వాసన వెలువడుతూ, దోమల బెడద అధికమైంది. దీనికి తోడు పందులు సంచరిస్తున్నాయి. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో పారిశుధ్య చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.



రోడ్డుపై పేరుకుపోయిన చెత్త

కొర్ర పైరు సాగుకు ప్రోత్సాహం

దర్శి : సాగర్ ఆయకట్టు పరిధిలోని రైతులు వరికి బదులు కొర్రపైరు సాగు చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ వరప్రసాదరావు సూచించారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాలల్లో ప్రయోగాత్మకంగా కొర్ర పైరు సాగుచేసిన ప్రదర్శన క్షేత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యనంది రకం కొర్రపైరును సాగుచేస్తే ఎకరాకు 8 నుంచి 10 క్వింటాల దిగుబడి వస్తోందన్నారు. పైరు 75-80 రోజుల్లో చేతికి అందుతుందన్నారు. తక్కువ నీటితో ఈ పంటను పండించుకోవచ్చునని ఆయన సలహా ఇచ్చారు. సూర్యనంది రకం కొర్రపైరుకు తెగుళ్ల సోకే ప్రమాదం ఉందన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు వినయ్‌లక్ష్మీ, శ్రావణి పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

కొనసాగుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

గిద్దలూరు : డిమాండ్ల సాధన కోసం గ్రామీణ తపాల ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె రెండవరోజైన గురువారం కొనసాగింది. పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్ ఎదుట ఆందోళన చేపట్టారు. ఉద్యోగుల సంఘ మార్కాపురం డివిజన్ అధ్యక్షుడు పఠాన్ అబ్దుల్ ఆజాద్ మాట్లాడుతూ జీడీఎస్ కమిటీ రిపోర్టులో యూనియన్ సూచించిన సవరణలు చేపట్టాలని కోరారు. 8 గంటల పనివేళలు కల్పించాలని, రెగ్యులర్ చేయాలని, కోర్టు తీర్పులను అమలుచేయాలని, పింఛన్ ఇవ్వాలన్నారు. యూనియన్ డి.నారాయణరెడ్డి, యూనియన్ నాయకులు వీవీ కృష్ణారెడ్డి, షహిన్‌షా, నరవ స్వామి, ఆర్.మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

రమణారెడ్డి సేవలు స్ఫూర్తిదాయకం

ముండ్లమూరు : ప్రధానోపాధ్యాయులు డీవీ రమణారెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమని జెడ్పీటీసీ సభ్యులు కొక్కెర నాగరాజు అన్నారు. రెడ్డినగర్‌లో ప్రాథమిక పాఠశాలలో పనిచేసి కెల్లంపల్లి పంచాయతీ పలుకురాళ్ళతండాకు బదిలీ ఆయన్ని రెడ్డినగర్ పాఠశాలలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ హెచ్‌ఎం రమణారెడ్డి అంకిత భావానికి ప్రతిరూపమని పేర్కొన్నారు. ఎంఈవో ఇండ్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి క్రమశిక్షణ గల ప్రధానోపాధ్యాయుడని పేర్కొన్నారు. పెద్ద ఉల్లగల్లు కొత్తూరు హెచ్‌ఎం షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. పులిపాడు ఎస్సీ కాలనీ హెచ్‌ఎం షేక్ గడ్డం మస్తాన్‌వలి, స్కూల్ కాంప్లెక్స్ ఛైర్మన్ షేక్ అక్బర్‌ఖాన్, హెచ్‌ఎం కంటా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

సంతమాగులూరు : బ్యాంకుల ద్వారా తీసుకునే రుణంలో ప్రతి రూపాయిని సద్వినియోగం చేసుకోవాలని వెలుగు ఏపీఎం హనుమంతరావు సూచించారు. గురువారం మండలంలోని పాతమాగులూరు గ్రామంలో డ్వాక్రా మహిళలతో నెలవారీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతినెలా సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని డ్వాక్రా గ్రూపు లీడర్లకు ఆదేశించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందే సమయంలో గ్రామైక్య సంఘం కాతాలో రూ. 1200 జమ చేయాలన్నారు. అంతకు మించి ఎవరికీ ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. కొన్ని గ్రామాల్లో బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన సమయంలో డ్వాక్రా సభ్యుల వద్ద రూ. 3 వేల నుంచి 5 వేల వరకు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. పద్ధతి మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలి

బల్లికురవ : ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేసి, విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని ఎంఈవో వీర రాఘవులు కోరారు. గురువారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఇటీవల బదిలీలు జరిగి విధుల్లో చేరిన ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. సమయపాలన పాటించడంతో పాటు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు.

నేడు కాకర్లలో శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు

కాకర (బేస్తవారపేట): అర్థవీడు మండలం కాకర్ల గ్రామంలో కంభం త్రేత సిద్ధాంతం అధ్యక్షుడు డాక్టర్ బీవీ రంగనాయకులు ఆధ్వర్యంలో శుక్ర వారం శ్రీకృష్ణ ప్రతి ఉరేగింపు కార్యా క్రమం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

మొక్కల పరిరక్షణ అందరి బాధ్యత

రాచర్ల : మొక్కలు నాటి అధికారులు చేతులు దులుపుకుంటున్నారని, వాటిని బతికించే బాధ్యత కూడా తీసుకోవాలని ఎంపీపీ రెడ్డి లక్ష్మీదేవి పేర్కొన్నారు. వెలుగు కార్యాలయం సిబ్బంది ఆధ్వర్యంలో రాచర్ల ఫారం గ్రామ సమీపాన మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలునాటాక, నిర్లక్ష్యంగా వదిలేయడం సరైన పద్ధతి కాదన్నారు. మొక్కల పెంపకం, రక్షణను అందరూ బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ షేక్ నాయబ్ రసూల్, సర్పంచ్ బంధం శకుంతల, జన్మభూమి కమిటీ మండల సభ్యులు సూరా పాండురంగారెడ్డి పాల్గొన్నారు.



డ్వాక్రా మహిళలతో మాట్లాడుతున్న ఏపీఎం హనుమంతరావు



డీవీ రమణారెడ్డిని సన్మానిస్తున్న జెడ్పీటీసీ నాగరాజు

నేడు శాఖవరానికి పలువురు ప్రముఖుల రాక

శాఖవరం(వలేటివారిపాలెం): వలేటివారిపాలెం మండలంలోని శాఖవరంలో నూతనంగా నిర్మించనున్న కళ్యాణమండపం శంఖుస్థాపన కార్యక్రమానికి శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎంఎల్‌సి కరణం బలరాం, కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు,మాజీ ఎమ్మెల్యే దివిశివరాం, అమెరికాదేశంలోని తానా రాష్ట్ర ప్రెసిడెంట్ జయరాంలతో తదితరులు ప్రముఖులు హాజరుకానున్నట్లు ఆ గ్రామ టిడిపి నాయకుడు గడ్డం వెంకట్రావు తెలిపారు. ఆ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి రావాలని ఆయన తెలియజేశారు.

దాతల సాయంతోనే పాఠశాలల అభివృద్ధి

లింగసముద్రం: దాతల సహకారంతో పాఠశాలలు అభివృద్ధి చెందుతాయని మండలంలోని వీఆర్‌కోట జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు తన్నీరు బాలాజీ చెప్పారు. గురువారం హైస్కూల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పంగా చెన్నపనాయుడు ఈ ఏడాది మార్చి పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు 2వేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. పేద విద్యార్థులైన ధనూష, భార్గవి, చిన్నల చదువులకు సహకరించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని దాత చెన్నపనాయుడు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లింగసముద్రం పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వంకాయలపాటి మాల్యాద్రి విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి ప్రమీల, సర్పంచ్ జయమ్మ, ఎస్‌ఎంసి ఛైర్మన్ రామారావు, టీడీపీ నాయకులు బి.కొండపనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పక్కా గృహాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు ఇప్పించాలని ఎమ్మెల్యే పోతులకు వినతిపత్రాలు

గుడ్లూరు: పక్కాగృహాలు, వృద్ధాప్య పింఛన్లు, రేషన్‌కార్డులు ఇప్పించాలని మండలంలోని గుండ్లపాలెం గ్రామస్థులు కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావుకు వినతి పత్రాలు అందజేశారు. మండలంలోని గుండ్లపాలెం, పరకండపాడు గ్రామాలలో ఎమ్మెల్యే పోతుల రామారావు స్థానిక సమస్యలు తెలుసుకునేందుకు గురువారం పర్యటించారు. ఎన్నిసార్లు అర్జీలు పెట్టినా పింఛన్లు మంజూరు కాలేదని గ్రామానికి చెందిన 8 మంది వృద్ధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. పక్కా గృహాలు, పింఛన్లు, రేషన్‌కార్డులు తప్పనిసరిగా మంజూరు చేయిస్తానని ఎమ్మెల్యే పోతుల రామారావు వారికి హామీ ఇచ్చారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జయలక్ష్మి ఆధ్వర్యంలో స్థానిక అంగన్‌వాడీ కేంద్రాలలో ఏర్పాటు చేసిన అన్నప్రసన్నం, సీమంతాల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విమర్శించారు. బాలింత మహిళలు గర్భిణీ మహిళలు ప్రతి రోజూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు బాగుందని పోతుల రామారావు సంతృప్తి వ్యక్తం చేశారు. స్థానిక రైతులను పంటల సాగుపై వివరాలు అడిగి సేకరించారు. అనంతరం పరకండపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ప్రసంగించారు. స్థానికులు కొందరు ఆర్టీసి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కేపిఎన్ రోడ్డు నుంచి పరకండపాడు గ్రామానికి రెండున్నర కిలోమీటరు రోడ్డు నిర్మించాలని గ్రామస్థులు కోరడంతో బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, టిడిపి నాయకులు వలేటి వెంకటనరసింహం, మండల టిడిపి అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, గుండ్లపాలెం గ్రామ సర్పంచ్ బొబ్బూరి నాగేశ్వరరావు, సహకార సొసైటీ అధ్యక్షులు పూసపాటి సుబ్బరాజు, ఎంపిడిఓ శ్రీనివాసులు, ఏవో గీతాప్రకాష్, పోతుల ప్రసాద్, పశువైద్యాధికారి శ్రీకాంత్, పువ్వాడి వేణు, కోకా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



అర్జీలను తీసుకుంటున్న ఎమ్మెల్యే పోతుల



రైతుల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిఓ

రైతులందరూ సహకరించాలి : ఆర్డీవో

శాఖవరం(వలేటివారిపాలెం): రాళ్ళపాడు ఎడమకాలువ పొడిగింపునకు రైతులందరూ సహకరించాలని కందుకూరు ఆర్డిఓ మల్లిఖార్జునరావు తెలిపారు. మండలంలోని శాఖవరంలో గురువారం తహసీల్దార్ ఎస్‌వి సుబ్బారావుతోకలిసి ఆర్డిఓ మల్లిఖార్జునరావు రైతులతో అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు.రైతుల సమావేశంలో ఆర్డిఓ మాట్లాడుతూ శాఖవరంలో 35 మంది రైతుల పొలాలలో గుండా 15 ఎకరాలలో ఎడమకాలువ పనులు సాగనున్నట్లు తెలిపారు. రాళ్ళపాడు ఎడమ కాలువకు పొలం ఇచ్చిన రైతులందరికి ప్రభుత్వం నుండి పరిహారం అందించనున్నట్లు తెలిపారు. ఎడమ కాలువ పనులు పూర్తయితేవరి పుష్కలంగా పండే అవకాశం ఉందన్నారు. రాళ్లపాడు ఎడమకాలువ వలన కాలువ పక్కనున్న పొలాలు రైతులు కూడా పంటలు పండించుకోవచ్చునన్నారు. ఆ కాలువ నుండి చెరువులోకి నీరు చేరి చెరువు కింద ఆయకట్టు రైతులు వరి పండించుకోవచ్చునని ఆయన తెలిపారు. రైతులందరూ సహకరిస్తే వారి జీవితాలలో వెలుగులు ప్రసారమవుతాయని తెలిపారు.నేటి నుండే సర్వేపనులు ప్రారంభించాలని సర్వేయరుకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎస్‌వి సుబ్బారావు ఇరిగేషన్ డీఈ హజరత్తయ్య, వ్యవసాయశాఖ ఇన్‌ఛార్జ్ ఏడిఏ నాగరాజు రైతులు పాల్గొన్నారు.

రేపు ట్రాన్స్‌పోర్ట్ ఎల్ఎల్ఆర్ మేళా

కందుకూరు : నాన్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవింగ్ లైసెన్సు పొంది ఏడాది పూర్తయిన ఆటో డ్రైవర్లకు ట్రాన్స్‌పోర్ట్ ఎల్ఎల్ఆర్ జారీ చేసేందుకు ఈనెల 19న స్థానిక రవాణా శాఖ కార్యాలయంలో ప్రత్యేక మేళా నిర్వహిస్తున్నట్లు కందుకూరు ఎంవిఐ రత్నసాగర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నాన్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవింగ్ లైసెన్సు ఉండి 20 సంవత్సరాల వయస్సు దాటిన వారందరికీ విద్యార్హతతో నిమిత్తం లేకుండా లైసెన్స్‌లు జారీ చేసేందుకు ఈ మేళా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 8వ తరగతి విద్యార్హత లేదా నోటరీ సర్టిఫికేట్ తీసుకుని వచ్చి లైసెన్స్ పొందవచ్చునని ఆయన తెలిపారు. ఒరిజినల్ డ్రైవింగ్ లైసెన్సు నకలు, ఆధార్ కార్డు నకలు, విద్యార్హత స్వీయ ధృవీకరణ, 2 పాస్‌పోర్టు సైజు ఫోటోలతో , 1ఎ డాక్టర్ సర్టిఫికేట్ తీసుకుని వచ్చి ఈ మేళాలో డ్రైవింగ్ లైసెన్సు పొందవచ్చునని ఆయన తెలిపారు.

లబ్ధిదారులు త్వరగా మరుగుదొడ్లు నిర్మించుకోవాలి

లింగసముద్రం: మండలంలో మరుగుదొడ్ల నిర్మాణాలను లబ్దిదారులు త్వరగా నిర్మించుకోవాలని ఎంపిడిఓ వై.మహాలక్ష్మి చెప్పారు. గురు వారం ఆమె యర్రా రెడ్డిపాలెం, ముత్యాలపాడు గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె లబ్దిదారులు మరుగుదొడ్లు త్వరగా నిర్మించుకుంటే బిల్లులు ఎలాంటి జాప్యంలేకుండా చెల్లిస్తామన్నారు. మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు సర్పంచ్‌లు, పంచాయతీ కార్య దర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పర్యవేక్షించాలన్నారు. యర్రా రెడ్డిపాలెంలో 107 మరుగుదొడ్లకు గాను 60 మరుగుదొడ్లు నిర్మించారని, ముత్యాలపాడు గ్రామంలో 125 మరుగుదొడ్లకు గాను 75 మరుగుదొడ్లు నిర్మించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కేబి చెన్నయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు లోమడ ప్రసాదు, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పదవి నుంచి తొలగించాలి

కందుకూరు : ఎస్సీ, ఎస్టీలను అవమానపరుస్తూ వ్యగ్యంగా వ్యాఖ్యానించిన ఆదినారాయణ రెడ్డిని మంత్రి పదవినుండి తొలగించాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు ఉచ్చులూరి సుబ్బారావు, గౌడపేరు జక్రయ్య, గౌడపేరు నాగరాజు, మాలకొండయ్య తదితరులు ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. మంద కృష్ణమాదిగను విమర్శించే నైతికత మంత్రి ఆదినారాయణ రెడ్డికి లేదని తక్షణం ఆయన క్షమాపణ చెప్పాలని వారు కోరారు.

ఎంపీ మేకపాటిని కలిసిన కరేడు గ్రామస్థులు

ఉలవపాడు(కందుకూరు): నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డిని మండలంలోని అన్ని పార్టీలకు చెందిన దాదాపు వంద మంది కరేడు గ్రామ స్థులు, నాయకులు నెల్లూరులోని ఆయన నివాసంలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా వారు కరేడు ర్యాంపు వద్ద మేజర్ పంచాయతీ అయిన కరేడుకు వెళ్లే రహదారి డివైడర్ గ్యాప్‌ను మూసివేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని మూసివేయడం వలన మేము సింగరాయకొండ నుంచి కొలాూరుపాడు అండర్ బైపాస్ బ్రిడ్జి గుండా ఉలవ పాడు మీదుగా కరేడు రావాలంటే 22 కిలో మీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని మాకు కరేడు ర్యాంపు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి మా సమస్యను పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకు వెళ్ళినట్లు వైయస్సార్ టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కేశవరపు జాలిరెడ్డి చెప్పారు. ఈ సమస్యను పరిష్కరించాలని ఆయనకు వినతిపత్రాన్ని అందజేశారు. వెంటనే ఎంపీ మేకపాటి నేషనల్ హైవే అథారిటి ప్రాజెక్టు డైరెక్టర్ ఏవి రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. ఎంపీని కలిసిన వారిలో గ్రామ తెదేపా కన్వీనర్ పి.శ్రీని వాసులు, ఎంపిటీసి సుందరమ్మ, గ్రామ స్థులు బుర్ల గోపాల్‌రెడ్డి, స్వర్ణ పరంధామరెడ్డి, రామిశెట్టి శ్రీనివాసులు, ఆళ్ళ సుబ్బారెడ్డి, బొడ్డు సుందరామిరెడ్డి, వాకా రామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మంచిరాజు జ్ఞానేశ్వరరావు, బోమిరెడ్డి రామి రెడ్డి, శరబారెడ్డి ఉన్నారు.

గురువారం సాయంత్రం కరేడు ర్యాంపు వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టవల్సిన ప్రాంతాన్ని నేషనల్ హైవే అథారిటి ప్రాజెక్టు డైరెక్టర్ ఏవి రావు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ నెల్లూరు ఎంపి రాజమోహన్‌రెడ్డి సూచనల మేరకు ఇక్కడకు వచ్చానని ఇక్కడ అండర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తానని చెప్పారు. అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి పూర్తయ్యే దాకా ఇక్కడ డివైడర్ గ్యాప్‌ను మూసివేయరని ఆయన గ్రామస్థులకు తెలిపారు.



ఎంపీకి సమస్యను వివరిస్తున్న కేశవరపు జాలిరెడ్డి, కరేడు గ్రామస్థులు

నేడు డివిజనల్ యువజనోత్సవాలు

వలేటివారిపాలెం: కందుకూరు ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం డివిజన్ స్థాయి యువజనోత్సవాలు జరుగునని వలేటి వారిపాలెం ఎంపిడిఓ విజయ్‌శేఖర్ తెలిపారు. ఆ యువజనోత్సవాలకు 15 నుండి 29 ఏళ్ళ వయస్సు కలిగిన వారు మాత్రమే అర్హులన్నారు. గ్రూపులో ఫోక్‌డ్యాన్స్, ఫోక్‌సాంగ్స్, వన్ యాక్టివ్‌ప్లే, క్లాసికల్ డ్యాన్స్,ఇన్‌స్టెమెంట్ తదితర కార్యక్రమాలు జరుగునున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన యువకులు యువజనోత్సవాల కార్యక్రమంలో పాల్గొన వచ్చునని ఎంపిడిఓ విజయ్‌శేఖర్ తెలిపారు.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

కందుకూరు : కందుకూరు పట్టణ పరిధిలో పనిచేస్తున్న అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్‌కి పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని, ఫిబ్రవరి నుండి ఇంటి అద్దెలు, కాండ్‌మెంట్స్, కట్టెల బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎం. మనోజ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇంటి అద్దెలు నెలలతరబడి బకాయిలు ఉన్న ఇంటి ఓనర్లు వర్కర్స్‌ని ఇబ్బంది పెడుతున్నందున వెంటనే చెల్లించాలని, మే నెలలో రావాల్సిన వేతనాలను కూడా ఇవ్వాలని ఆమె కోరారు.

నేడు ప్రధానోపాధ్యాయుల సమావేశం

వలేటివారిపాలెం: వలేటివారిపాలెం ఎమ్మార్సీలో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రధానోపాధ్యాయుల సమావేశం జరుగునని ఇన్‌చార్జ్ ఎంఈఓ కాంతారావు చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకుల ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, ఎస్ఎంసి ఖాతా జెరాక్సు కాపీలతో హాజరు కావాలన్నారు. ఈ నెల 22నుండి అన్నీ పాఠశాలల్లో గ్యాస్‌పైనే వంట తయారు చేయాలని డీఈవో ఆదేశించారని, గ్యాస్ సిలెండర్లను ఎస్ఎంసి నిధుల నుండి కొనుగోలు చేయాలని, గ్యాస్‌పై వంట తయారు చేయని నిర్వాహకులు, హెచ్‌ఎంలపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

నేడు వలేటివారిపాలెం మండలంలో ఎమ్మెల్యే రామారావు పర్యటన

వలేటివారిపాలెం: మండలంలోని శాఖవరం, కొండసముద్రం, కూనిపాలెం, నేకునాంపురం గ్రామాలలో శుక్రవారం కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు పర్యటించనున్నట్లు ఆయన సోదరుడు హరిబాబు తెలియజేశారు. ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకోనున్నట్లు ఆయన తెలియజేశారు.



ఎన్టీఆర్‌కు నివాళులర్పిరిస్తున్న రాజా మాష్టారు తదితరులు

పేద ప్రజలకు కల్పతరువు ముఖ్యమంత్రి సహాయనిధి

కందుకూరు: పేద ప్రజలకు, ఎన్టీఆర్ వైద్యసేవ పరిధిలో లేని వ్యాధులకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయినిగా పనిచేస్తున్నదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కందుకూరులోని నాయకత్వ శిక్షణ శిబిరం డైరక్టర్ దాసరి రాజా మాష్టర్ పేర్కొన్నారు. సామాన్యులు వైద్యఖర్చుల కోసం ఆర్థిక కష్టాలు ఎదుర్కోకూడదన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహాయనిధి ద్వారా ఇతోధికంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. టిడిపి నాయకత్వ శిక్షణ 112వ బ్యాచ్ ప్రారంభ కార్యక్రమంలో గురువారం ఆయన మాట్లాడుతూ సిఫార్సు లేఖలు లేకపోయినా సామాన్యులు సైతం నేరుగా వెళ్లి ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో సంప్రదిస్తే ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నందున నాయకులు, కార్యకర్తలు ఆ దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శిక్షణ శిబిరం కో ఆర్డినేటర్ కాకర్ల మల్లిఖార్జున, శిక్షకులు పసుపులేటి పాపారావు, కృష్ణభరత్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

22నుంచి మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ పైనే వండాలి

లింగసముద్రం: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్‌పైనే వండాలని ఎంఈఓ టిఎల్ కాంతారావు గురువారం చెప్పారు. శుక్రవారం లింగసముద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం జరుగుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు రెండు ఫొటోలు, ఆధార్‌కార్డు, ఎస్‌ఎంసి , బ్యాంకు పాస్‌పుస్తకం తీసుకొని తప్పక హాజరు కావాలన్నారు. ఎస్‌ఎంసి, బ్యాంకు ఖాతాలలోని డబ్బుల ద్వారా గ్యాస్ కనెక్షన్లకు డిపాజిట్లు చెల్లించి శనివారం లోగా రిజిష్టర్ చేయించాలని చెప్పారు.

మౌనికకు న్యాయం చేయాలని వినతి

కందుకూరు : తన భర్తతో కలిసి జీవించే అవకాశం కల్పించాలని కందుకూరులో ఐదు రోజులుగా మౌన దీక్ష చేస్తున్న మౌనికకు న్యాయం చేయాలని కోరుతూ మహిళా సంఘాల ప్రతినిధులు, మౌనిక స్వగ్రామ మైన రావులకొల్లు గ్రామస్తులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు. డిఎస్‌పి కె.ప్రకాశరావుని కలిసి వినతిపత్రం అందజేశారు. మౌనిక చేస్తున్న పోరాటంలో న్యాయం ఉందని ఆమెకు న్యాయం చేసేం దుకు పోలీసులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల బాధ్యులు వల్లూరు వసంతలక్ష్మి, ఎస్.రావమ్మ తదితరులు పాల్గొన్నారు.

దళితులను అవమానించడం తగదు

వలేటివారిపాలెం: స్వాతంత్ర్య వేడుకలలో మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులకు చదువురాదు, శుభ్రం తెలియదని మాట్లాడడం తగదని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జలదంకి నరసింగరావు ఒక ప్రకటనలో ఖండించారు. తెలుగుదేశం ప్రభుత్వం దళితుల పట్ల వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. మంత్రి ఆదినారా యణరెడ్డి దళితులను హేళనచేసి మాట్లాడడం మానుకోవాలన్నారు.

ఎట్టకేలకు మంచినీటి ట్యాంకు వద్ద బోరుకు మరమ్మతులు

లింగసముద్రం: కందుకూరు శాసనసభ్యులు పోతుల రామారావు, ఆర్డిఓ జి.మల్లిఖార్జునరావు ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు లింగసముద్రంలోని మంచినీటి ట్యాంకు వద్ద ఏర్పాటు చేసిన బోరుకు మరమ్మతులు నిర్వహించారు. కందుకూరు ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ కె.వేణుగోపాల్‌రావు ఏఈ రవిచంద్రకుమార్‌లు గురువారం మంచినీటి ట్యాంకు వద్ద మరమ్మతులు నిర్వహించిన అనంతరం పైప్‌లైన్లు ఏర్పాటు చేసి ట్యాంకుకు కనెక్షన్ ఇచ్చారు. అనంతరం వాకమళ్ళవారిపాలెం ట్యాంకు వద్ద ఉన్న బోరును పరిశీలించారు. ఈ బోరుకు మోటారు ఏర్పాటు చేసి



బోరుకు మరమ్మతులు చేసిన దృశ్యం

బోరులోని నీటిని ట్యాంకుకు ఎక్కించి నీటి సరఫరా చేయాలని టిడిపి నాయకులు బి.రాఘవ, జంపాలవారిపాలెం ఎస్సీ కాలనీవాసులు కె.మనోహర్, ఇంకా పలువురు యువకులు, పెద్దలు డీఈ వేణుగోపాల్‌ను కోరారు. తాము మంచినీటికి ఇక్కట్లు పడుతు న్నామని తమకు ట్యాంకు ద్వారా నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకో వాలని కోరారు. అయితే ఈ బోరు ప్రవేటు వ్యక్తులకు చెందినదని ఈ బోరును ద్వారా నీటి సరఫరా చేసేందుకు పంచాయతీ వారు చొరవ తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ సమస్య పరిష్కారమైతే బోరు ద్వారా ట్యాంకుకు నీటిని సరఫరా చేస్తామన్నారు. ఈ సందర్భంగా డీఈ వేణు గోపాల్‌రావు లింగసముద్రం, వాక మళ్ళవారిపాలెం గ్రామాలలో గతంలో నిర్వహించిన పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు.

రైతులు వెంటనే అభ్యంతరాలను తెలియజేయండి : ఆర్డీవో

లింగసముద్రం: రాళ్ళపాడు ఎడమ కాలువ పొడిగింపు పనులలో భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులు తమ అభ్యంతరాలను రెవిన్యూ అధికారులకు అందజేయాలని కందుకూరు ఆర్డిఓ జి మల్లిఖార్జునరావు కోరారు. మండలంలోని మాలకొండరాయునిపాలెం, వీఆర్‌కోట గ్రామాలలో ఎడమ కాలువ పొడిగింపు భూసేకరణ అధ్యయన కమిటీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్‌కోటలో 21.87 ఎకరాలు, మాలకొండరాయునిపాలెంలో 6.70 ఎకరాలను కాలువ పొడిగింపు భూములను సేకరించారని చెప్పారు. ఈ భూములకు సంబంధించిన రైతులు రెవిన్యూ రికార్డులలో వారిపేర్లు నమోదు చేయించుకొని నష్టపరిహారం పొందాలన్నారు. ఎలాంటి జాప్యం లేకుండా ఈ విషయమై రైతులు అధికారులను సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ టి.వెంకటేశ్వరరావు, ప్రాజెక్టు డీఈలు ఎస్.శ్రీనివాసమూర్తి, కెఎల్ రమేష్, డిప్యూటీ సర్వేయర్ లక్ష్మి, వీఆర్వో సునీత తదితరులు పాల్గొన్నారు.

ఆసక్తి ఉన్న రంగంలో ప్రణాళికాబద్ధ కృషితో ఉన్నత అవకాశాలు

కందుకూరు : పరిశ్రమ పోకడలకు అనుగుణంగా విద్యార్థులు ఆసక్తిని బట్టి తమ ప్రాధాన్యరంగాలను ఎంచుకుని ప్రణాళికాబద్ధంగా కృషిచేస్తే మార్కెట్‌లో విరివిగా ఉన్న అవకాశాలను సులభంగా అందిపుచ్చుకో వచ్చునని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల ట్రెజరర్ కంచర్ల శ్రీకాంత్ విద్యార్థులకు సూచించారు. గురువారం ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంబిఏ, ఎంసిఏ తరగతుల ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇన్నోవేటివ్ సొసైటీ ఆఫీసర్ గొట్టిపాటి హరికృష్ణ, ఎంబిఏ, ఎంసిఏ విభాగాధిపతులు ఎన్. ప్రసాదు, ఎంఎం రాయుడులతో పాటు అధ్యాపక సిబ్బంది జగదీష్‌కృష్ణ, గురుబ్రహ్మ తదితరులు పాల్గొన్నారు.

● సినిమాలు

కందుకూరు

రాజ్	- ఫిదా
యువరాజ్	- గౌతమ్‌నంద
ప్రశాంతి	- నక్షత్రం
కోటేశ్వర	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవ స్క్రీన్-1	- జయ జానకి నాయక
రాఘవ స్క్రీన్-2	- లై



ఏరియా హాస్పటల్‌లో రోగులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

కందుకూరు : ఆంధ్రప్ర దేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఎపియుడ బ్ల్యుజె) 60వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యూనియన్ కందుకూరు శాఖ ఆధ్వర్యంలో గురువారం పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. రాష్ట్రప్రధాన కా ర్య దర్శి ఐ.వి.సుబ్బారావు పిలుపుమేరకు కందుకూరు ఏరియా హాస్ప టల్‌లోని రోగులకు, స్థానిక స్వర్ణ స్వయంకృషి మానసిక దివ్యాంగుల పాఠశాలలోని దివ్యాంగ చిన్నారులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్య దర్శి కె.హరిబాబు, ఎం.కిష్టాఫర్, బాజీవలి, వాసు, రమణారెడ్డి, విశ్వ నాథ్, రాము, ప్రభాకర్, ఆనంద్, విజయ్, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

కందుకూరు : రాజ్యాంగ సవరణ జరగనిదే వర్గీకరణ సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయటం హర్షణీయమని మాల మహానాడు నాయకులు శీలం మధుసూదనరావు, గేరా మనోహర్, మేడికొండ ప్రభుదాస్, బొట్లగుంట శ్రీనివాసులు, చనమాల ప్రసాద రావు, కందుల మాలకొండయ్య, చనమాల వాసు తదితరులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రెండు దశాబ్ధాలుగా దళితుల మధ్య విబేధాలకు ఆస్కారం కలిగించిన ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణ అంశానికి ముగింపు పలికేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టతనివ్వటం ఆనందదాయకమన్నారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

లింగసముద్రం: లింగసముద్రం మండలంలో ఎస్టియు ఏపి కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలోని పెదపవని ఉర్దూ పాఠశాలలో మండల బాధ్యుడు ఎస్‌కె హబీబుల్లా అధ్యక్షతన మండల సబ్‌కమిటీ సమావేశం జరిగింది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో కొందరు ఎస్టీయు కార్యవర్గ సభ్యులు వెళ్లిపో వడంతో వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేశారు. ఎస్టీ యు మండల ప్రధాన కార్యదర్శిగా పులి బ్రహ్మయ్య, ఆర్థిక కార్యదర్శి పివి రమణరావు, ఉపాధ్యక్షుడు మాధవరావు, జిల్లా కౌన్సిలర్ పి.బుచ్చయ్యలు ఎంపికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.ఆదినారాయణ, జిల్లా అధ్యక్షుడు చల్లా శ్రీనివాస రావు, మండల ఉపాధ్యక్షుడు నర్రా రామయ్య ఎన్నికయ్యారు.

మున్సిపల్ కార్మికుల చలో విజయవాడ జయప్రదం చేయండి

కందుకూరు : మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈనెల 22న నిర్వహించతలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు డివిజన్ నాయకులు కోరారు. మున్సిపల్ కార్మికులతో కలిసి ఛలో విజయవాడ గోడపత్రికలను గురువారం సిఐటియు డివిజన్ కార్యదర్శి ఎం. మనోజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు 279 జిఓను, టెండర్లుని రద్దు చేయాలని స్కిల్డ్ సెమీ స్కిల్డ్ కార్మికులను , సమాన పనికి సమాన వేతనం ఇవ్వటంతో పాటు కాంట్రాక్టు కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ప్రతి నెలా 3,4 తేదిలలోగా జీతాలు చెల్లించాలన్న డిమాండ్లతో ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై నెల జీతాలు అందక మున్సిపల్ కార్మికులందరూ ఇబ్బందులు పడుతున్నారని, తక్షణం జీతాలు విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

మైనారిటీ కార్పొరేషన్ సేవలపై అవగాహనకు రేపు సదస్సు

కందుకూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ కార్పోరేషన్ ద్వారా ముస్లిం యువతీ యువకులకు అందుతున్న వివిధ రకాల శిక్షణలు, ఉపాధి కల్పన అవకాశాలపై అవగాహన కల్పించేందుకు ఈనెల 19న సదస్సు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ మాజీవైస్ ఛైర్మన్ షేక్ జమీల్ బాషా, షేక్ సలాం, షేక్ రఫి, ఖాదర్‌బాషాలు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఇస్లాంపేటలోని షాదీఖానాలో 19న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే ఈ సదస్సులో రాష్ట్ర మైనారిటీ కార్పోరేషన్ డైరక్టర్ కపిల్‌బాషా పాల్గొని కార్పోరేషన్ ద్వారా అమలవుతున్న కార్యక్రమాలను యువతీయువకులకు వివరించటంతో పాటు వారి సందేహాలకు సమాధానాలిస్తారని వారు తెలిపారు. కార్పోరేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ సయ్యద్ సిరాజుల్లా కూడా ఈ సదస్సుకి హాజరవుతున్నందున ముస్లిం యువతీ యువకులు అధికసంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవటం ద్వారా జయప్రదం చేయాలని వారు కోరారు.

విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన

సింగరాయకొండ రూరల్: పాత సింగరాయకొండ గ్రామంలో విద్యార్థులకు ఆరోగ్యంపై అవగాహన గురువారం కల్పించారు. ఆరోగ్య పర్యవేక్షకులు సయ్యద్ మసూద్‌అలీ మాట్లాడుతూ గ్రామస్తులకు పునరుత్పత్తి గురించి అవగాహన కల్పించామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్యంపై సూచనలు చేశారు. కార్యక్రమంలో రిమ్స్ విద్యార్థులు కె.మేఘన, రత్న, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు చంద్రన్న బీమాపై శిక్షణ

టంగుటూరు : చంద్రన్న బీమా యోజన పథకంలో రెండవ విడతలో కొత్తగా సభ్యులను చేర్పించడం, పాతవారి రెన్యువల్స్ శిక్షణ కార్యక్రమం పంచాయతీ కార్యలయ ఆవరణలో శుక్రవారం మధ్యాహ్నం 3గం.లకు జరుగుతుందని వెలుగు ఏపీఎం తూమాటి రాజారావు గురువారం చెప్పారు. టంగుటూరు పంచాయతీ పరిధిలోని గ్రామైక్య సంఘాల అధ్యక్షులు, బుక్‌కీపర్సు, శిక్షకులు మాత్రమే ఈ శిక్షణకు హాజరు కావాలన్నారు. పంచాయతీలో జరగాల్సిన చంద్రన్న బీమా యోజన పథకం చేర్పులు, రెన్యువల్స్‌పై వీరికి శిక్షణ ఇస్తారని తెలిపారు. డీఆర్‌డీఏ డీఆర్‌పీ నరసింహారావు సారథ్యంలో ఈశిక్షణ జరుతుందని, సంబందిత సిబ్బంది శిక్షణకు హాజరుకావాలని కోరారు.

మంత్రిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

పొన్నలూరు: దళితులను కించపరుస్తూ మాట్లాడి రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం మండల వైసీపీ ఎస్సీ సెల్ కన్వీనర్ గోచిపోతల రామయ్య, ముఖ్య నాయకులు విలేకరుల సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మాట్లాడుతూ బాధ్యతగల మంత్రి స్థానంలో ఉన్న ఆదినారాయ ణరెడ్డి దళితులనుద్దేశించి అలా మాట్లాడడం సరికాదన్నారు. ఆయన అహం కా రానికి నిదర్శనమన్నారు. సబ్‌ప్లాన్ నిధులు దళితుల కోసం ఖర్చు చేయకుండా ప్రభుత్వం దారిమళ్లించిందన్నారు. మంత్రి ఆదినా రాయణరెడ్డిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ వెంకటేశ్వరరెడ్డి, మాజీ కన్వీనర్ బెజవాడ వెంకటేశ్వర్లు, మండల ప్రచార కమిటీ అధ్యక్షులు గోపా ల్‌రెడ్డి, మర్రిపూడి మండల ఎస్సీ సెల్ అ.ధ్యక్షులు సాల్మాన్, పిల్లి తిరుపతిరెడ్డి, న ల్లూరి వెంకట్రావు, కె మాలకొండయ్య పాల్గొన్నారు.

మహాప్రస్థానాలకు మహర్దశ

- రూ.4కోట్లతో శ్మశాన వాటికల అభివృద్ధి
- తొలగనున్న ఇక్కట్లు

మర్రిపూడి : మనిషి పుట్టుకకు ఎంత ప్రాధాన్యత ఉందో.. మరణానికీ అంతే ప్రాధాన్యత ఉంది. గతంలో అంతిమ సంస్కారంలో పాల్గొనేందుకు వచ్చిన బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇక ఆ బాధలు పడకుండా దహన సంస్కారాలు సాఫీగా పూర్తి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం స్మశాన వాటికలను అభివృద్ధి చేస్తోంది.

పలుగ్రామాల్లో శ్మశాన వాటికలు అక్రమణలకు గురై ఉన్నాయి. మరికొన్ని గ్రామాలల్లో దారి, డొక్క లేక రోడ్ల పక్కనే అంతిమ సంస్కారాలు నిర్వహించాల్సి వచ్చేది. శ్మశాన వాటికలు లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మహాప్రస్థానాలకు ఆధునిక శోభను సంతరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. ఆ మేరకు ఎమ్మెల్యే డాక్టర్ డోలా బాలవీరాంజనేస్వామి మండలంలోని 40 స్మశాన వాటికల అభివృద్ధికి రూ.4కోట్లు నిధులు మంజూరు చేశారు. దీంతో ఆయా గ్రామాలలో శ్మశాన వాటికల అభివృద్ధి పనులు చురుకుగా జరుగుతున్నాయి. రామాయపాలెం, అగ్రహారం, కెల్లంపల్లి, జువ్వికుంట, రాజుపాలెం, జగ్గాలపల్లి, అయ్యప్పరాజుపాలెం గ్రామాలలోని హిందూ స్మశాన వాటిక నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయి.

మృతదేహాలను దహనం చే సేందుకు అవసరమైన ఇనుపచాంబర్లను ఏర్పాటు చేయాల్సి వుంది. ఇటీవల ప్రభుత్వం జీఎస్టీని అమలు చేస్తుండడంతో ధరలు పెరిగినందున ఇనుపచాంబర్లు కొనుగోలులో జాప్యం జరుగుతోంది. ఇప్పటికే అందుకు అవసరమైన శాశ్విత కట్టడాలను పూర్తిచేశారు. గార్లపేట, కూచిపూడి, వేమవరం, ధర్మవరం గ్రామాలలోని 6 శ్మశాన వాటికల పనులు ప్రారంభించాల్సి ఉంది. రావెలవారిపాలెం, కెల్లంపల్లి, అగ్రహారం, రేగలగడ్డ, కూచిపూడి గ్రామాలలో స్మశాన వాటికలు వాగు పోరంబోకు భూమిలో ఉండడం వల్ల అధికారులు నుంచి అనుమతి లభించలేదు. మిగిలిన 29 శ్మశాన వాటికల అభివృద్ధి పనులు వివిధ దశల్లో ఉన్నాయని పంచాయతీ రాజ్ ఏఈ డి. దాసు తెలిపారు. మృతి చెందిన వారి బంధువులు అంతిమ సంస్కారాల కోసం వేచి ఉండేందుకు విశ్రాంతి శాల, ప్రహరీగోడ నిర్మాణపనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని వివరించారు. ముఖ్యంగా రాజుపాలెం గ్రామంలో కొద్దిపాటి వర్షం కురిసినా శ్మశాన వాటికకు వెళ్లేందుకు అవకాశం లేకుండా ఉండేది. దీంతో పొదిలి-టంగుటూరు రహదారి పక్కనే అంతిమ సంస్కారాలు చేసేవారు. రూ.10లక్షల నిధులతో శ్మశాన వాటికను అభివృద్ధి చేయడంతో పాటు రహదారి సౌకర్యం కల్పించడంతో ఆ గ్రామస్థుల ఇక్కట్లు పూర్తిగా తొలగిపోనున్నాయి. మొత్తం మీద మనిషి చివరి మజిలి సాఫీగా సాగేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు అభినందనీయం. దీంతో పాటు మహాప్రస్థానాలను వివిధ రకాల పూలమొక్కలతో ఉద్యానవనాలుగా తీర్చిదిద్ది శ్మశాన వైరాగ్యం కనిపించకుండా ఉండేందుకు ఆయా గ్రామాల ప్రజలు చొరవ చూపేందుకు సిద్ధమవుతున్నారు.


బీరువాను అందజేస్తున్న ఎంఈవో

పాఠశాలకు బీరువా బహూకరణ

సింగరాయకొండ రూరల్: పట్టణంలోని స్థానిక విద్యా వనరుల కేంద్రంలో గురువారం ఎంఈవో బీ.శివన్నారాయణ దాతల సహకారంతో బీరువాను పాత సింగరాయకొండ ప్రభుత్వ పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువుకునేందుకు పాఠశాలలో అన్ని సౌకర్యాలు కలిగి ఉండాలని కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు ముందుకు సాగాలని దాతల సహకారంతో, గ్రామస్తుల సహకారంతో అభివృద్ధి పరచాలన్నారు. ఈయన వెంట పాతసింగరాయకొండ ప్రధానోపాధ్యా యులు భగీరథరావు, ఉపాధ్యాయ సిబ్బంది నూకసాని శ్రీనివాసులు పాల్గొన్నారు.

అక్షరాస్యత దినోత్సవం గ్రామస్థాయిలో నిర్వహించాలి


మాట్లాడుతున్న నారాయణమ్మ

సింగరాయకొండ: అక్షరాస్యతా దినోత్సవాన్ని సెప్టెంబర్ 9న గ్రామ స్థాయిలో నిర్వహించాలని ఒంగోలు వయోజన విద్యాశాఖ ఉప సం చాలకులు నారాయణమ్మ పేర్కొ న్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాల యంలో గురువారం నిర్వహించిన మండల సాక్షరభారత్ సమీక్ష సమా వేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 20న జరగబోయే ఎన్‌ఓఎస్ పరీక్షలకు ఎంపిక చేసుకున్న అభ్యాసకులందరూ హాజరయ్యేలా చేయాల్సిన బాధ్యతా ఆయా గ్రామ కోఆర్డినేటర్లదేనన్నారు. ఎంపీడీవో షేక్ జమీవుల్లా మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీ నుంచి చదువుకున్న నిరుద్యోగులు తమ పేర్లను నమోదు చేసి కార్యాలయానికి పంపాలన్నారు. వారికి కంప్యూటర్‌కోర్సు, టైలరింగ్, సెల్‌ఫోన్ రిపేరింగ్, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా అక్షరాస్యతా దినోత్సవం గోడపత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ సూపర్‌వైజర్ ఓ నారాయణ, సాక్షరభారత్ మండల కోఆర్డినర్ చిమట సుధాకర్, గ్రామ కోఆర్డినర్లు పాల్గొన్నారు.



నగదు బహుమతులను అందజేస్తున్న దాత ఆనందకుమార్

విద్యార్థులకు నగదు బహుమతులు

పొన్నలూరు : ముప్పాళ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు గ్రామానికి చెందిన దాత పిగిలి ఆనందకుమార్ నగదు బహుమతిని అందజేశారు. పాఠశాలలో పదవ తరగతి పరీక్షలల్లో మొదటి స్థానం పొందిన రాజశేఖర్ ఉన్నత చదువుల కోసం రూ.10,116 చెక్కును, అలాగే ప్రతిభావంతులైన విద్యార్థులకు మరో రూ.3వేలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, క్రమశిక్షణతో ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. భవిష్యత్‌లో విద్యార్థులకు ఆర్థికంగా తనవంతు సహాయాన్ని అందిస్తానని ఆనందకుమార్ తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ కూనం సుశీలమ్మ, సర్పంచ్ సింగమ్మ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

జూనియర్ కళాశాల విద్యార్థులకు దాతల భోజన పథకం

పొన్నలూరు : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాతల సహకారంతో మధ్యాహ్న భోజ నాన్ని గురువారం నుంచి ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల అభివృద్ధి కమిటీ సభ్యులు ముండ్లమూరి వెంకటేశ్వర్లు, కొండపి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి కళాశాలకు వచ్చే విద్యార్థుల సౌకర్యార్థం దాతల సహకారంతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ కోసం రూ.10వేలు, కళాశాలలో విద్యార్థులు నిర్వహించే కార్యక్రమాలకు రూ.4వేల నగదును అందజేశారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు మరింత సహకారం అందిస్తామని ముండ్లమూరి వెంకటేశ్వర్లు ప్రకటించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పల్నాటి వెంకటేశ్వర్లు, అధ్యాపకసిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.


భోజనాన్ని ప్రారంభిస్తున్న దాతలు

ట్రిపుల్ ఐటీకి విద్యార్థిని ఎంపిక

పొన్నలూరు : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పూరిమిట్ల యమున ఒంగోలులోని ట్రిపుల్ ఐటీకి ఎంపికైంది. టెన్త్‌లో 9.3 పాయింట్లు సాధించి ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది.

ఇసుక రీచ్‌ల గుర్తింపు

కొండపి: ప్రభుత్వం ఆథరైజ్డు ఇసుక రీచ్‌లు గుర్తించేదుకు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు గురువారం కొండపి, జరుగుమల్లి మండలాల్లోని మూసీ, పాలేరు తీర గ్రామాల పరిసరాల్లో పరిశీలించారు. మైనింగ్ ఏడీ రామచంద్రరావు, డీడీ నాగమల్లేశ్వరరావు, ఇరిగేషన్ ఈఈ హసన్ ఆలీ, మైనర్ ఇరిగేషన్ ఏఈ రవికుమార్, కొండపి తహసీల్దార్ శ్రీశిల్ప మండలంలోని అనకర్లపూడి, గుర్రప్పడియ, మూగచింతల, సంతనూతలపాడు మండలంలోని మద్దులూరు, వేములపాడు, జరుగుమల్లి మండలంలోని కామేపల్లి, చిర్రికూరపాడు గ్రామాల వద్ద ఏరుల తీరంలో ఇసుక నిల్వలను పరిశీలించారు.

అన్ని చోట్లా ఇసుక తక్కువగా ఉండటం ఏరుల్లో ఎత్తిపోతల, రక్షిత నీటి పథకాల బావులు ఉన్నందున పరిశీలించిన గ్రామాల్లో ఇసుక క్వారీల ఏర్పాటు యత్నాలను అధికారులు విరమిం చుకున్నారని తెలిసింది. ప్రభుత్వం అను మతించే ఇసుక రీచ్‌లు కొండపి, జరుగుమల్లి మండలాల్లో లేవనే నిర్ణయానికి అధికారులు వచ్చారని తెలిసింది.


గుర్రప్పడియ వద్ద మూసీని పరిశీలిస్తున్న అధికారులు

ఆంధ్రజ్యోతి కొండపి
ప్రకాశం ● శుక్రవారం 18 ఆగస్టు 2017
కొండపి । టంగుటూరు । జరుగుమల్లి । సింగరాయకొండ । పొన్నలూరు । మర్రిపూడి

మంత్రి దిష్టిబొమ్మ దహనం

రావెళ్లవారిపాలెం (మర్రిపూడి): మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం రావెళ్లవారిపాలెంలో దళితులు మంత్రి దిష్టిబొమ్మను తగులబెట్టారు. రాష్ట్ర మంత్రి వర్గం నుంచి ఆదినారాయణరెడ్డిని సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. దళితుల పట్ల అమర్యాదగా మాట్లాడిన మంత్రి బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీకాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

సమస్యల నిలయం.. గవదగట్లపాలెం

● రోడ్లు, తాగునీరు లేక అవస్థలు


గ్రామ మట్టిరోడ్డు

సింగరాయకొండ రూరల్: పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్న పాతసింగరాయకొండ పంచాయతీ పరిధిలో గవదగట్లపాలెం సమస్యలకు నిలయంగా మారింది. తరాలు మారుతున్నా గ్రామ ప్రజల తలరాతలు మారలేదు. గ్రామాభివృద్ధి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. తాగునీటి సమస్యను పంచాయతీ పాలకవర్గం పట్టించుకోవడం లేదు. గ్రామంలో సుమారు 210 కుటుంబాలు నివశిస్తున్నాయి. వీరు ఇక్కడ కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం జీవనోపాధి లేక పస్తులు గడుపుతున్న పరిస్థితి నెలకొంది. పభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ఇక్కడ అందడం లేదు.

అభివృద్ధికి దూరం

గ్రామం పొద్దుగూకితే అంధకారంలో ఉంటుంది. వీధిలైట్లు లేకపోవడంతో ఈ గ్రామం చిమ్మచీకట్లో ఉంటుంది. రాత్రిళ్ళు వీధిల్లో తిరగాలన్నా భయం.

రోడ్లు అధ్వానం

గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్తున్నా దశాబ్దాలుగా రోడ్లు సైతం అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పటికీ అంతర్గత రోడ్లు, మట్టిరోడ్లే చినుకు పడిందంటే ఈ దారిన రాకపోకలు కష్టమే. గ్రామాలన్నీ సీసీ రోడ్లతో సుందరంగా తీర్చిదిద్దుతామని అంటున్న నేతలు ఇక్కడ ఒక్క సీసీ రోడ్డు కూడా నిర్మించలేదు. మురుగు నీరు పోయే దారి లేక వాడుక నీరు వీధిల్లో నిలిచి కంపుకొడుతోంది. ఇక వానపడితే రోజులతరబడి నీరు నిలిచి, దోమలు, ఈగల స్థావరంగా మారుతుంది. దీంతో రోగాలబారినపడుతున్నామని, గ్రామాభివృద్ధికి అధికారులు, పాలకులు కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

తాగునీటికీ ఇబ్బందే

రక్షిత మంచినీటి పథకం లేక మేమంతా దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నాం. గ్రామంలో ఉన్న రెండు బోర్లను ఇంటి అవసరాలకు ఉపయోగిస్తున్నాం. తాగడానికి నీరులేక ఇబ్బందులు పడుతున్నాం. ఆర్వో ప్లాంట్ నిర్మించి రక్షిత మంచి నీరు సరఫరా చేయాలి. **- సుబ్బమ్మ**


రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు


మరమ్మతులకు గురైన కుళాయి

సీసీ రోడ్లు వేయాలి

రహదారులు అధ్వానంగా ఉన్నాయి. సీసీ రోడ్లు నిర్మించి, మురుగు కాల్వలు ఏర్పాటు చేయాలి.

- సీహెచ్ అశోక్

వీధిలైట్లు బిగించాలి

వీధిలైట్లు లేవు. పొద్దుపోతే గ్రామంలో చీకట్లు అలముకుంటాయి. పంచాయతీ పాలకులు, అధికారులుగ్రామ అభివృద్ధిని పట్టించుకోవడంలేదు. విద్యుత్, రోడ్లు, తాగునీటి సమస్యను పరిష్కరించాలి. **- ఎస్.రాజు**

త్వరలో రోడ్లు

గ్రామంలో అంతర్గత రోడ్లు మంజూరయ్యాయి. త్వరలోనే రోడ్లతో పాటు, మంచినీటి సమస్య, మురుగు కాలువలు పరిశీలిస్తాం. వీధి దీపాల సమస్య పరిష్కరిస్తాం.

- బ్రహ్మానందరెడ్డి, పంచాయతీ కార్యదర్శి


పుస్తకాలు అందజేస్తున్న దాతలు

పుస్తకాలు, పెన్నుల పంపిణీ

సింగరాయకొండ రూరల్: మండలంలోని పాత సింగరాయకొండ ప్రభుత్వ పాఠశాలలో గురువారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే బూతలపల్లి రామసుబ్బారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మాలకొండారెడ్డి విద్యార్థులకు 800లకు పైగా నోటు పుస్తకాలు, పెన్నులు, విద్యార్థినీ, విద్యార్థులకు కావాల్సిన పరికరాలను ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బహుకరించారు. కార్యక్రమానికి ఎంఈవో బీ శివన్నారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాలకొండారెడ్డి మాట్లాడుతూ వరుసగా గత మూడు సంవత్సరాలుగా పేద విద్యార్థినీ, విద్యార్థులకు మాలపాటి ప్రభాకర్‌రెడ్డి దాతల సహకారంతో పాఠశాలను ఎంతగానో అభివృద్ధి పరిచారని ఆయననున కొనియాడారు. అదేవిధంగా తల్లిదండ్రులు లేని యానాది పిల్లలకు దూర ప్రాంతాల నుంచి బడికొచ్చే క్రమంలో నెలకు వంద రూపాయలు, సైకిళ్లను బహుకరిస్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాలి బొల్లయ్య, ప్రధానోపాధ్యాయుడు వై భగీరథరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ గాజుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయ సిబ్బంది సాంబశివరావు, రాఘవులు, హిమబిందు పాల్గొన్నారు.

బిల్లుల కోసం ఎదురుచూపులు

● ఆరు నెలలుగా అందని వేతనాలు
● సగానికి పైగా పూర్తయిన నీరు - ప్రగతి
● వర్షాలతో సత్ఫలితాలు
● నిండుతున్న కుంటలు


చినకండ్లగుంటలో నీరు- చెట్టులో పూడిక తీసిన కుంట

కొండపి: ప్రభుత్వం ఉన్నత ఆశయంతో వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు నీరు - చెట్టు పేరుతో 2016-17లో, నీరు - ప్రగతి పేరుతో 2017-18 సంవత్సరంలో కుంటలు, చెరువులు లాంటి జలవనరుల్లో పూడిక తీత పనులు చేపట్టింది. వాగులపై, ప్రవహించే నీటికి అడ్డుకట్టులు వేసి చెక్‌డ్యాంలు నిర్మించింది. పనులను ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షించారు. నియోజకవర్గంలో నీరు- చెట్టు కింద దాదాపు 40 కోట్ల రూపాయలకు పైగా పనులు జరిగాయి. కొండపి మండలంలో 80 పనులు ఆరు కోట్ల రూపాయలతో పూర్తయ్యాయి. ఆరు నెలల క్రితం పనులు పూర్తి కాగా, పని చేసిన వారు బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిల్లులు రాని పరిస్థితని అధికారులు చెప్తున్నారు. ఈ ఏడాది నీరు - ప్రగతి కింద కొండపి మండలంలో నాలుగున్నర కోట్ల రూపాయల అంచనాతో 50 పనులు మంజూరు కాగా, 30 పనులు పూర్తయ్యాయి. మిగతావి పురోగతిలో ఉన్నాయి. ప్రస్తుతం అడపాదడపా కురుస్తున్న వర్షాలతో చెరువుల్లోకి, కుంటల్లోకి నీరు చేరుతోంది. రెండు కార్యక్రమాల ద్వారా పూడికతీత పనులు ముమ్మరంగా జరిగినా, బిల్లులు మాత్రం రాలేదని ట్రాక్టర్ల యజమానులు, యంత్రాల వారికి చెప్పలేక బిల్లులు చెల్లించామని కాంట్రాక్టు చేసిన వారు అంటున్నారు. ప్రభుత్వం నీరు - చెట్టు, నీరు - ప్రగతి బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు. వర్షాలు ఎక్కువగా పడకముందే పురోగతిలో ఉన్న పనులను అధికారులు పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

భూసారానికి పచ్చిరొట్ట పంటలు శ్రేయస్కరం

సింగరాయకొండ రూరల్: బింగినపల్లి గ్రామంలో గురువారం మండల వ్యవసా యాధికారి జి.కిషోర్‌బాబు ఆధ్వర్యంలో రైతు లకు గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఏడీఏ నాగరాజు పా ల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రతి రైతు తప్పని సరిగా పచ్చి రొట్ట పంటలు, జీలుగ, పిల్లిపెసర, జనుము సాగు చేయుట వలన భూమి సారవంతంగా తయారై భూమి మెత్తగా గుల్లగా త యారై నీటిని నిలుపుకొని సామర్థ్యం పెరిగి ఆరోగ్యంగా పెరుగుతాయని ఆయన అ న్నారు. జీవన ఎరువులు, జీవన శిలీంధ్ర సాలికాల గురించి రైతులకు తగు సూచ నలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ సంచాలకులు పూర్ణచంద్రరావు, వ్యవసాయ విస్తర ణాధికారి కె రమణయ్య, ఆత్మ సిబ్బంది ఏటీఎం ఫైసీ, ఎంపీఈవో సురేష్, శారద, రైతులు పాల్గొన్నారు.

ఆక్రమణలో చెరువులు

వలేటివారిపాలెం: చుండి, అయ్యావారిపల్లె, అంకభూపాలపురం, బంగారక్కపాలెం, పోకూరు, శాఖవరం, నలదలపూరు తదితర గ్రామాలలో సాగునీటి చెరువులు ఆక్రమణలకు గురవుతున్నాయి. అధికారులు తమకెందుకులే అన్నట్లు వ్యవహరిస్తున్నారు. చెరువుల ఆక్రమణతో నీటి నిల్వల సామర్థ్యం తగ్గి చివరి ఆయకట్టు భూములు రైతులకు నీరందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒక్కో చెరువులో 15 నుంచి 20 ఎకరాల ఆక్రమణలకు గురైనాయి. ప్రజలకు తాగునీరిచ్చే చెరువులు ఆక్రమణలతో కుచించుకుపోతున్నాయి. దీంతో ఆయకట్టు భూములకు నీరందని పరిస్థితి నెలకొంది. అధికారుల కనీస చర్యలు లేకపోవడంతో ఆక్రమణలు మరింత విస్తరిస్తున్నాయి. ఆక్రమణలపై అధికారులు చర్యలు తీసుకోవాలి.

టంగుటూరులో బాలికల గురుకుల పాఠశాల

వేటపాలెం : 2017-18 విద్యాసంవత్సరంలో టంగుటూరులో నూతనంగా మత్స్యకారుల బీసీ బాలికల గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తున్నట్లు వేటపాలెం బీసీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఇనగంటి ప్రసన్నాంజనేయులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో 5, 6 తరగతులు చదు వుతున్న బీసీ బాలి కలందరూ గురుకుల పాఠశాల్లో చేరడానికి అర్హులని తెలియజేశారు. 5వ తరగతిలో 40 సీట్లు, 6వ తరగతిలో 40 సీట్లుతో టం గుటూరులో పాఠశాల ప్రారంభిస్తామ న్నారు. దరఖాస్తు నమూనా, పరీక్ష తేదీ, ఇతర వివరాలకు వేటపాలెం గురుకుల పాఠశాలలో, లేదా 9618880036 నెంబ రులో సంప్రదించాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తహసీల్దార్ కార్యాలయ పనుల పరిశీలన

వెలిగండ్ల(కనిగిరి) : వెలిగండ్ల మండల తహసీ ల్దార్ కార్యాలయ భవన నిర్మాణాలను గురువారం రోడ్లు భవనాల శాఖ కనిగిరి డీఈ సత్యనారాయణ పరిశీలించారు. వెలిగండ్లలో సుమారుగా రూ60 లక్షలతో కార్యాలయ భవనాలు నిర్మాణం వేగవంతంగా సాగుతోంది. కనిగిరి, హనుమంతునిపాడు మండలాల్లోను తహసీల్దార్ కార్యాలయ భవనాలు నిర్మాణాల పనులు వేగవంతంగా సాగుతున్నాయి. ఆర్‌అండ్‌బీ డీఈ సత్యనారాయణ, వెలిగండ్ల ఆర్‌అండ్‌బీ జేఈ పనులను పరిశీలించారు.

ఇంకిన వాగులు

నీటిచుక్క లేక అల్లాడిపోతున్న అన్నదాతలు



నీరు లేక ఒట్టిపోయిన మాకేరు వాగు

కనిగిరి : వరద ప్రవాహంతో కళకళలాడాల్సిన వాగులు వెలవెలబోతున్నాయి. వర్షాకాలంలోనూ అవి ఉనికి కోల్పోయి ఎడారిని తలపిస్తున్నాయి. గత రెండేళ్లగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో వాగుల్లో తడారిపోయింది. దీంతో ఆరుతడి వ్యవసాయం అడుగంటింది. కనిగిరి ప్రాంతంలో చెరువులు అన్నింటికీ వాగులే ఆధారం. వాటి నుంచి విడుదలైన నీటితోనే చెరువుల్లో నీరు చేరుతోంది. వర్షాభావంతో వాగులు, చెరువులు ఎండిపోతున్నాయి. పాలేరు, మాకేరు, మన్నేరు, డొక్కల వాగు తదితర వాగుల ఆధారంగా వ్యవసాయ సాగవుతోంది. సుమారు 100 గ్రామాల్లో వాగులు ఆధారంగా ఎత్తిపోతల పథకాలు, వాగుమోట బావులు ఆధారంగా పంటలు పండించడం రివాజు. అయితే ఈ ఏడాది ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. తాగునీటికి ఈ వాగులు ప్రధాన ఆధారం. కాగా, పొనుగోడు, గార్లపేట, బొమ్మిరెడ్డిపల్లి, రాగిమానిపల్లి, గుండ్లపాలెం, తాళ్ళూరు, యెనిమిరెడ్డిపల్లి, గుడిపాడు, కొత్తపాలెం, బైనపాలెం. చెన్నారెడ్డిపాలెం, లింగారెడ్డిపల్లి, తక్కెళ్ళపాడు, ముద్దపాడు, పెదఅలవలపాడు, వెంగాపురం, హుస్సేన్‌పురం తదితర ప్రాంతాలకు చెందిన భూములు పాలేరు, మాకేరు వాగులు పరిధిలో సాగవుతున్నా యి. కనిగిరి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో చిన్న పెద్ద కలిపి 100కు పైగా చెరువులు ఉన్నాయి. ఈ చెరువులన్నింటికీ వాగుల ద్వారా వచ్చే నీరే ఆధారం.

ఎండుతున్న పంటలు : వర్షాభావ పరిస్థితులు నెలకొనడం....వాగుల ద్వారా చెరువులకు నీరు అందకపోవడంతో కనిగిరి పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ భూములు ఎండిపోతున్నాయి. వాగులున్న చోట్ల వ్యవసాయ పంప్‌సెట్లు, ఎత్తిపోతల పథకాలద్వారా వ్యవసాయ సాగు చేయాల్సి ఉంది. అయితే ఈ ఏడాది ఆ పరిస్థితి కనిపించడం లేదు.

ఆలస్యంగా సాగుచేసిన వరిపైరు సబ్‌డివిజన్‌లో 2 వేల ఎకరాలు వరకూ ఉంటుందని అంచనా. కాగా, వాగుల పరివాహక ప్రాంతంలో ఆ భూమి ఉన్నప్పటికీ, నీరులేక ఎండుతోంది. మోటార్లు, బావులు, వాగులు కింద మరో 2 వేల ఎకరాల్లో రాగె, మిర్చి, వేరుశనగ తదితర వాటిని సాగు చేశారు. వాగుల్లో చుక్క నీరు లేకపోవడంతో అవి ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పలు గ్రామాల్లో మోటార్ల కింద కూరగాయలు సాగు చేసినప్పటికీ, అవి నీటికొరతతో ఇబ్బంది ఏర్పడుతోంది.



నీరు లేక ఎండిన వరి నాట్లు

తాగునీటికి తిప్పలు : మాకేరు, పాలేరు వాగులు ఎండిపోవడంతో వాటికి ఆనుకొని ఉన్న పలు గ్రామాల ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. వాగులు నుంచి చలమలు, నీటి పథకాలు ద్వారా నీరు తెచ్చుకునే వారు. వాగుల్లో 10 నుంచి 15 అడుగులు లోతు తీసినా నీరు అందకపోవడంతో పలు గ్రామాల ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. అప్పొసొప్పొ తెచ్చి పెట్టుబడులు పెట్టిన రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

ప్రాజెక్టును పూర్తిచేయండి

వీరపనేని చెన్నయ్య చౌదరి, పీసీపల్లి

పీసీపల్లి మండలంలో పాలేరు వాగుపై నిర్మిస్తున్న పాలేటిపల్లి రిజర్వాయరు ప్రాజక్టును వెంటనే పూర్తి చేయాలి. రెండో విడత నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదు. పాలేటి పల్లి రిజర్వాయరు పూర్తి అయితే సాగు, తాగు నీటి సమస్య పరిష్కారమవుతోంది.

సుబాబుల్, జామాయిల్‌కు
గిట్టుబాటు ధర



మాట్లాడుతున్న దారపనేని

కనిగిరి : సుబాబుల్, జామాయిల్‌కు గిట్టుబాటు ధర కల్పించే 490 జీవోను ప్రభుత్వం అమలు చేయడం హర్షణీయమని ఏఎంసీ ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక ఏఎంసీలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ సుబాబుల్, జామాయిల్ కలపకు గిట్టుబాటు ధరలు కల్పించాలని ఇటీవల గుంటూరులో జరిగిన సమావేశంలో రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిని, మంత్రి సీఎం చంద్రబాబును కోరినట్టు ఆయన చెప్పారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ వినయచంద్ సుబాబుల్, జామాయిల్‌కు గిట్టుబాటు కల్పించేందుకు జీవో 490 అమలు చేస్తున్నట్టు ప్రకటించారన్నారు. సుబాబుల్, జామాయిల్‌కు టన్నుకు రూ 4 వేలు నుంచి రూ 42 వందల వరకు కల్పించినట్టు చెప్పారు. ఈ జీవో ద్వారా మార్కెటింగ్ కమిటీల ద్వారా వ్యాపారస్థులకు లైసెన్సులు మంజూరు చేస్తామని చెప్పారు. దీని వలన మిల్లర్లకు, వ్యాపారులకు మధ్య పోటీ పెరిగి రైతులకు గిట్టుబాటు ధరలు వస్తాయన్నారు. 490 జీవో అమలు పట్ల సీఎం చంద్రబాబుకు, మంత్రులకు జిల్లా కలెక్టర్‌కు దారపనేని కృతజ్ఞతలు తెలిపారు.

మరుగుదొడ్లు లేనివారిని గుర్తించాలి

వేటపాలెం : మండలంలోని గ్రా మాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేని వారిని గుర్తించి వారికి మరుగుదొడ్లు మంజూరుచేసి వాటి నిర్మాణాలు వే గవంతం చేయాలని ఎంపీడీవో కె.నే తాజీ ఆదేశించారు. గురువారం మం డల పరిషత్ కార్యాలయంలో పంచా యతీ కార్యదర్శులు, ఉపాది హామీ సి బ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీల పరిధిలో డం పింగ్ యార్డుల నిర్మాణాల కోసం స్థలం సేకరణ చేయాలన్నారు.

బిల్లుల కోసం ఎదురుచూపులు

- ఆరు నెలలుగా అందని వేతనాలు
- సగానికి పైగా పూర్తయిన నీరు - ప్రగతి
- వర్షాలతో సత్ఫలితాలు
- నిండుతున్న కుంటలు



చినకండ్లగుంటలో నీరు- చెట్టులో పూడిక తీసిన కుంట

కొండపి: ప్రభుత్వం ఉన్నత ఆశయంతో వర్షపు నీటిని నిల్వ చేసుకునేందుకు నీరు - చెట్టు పేరుతో 2016-17లో, నీరు - ప్రగతి పేరుతో 2017-18 సంవత్సరంలో కుంటలు, చెరువులు లాంటి జలవనరుల్లో పూడిక తీత పనులు చేపట్టింది. వాగులపై, ప్రవహించే నీటికి అడ్డుకట్టులు వేసి చెక్‌డ్యాంలు నిర్మించింది. పనులను ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షించారు. నియోజకవర్గంలో నీరు- చెట్టు కింద దాదాపు 40 కోట్ల రూపాయలకు పైగా పనులు జరిగాయి. కొండపి మండలంలో 80 పనులు ఆరు కోట్ల రూపాయలతో పూర్తయ్యాయి. ఆరు నెలల క్రితం పనులు పూర్తి కాగా, పని చేసిన వారు బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బిల్లులు రాని పరిస్థితని అధికారులు చెప్తున్నారు. ఈ ఏడాది నీరు - ప్రగతి కింద కొండపి మండలంలో నాలుగున్నర కోట్ల రూపాయల అంచనాతో 50 పనులు మంజూరు కాగా, 30 పనులు పూర్తయ్యాయి. మిగతావి పురోగతిలో ఉన్నాయి. ప్రస్తుతం అడపాదడపా కురుస్తున్న వర్షాలతో చెరువుల్లోకి, కుంటల్లోకి నీరు చేరుతోంది. రెండు కార్యక్రమాల ద్వారా పూడికతీత పనులు ముమ్మరంగా జరిగినా, బిల్లులు మాత్రం రాలేదని ట్రాక్టర్ల యజమానులు, యంత్రాల వారికి చెప్పలేక బిల్లులు చెల్లించామని కాంట్రాక్టు చేసిన వారు అంటున్నారు. ప్రభుత్వం నీరు - చెట్టు, నీరు - ప్రగతి బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు. వర్షాలు ఎక్కువగా పడకముందే ప్రోగ్రెస్‌లో ఉన్న పనులను అధికారులు పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

22నుంచి మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్ పైనే వండాలి

లింగసముద్రం: మండలంలోని ప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని గ్యాస్‌పైనే వండాలని ఎంఈఓ టిఎల్ కాంతారావు గు రువారం చెప్పారు. శుక్రవారం లింగస ముద్రంలోని ఎంఆర్‌సి కార్యాలయంలో ప్రధానో పాధ్యాయుల సమావేశం జరుగుతుందన్నారు. ప్రధానో పాధ్యాయులు రెండు ఫొటోలు, ఆధార్‌కార్డు, ఎస్‌ఎంసి, బ్యాంకు పాస్‌పుస్తకం తీసుకొని తప్పక హాజరు కావాలన్నారు. ఎస్‌ఎంసి, బ్యాంకు ఖాతాలలోని డబ్బుల ద్వారా గ్యాస్ కనెక్షన్లకు డిపాజిట్లు చెల్లించాలని సూచించారు.

రెండవ రోజుకు చేరిన తపాలా ఉద్యోగుల దీక్ష

చీరాల రూరల్ : తపాలా ఉద్యోగుల సమస్యల పరిష్కా రం కోసం చేస్తున్న దీక్ష రెండవ రోజుకు చేరింది. గురువారం స్థానిక హెడ్‌పోస్టాఫీస్ ఎదురుగా ఏర్పాటు చేసిన దీక్షా శిబిరం లో ఏఐజీడీఎస్‌యూ ఇన్‌చార్జి టి.రమేష్‌బాబు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం అయ్యే వరకూ దీక్ష విరమించేంది లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో భారత్ యూనియన్ సభ్యు లు శివ, ఏఐజీడీఎస్‌యూ సభ్యులు పాల్గొన్నారు.

క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

చీరాల : క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని రిటైర్డ్ ఏఎ స్పీ కట్టా రాజ్ వినయ్‌కుమార్, బేర్ హాస్పటల్ డైరక్టర్ ఫెడ్రిక్, న్యాయవాది రాజా సాల్మన్‌లు డిమాండ్ చేశారు. గురువారం సాల్మన్ హాస్పటల్ వద్ద భారతరాజ్యాంగం - క్రైస్తవ్యం అనే అంశంపై వాడరేవుకు చెందిన పాల్‌ట్రస్టు ఆధ్వర్యంలో చర్చావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవులకు రాజ్యాంగపరంగా ఉన్న హక్కులు, వాటిని అందిపుచ్చుకునేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. కార్యక్రమంలో పాల్‌ట్రస్ట్ ఫౌండ ర్, ఛైర్మన్ కె.మదుసూదనరావు, పలువురు సంఘకాపరులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం... సీఎం సహాయ నిధి

కందుకూరు: పేద ప్రజలకు, ఎన్టీఆర్ వైద్యసేవ ప రిధిలో లేని వ్యాధులకు అవసరమైన ఆర్థిక సహాయం అం దించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయినిగా పనిచేస్తున్నదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కందుకూరులోని నాయకత్వ శిక్షణ శిబిరం డైరక్టర్ దాసరి రాజా మాష్టర్ పేర్కొన్నారు. సామాన్యులు వైద్యఖర్చుల కోసం ఆర్థిక కష్టాలు ఎదుర్కోకూడదన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహాయనిధి ద్వారా ఇతోధికంగా ఆర్థిక సహాయం అందిస్తున్నారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు దిరిశవంచ విద్యార్థులు

కనిగిరి టౌన్: రాష్ట్ర స్థాయి ఆటల పోటీలకు దిరిశవంచ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. కడప జిల్లా జమ్మలమడుగులో ఈ నెల 18 నుంచి 20 వరకూ జరగనున్న రాష్ట్రస్థాయి బేస్‌బాల్ ఆట ల్లో వారు పాల్గొంటారని హెచ్ఎం కె వెంకటేశ్వర్లు గురువారం విలేకరులకు తెలిపారు. పోటీలకు ఎంపికైన పీ సురేంద్ర, సీహెచ్ వెంకటరమేష్, అశోక్, నందిని, హేమలత, సుమతి తదితరులను పాఠశాల ఉపాధ్యాయులు, సహచర విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో పీడీ జ్యోతిబాబు తదితరులు పాల్గొన్నారు.

సం'క్షోభ' హాస్టళ్లు

శిథిల భవనాల్లో చదువులు : మరుగు దొడ్లు, స్నానాల గదులు, మంచినీరు కరువు : కనిగిరి ప్రాంతంలో హాస్టళ్ల దుస్థితి



వెలిగండ్లలో శిథిలమైన ఎస్సీ హాస్టల్ భవనం



హాస్టల్‌లో విరిగిన బాత్‌రూమ్ తలుపులు

కనిగిరి : ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు సంక్షోభ హాస్టళ్లుగా తయారయ్యాయి. శిథిలమైన గదులు, నీటి వసతి కరువు, మరుగుదొడ్లు, స్నానపు గదులు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. రేకుల షెడ్డుల్లో వాటిని నిర్వహించడంతో మరికొన్ని సమస్యలు నెలకొంటున్నాయి. కనిగిరి ప్రాంతంలోని ఆరు మండలాల్లో 18 వసతి గృహాలు ఉన్నాయి. వాటిలో ఎస్సీ హాస్టళ్లు 9, బీసీ హాస్టళ్లు 9, గురుకుల హాస్టల్ ఒకటి ఉన్నాయి. వాటిన్నింటిలోనూ సుమారు నాలుగు వేలమంది విద్యార్థులుండగా ప్రస్తుతం వాటిసంఖ్య 25 వందలకు తగ్గిపోయింది.

వసతి కొరత : మూడు వందల మంది విద్యార్థులు ఉండే ఎస్సీ హాస్టల్‌లో సదుపాయాలు అధ్వానంగా తయారయ్యాయి. అక్కడ మరుగుదొడ్లు, స్నానపు గదులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేరేదారి లేక ఆరుబయట స్నానాలు చేస్తున్నారు.తాగేందుకు మంచినీరు లేకపోవడంతో ఫ్లోరైడ్ నీటినే విద్యార్థులకు అందిస్తున్నారు. వర్షం వస్తే హాస్టల్‌లోకి వర్షపు నీరు వచ్చి చేరుతోంది.

శిథిలమైన భవనంలోనే బీసీ బాలికల హాస్టళ్లను నిర్వహిస్తున్నారు. విద్యార్థుల అవసరాలకు తగ్గట్టుగా ఇక్కడ సదుపాయాలు లేవు. దీంతో బాలికల ఇబ్బందులు వర్ణనాతీతం. బీసీ బాలుర హాస్టల్‌ను అద్దెభవనంలోనే నిర్వహిస్తున్నారు. రేకులు షెడ్డులోనే దానిని నిర్వహించడంతో విద్యార్థులు నానాపాట్లు పడుతున్నారు.



ఇరుకు గదుల్లో విద్యార్థుల చదువులు

పీసీపల్లిలోని ఎస్సీ హాస్టల్ వసతుల్లేని అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. మరుగు దొడ్డి లేకపోవడంతో విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకోవడానికి కిలో మీటరు దూరం వరకూ నడక ప్రయాణం సాగించాల్సి వస్తోంది. నీటి సదుపాయం లేకపోవడంతో మరికొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నారు. వెలిగండ్లలోని ఎస్సీ హాసల్‌ను శిథిల భవనంలోనే కొనసాగిస్తున్నారు.స్నానాపు గదులు, మరుగుదొడ్లు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. పామూరు ఎస్సీ, బీసీ హాస్టళ్లకు భవన సదుపాయాలు ఉన్నా, స్నానాపు గదులకు తలుపులు ల్లేవు. కిటీకీల మ్యాట్లు ఇప్పటికే చిరిగిపోయాయి. తాగునీటికి అక్కడివారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సదుపాయాలు మెరుగుపరచాలి.

ఏపీయూడబ్ల్యూజే వార్షికోత్సవం



గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జర్నలిస్టులు

కనిగిరి టౌన్ : ఏపీయూడబ్ల్యూజే 60వ వార్షికోత్సవం కనిగిరిలో గురువారం ఘనంగా జరిగింది. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఏపీయూడబ్ల్యూజే నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ సభ్యులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ఏపీయూడబ్ల్యూజే 60 ఏళ్లగా కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సయ్యద్ ఖాలక్, సయ్యద్ యాసిన్, రమేష్‌బాబు మాకినేని సాయిరాం, ఆవుల నాగకుమార్, వద్దిపాటి తిరుమల, జీపీ రామారావు, నౌషాద్, షేక్ ఖాదర్‌బాషా, సుబ్బారావు, వెంకటేశ్వరరెడ్డి, పీ మోహన్ పాల్గొన్నారు.

కొత్త మోటార్లతో విద్యుత్ ఆదా

అద్దంకి టౌన్ : నూతన పద్ధతుల ద్వారా తయారుచేసిన 5 హెచ్‌పీ మోటర్లును వినియోగించడం ద్వారా రైతులకు మేలు జరగడంతో పాటు విద్యుత్ ఆదా అవుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక శింగరకొండ రోడ్డులోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద రైతులకు నూతన విద్యుత్ మోటర్ల పంపిణీపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ వద్ద ఉన్న 5 హె చ్‌పీ మోటర్లు ఈఈఎస్ఎల్ సంస్థ వారికి ఇస్తే వేస్తే వాటి స్థానంలో కొత్తగా వచ్చిన 5హెచ్‌పీ మోటర్లను అందజేస్తారన్నారు. మోటర్ల వద్ద స్మార్ట్ ప్యానల్ బిగించడం ద్వారా దాన్ని సెల్ ఫోన్‌తో అపరేట్ చేసుకోవచ్చని తెలిపారు. తద్వారా విద్యుత్ ఆదా చేయడంతో పాటు నీటిని వృథా కాకుండా చూడవచ్చ న్నారు. కొత్తగా బిగించిన మోటర్ ఎటువంటి మరమతులకు గురైనా ఈఈఎస్ఎల్ సంస్థ ద్వారా 5 సంవత్సరాల వరకు ఉచితంగా మరమతులు చేస్తారన్నారు. మండలంలోని 5హెచ్‌పీ మోటర్లు కలిగిన రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ ఏఈ మైలా శ్రీనివాసరావు, రూరల్ ఏఈ దీపక్‌రెడ్డి, ఈఈఎస్ఎల్ టెక్నికల్ ఇంజనీర్ రమేష్ ప్రతినిధులు రుద్రమూర్తి, నాగరాజు, ఆయా గ్రామాల లైన్‌మ్యాన్‌లు, రైతులు పాల్గొన్నారు.

కరువును అధిగమించేందుకే పశుగ్రాస క్షేత్రాలు

సంతమాగులూరు : మూడు సంవత్సరాలుగా తీవ్రమైన కరువు నెలకొన్న నేపథ్యంలో దాన్ని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని డెయిరీ ఏపీవో చంద్రశేఖర రెడ్డి తెలిపారు. గు రువారం ఆయన స్థానిక మండల వెలుగు కార్యాలయంలో అధికారుల తో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న పశుగ్రాస క్షేత్రాలపై చర్చించారు. ప్రతి గ్రామంలో 5 ఎకరాల క్షేత్రాలు ఏర్పాటుచే స్తామని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఏక వార్షిక పంటలకు, బహువార్షిక పంటలకు, అనువైన నేలను గుర్తిం చి వారికి నాణ్యమైన విత్తనాలకు, దుక్కి దున్నేందుకు, నీరు పెట్టేందుకు నిధులు విడుదల చేస్తామని తెలిపారు.

మనకోడి ద్వారా నాటుకోళ్లు..

మన కోడి పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ నాటుకోళ్లను సబ్సిడీపై అందిస్తామన్నారు. 4 వారాల వయసు ఉన్న కోడి పిల్లలను పంపిణీ చేస్తామన్నారు.



ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికలు

పీసీపల్లి : రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌కు పెద్ద ఇర్లపాడు ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. అండర్-16, 14, స్థాయిలో షార్ట్‌పుట్, లాంగ్‌జంప్, పోటీల్లో పాల్గొనేందుకు ఎస్‌వీ సుశీల, కె ఎల్ ప్రసన్నకుమారీ,, కె నాగలక్ష్మి ఎంపికైనట్టు పీడీ మురళీ తెలిపారు.అనంతపురం జిల్లా కదిరిలో జరగనున్న ఈ పోటీల్లో వారు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను గురువారం సర్పంచ్ పోలు వరమ్మ, హెచ్ఎం కరణం శ్రీనివాసులు తదితరులు అభినందించారు.

బదిలీ టీచర్‌కు సన్మానం

వెలిగండ్ల : నాగిరెడ్డిపల్లి యూపీ స్కూల్ టీచర్ వయోలారాణి, పాపిరెడ్డిపల్లి ప్రాంతానికి బదిలీ అయిన సందర్భంగా గురువారం ఆమెను ఘనంగా సత్కరిం చారు. హెచ్ఎం షేక్ ఖాజావలి, ఎంకె షరీఫ్, రుష్యేంద్రకుమార్ పాల్గొన్నారు.

ఇది వ్యాధుల కాలం

క్షీణించిన పారిశుధ్యం-మేల్కోని యంత్రాంగం



కొత్తపేటలో జనావాసాల మధ్య మురుగు

కనిగిరి : వర్షాలు జోరందుకోవడంతో వ్యాధులు కూడా అదే తరహాలో ప్రజలను వెంటాడుతున్నాయి. పారిశుధ్య కార్యక్రమాలు మొక్కుబడిగా జరగడం... వివిధ ప్రాంతాల్లో పరిశుభ్రత లోపించ డంతో ఈ దుస్థితి నెలకొంది. దోమల నివారణ ర్యాలీలకే పరిమితమైంది.గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టడంలోనూ, దోమల బెడద నివారణలోనూ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు నెలకొన్నాయి. అందువల్లే చాలామంది మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులకు గురవుతున్నారు.



కాశిరెడ్డినగర్‌లో పేరుకుపోయిన మురుగు

క్షీణించిన పారిశుధ్యం : ప్రజాప్రతినిధులు, అధికారులు నగర పంచాయతీతోపాటు వివిధ గ్రామాల్లో గత నెలలో నాలుగురోజులపాటు విస్తృతంగా పర్యటించారు. మొక్కుబడిగా పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. అందువల్లే పరిసరాలు మెరుగుపడలేదని తెలుస్తోంది. కనిగిరి ప్రాంతంలోని పలు గ్రామాలను పరిశీలిస్తే ఇళ్ల మధ్యలోనే పెంట దిబ్బలు, బోరింగులు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద అపరిశుభ్ర వాతావరణం నెలకొంటుంది. కనిగిరి పట్టణంలోని శివారు కాలనీలతోపాటు, పాతవూరు, నక్కల తిప్పా, ఎన్జీవో కాలనీ, బీసీ కాలనీ, మంగళమాన్యం, కాశిరెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో మురుగు గుంటల్లో దోమలు చేరడంతో వ్యాధులు ప్రబలు తున్నాయి. ఒక్కొక్క పంచాయతీలో పారిశుధ్య పనులకు రూ.10వేలు కేటాయించినా ఫలితం లేకపోతోంది. ఈ నిధులను ఖర్చుపెట్టే బాధ్యత గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలకు అప్పగించారు. గ్రామ పారిశుధ్య కమిటీని నియమించుకొని కమిటీ తీర్మానాల ప్రకారం కార్యదర్శి, ఏఎన్ఎం ఉమ్మడిగా నిధులు చేయాలి. అయినప్పటికీ చాలా పల్లెల్లో పరిస్థితి మెరుగుపడలేదు.

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలి

ఇంకొల్లు : మండలంలో ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలు ఫిజియోథెరఫీ సేవలు సద్విని యోగం చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి కె.జయరాజు తెలిపారు. గురువారం భవిత విద్యావనరుల కేంద్రంలో ఫిజియోథెరఫీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు ఇంటి వద్ద కూడా ఫిజియోథెరఫీ చేయించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

ఇంకొల్లు : మండల పరిధిలోని భవన, ఇతర నిర్మాణరంగ కార్మికులకు నిమ్స్‌మీ సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని పర్చూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుకన్య పిలుపునిచ్చారు. 15 రోజుల పాటు జరిగే ఈ శిక్షణ కార్యక్రమాలను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిమ్స్‌మీ సంస్థ ఇన్‌ఛార్జి ఎం.గణేష్, కో ఆర్డినేటర్ బి.శ్రీశైలం, భవన కార్మికులు పాల్గొన్నారు.

సేవలకు పురస్కారాలు హర్షణీయం

పర్చూరు: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాలకు ఎంపికై ప్రశంసాపత్రాలను అందుకున్న డిప్యూటీ తహసీల్దారు జె.ప్రభాకరరావు, ఆర్ఐ హనుమంతురావు, సర్వేయర్ శ్రీనివాసరావులను కార్యాలయంలో గురువారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు బిట్రా శ్రీనివాసరావు, ఎలక్షన్ డీటీ రేఖ, వీఆర్వోలు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న కారు: ఒకరికి తీవ్రగాయాలు

మార్టూరు: మార్టూరు సెంటర్‌లో ఫై ఓవర్‌పై ముందు వెళుతున్న లారీని వెనుకవైపు వస్తున్న కారు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్రగాయాలు కాగా డ్రైవరుతో సహా ఇద్దరు పిల్లలు బయటపడిన ఘటన గురువారం రాత్రి 10 గంటలకు జరిగింది. ఒంగోలులోని మంగమూరు డొంక ప్రాంతానికి చెందిన ఎన్.శ్రీనివాసులు గుంటూరులో ఓ వివాహానికి హాజరై కారులో తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ముందు వెళుతున్న లారీని కారు ఢీకొంది. శ్రీనివాసులుకు తీవ్రగాయాలు కాగా కారు డ్రైవర్ సి.హెచ్.సుబ్బారావు, అందులో ప్రయాణిస్తున్న శ్రీనివాసులు అన్న పిల్లలు మనోహర్(10), మౌనిక(11) క్షేమంగా బయటపడ్డారు. ఎస్సై నాగమల్లేశ్వరరావు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. క్షతగాత్రుడిని చిలకలూరిపేట తరలించారు. అనంతరం కారుడ్రైవరు, మనోహర్, మౌనికలను మరో వాహనంలో ఒంగోలు పంపించారు. కాగా లారీ ఆగకుండా వెళ్లిపోయింది.

వైద్యశాలలో ఆపరేషన్ గది ప్రారంభం

చినగంజాం : ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఆపరేషన్ గదిని, ఇన్వర్టర్‌ను గురువారం చినగంజాం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ తాటి రాజశేఖర్ ప్రారంభించారు. పీహెచ్‌సీలో ప్రతి గురువారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయనున్నట్లు రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎం.వీరాంజనేయులు, ఆయుర్వేద వైద్యాధికారి ఎ.నిర్మల, పీ.హెచ్.ఎన్ డీ.ఝాన్సీరాణి పాల్గొన్నారు.

నేడు సామూహిక రాజ్యలక్ష్మి పూజలు

చినగంజాం: పట్టణంలోని భూసమేత భావనారాయణస్వామి దేవస్థానంలో శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రావణమాస సామూహిక రాజ్యలక్ష్మి పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ సేవాదళ్ సభ్యులు గుద్దంటి పిచ్చయ్య, అరవపల్లి భవానీశంకర్ గురువారం తెలిపారు.

చురుగ్గా చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు


ఇసుకదర్శి వాగుపై నిర్మాణం జరుగుతున్న చెక్‌డ్యామ్

- వర్షపు నీటి నిల్వకు చర్యలు
- మార్టూరు మండలంలో 11 నిర్మాణాలు
- రైతులకు ఉపయోగకరం

మార్టూరు: మండలంలో చెక్‌డ్యామ్‌ల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మండల పరిధిలో కోనంకి, డేగరమూడి, ఇసుకదర్శి, జొన్నతాళి వాగులమీద రూ.1.08 కోట్ల వ్యయంతో 11 చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ నిర్మాణం పూర్తయితే చెక్‌డ్యామ్ పరిధిలోని సుమారు 200 ఎకరాలకు పైగా రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. సాగర్ నీటిపై నమ్మకం లేక వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో వర్షపు నీటిని సంరక్షించాలన్న ఉద్దేశంతో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెక్‌డ్యామ్‌ల మంజూరుకు కృషి చేశారు. గత నెలరోజుల నుంచి మండలంలో కురిసిన వర్షాలతో మార్టూరు గ్రామ పరిధిలోని ఆరు చెక్‌డ్యామ్‌లకు నీళ్లు చేరాయి. గతంలో రాజుగారిపాలెం చెక్‌డ్యామ్‌లో నీళ్లు సమృద్ధిగా ఉండటంతో పక్కనే ఉన్న 70 ఎకరాల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరింది. అందువలన చెక్‌డ్యామ్‌ల నిర్మాణం పెరిగితే రైతులకు కొంత ఊరట లభిస్తుంది. కనీసం ఆరుతడి పంటలకు నీటిని వినియోగించుకునే అవకాశం ఉంది. పూర్తిస్థాయిలో వర్షాలు కురవకపోయినప్పటికీ చెక్‌డ్యామ్ పరిధిలోని 300 ఎకరాలకు రైతులకు ఉపయోగకరంగా ఉంది.

రైతులకు మెరుగైన సేవలే లక్ష్యం

- త్వరలో మిర్చి కొనుగోలు కేంద్రం ప్రారంభం
- రైతుబంధు కింద రూ.2 లక్షల రుణం
- ఏఎంసీ కార్యదర్శి వరలక్ష్మి



పర్చూరు: మార్కెటింగ్ శాఖ ద్వారా రైతుకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని, పర్చూరు వ్యవసాయశాఖ మార్కెటింగ్ యార్డు కార్యదర్శి వరలక్ష్మి అన్నారు. మిర్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటుపై గురువారం వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. మరో పదిరోజుల్లో పర్చూరు మార్కెట్ యార్డులో మిర్చి కొనుగోళ్లను ప్రారంభిస్తామన్నారు. దీనికి సంబంధించి ట్రేడర్స్‌కు లైసెన్స్‌లను కూడా అందించే విధంగా చర్యలు తీసుకోవటం జరిగిందని తెలిపారు. రైతులు పండించిన ధాన్యం సరైన గిట్టుబాటు ధర వచ్చే వరకు గోదాముల్లో నిల్వచేసుకోవటానికి వెసులుబాటు కల్పిస్తామన్నారు. దీనికి సంబంధించి ఆరు నెలల వరకు ఎలాంటి చెల్లింపులు చేయనవసరం లేదన్నారు. రైతులు నిల్వచేసుకున్న ధాన్యానికి రైతు బంధు పథకం ద్వారా రూ.2 లక్షల వరకు గరిష్ఠంగా రుణాన్ని పొందే అవకాశం ఉందన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి నేతృత్వంలో ప్రత్యేక చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పర్చూరు మార్కెటింగ్ యార్డు పరిధిలో ఉన్న పర్చూరు, ఇంకొల్లు, పూసపాడు, కారంచేడు మండలాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

చినగంజాం : దళితులను కించపరిచిన మంత్రి ఆదినారాయణరెడ్డిని అరెస్ట్ చేసి వెంటనే కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు పాలడుగు విజయేంద్ర బహుజన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చినగంజాం మానవతా నిలయంలో గురువారం దళిత మహాసభ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా ఉపాధ్యక్షుడు అల్లాడి శ్యాంబాబు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి జాన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

పంపిణీకి సిద్ధంగా ఉన్న జింక్

మార్టూరు: మండలంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పంపిణీ చేయడానికి 12 టన్నుల జింక్ సిద్ధంగా ఉందని మండల వ్యవసాయ అధికారి కె.వెంకటకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైన రైతులు భూసార పరీక్ష పత్రం, పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు తీసుకురావాలని సూచించారు. ఎకరాకు 20 కిలోల జింక్ ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు.

ఇంకొల్లులో పొంగళ్లు

ఇంకొల్లు : ఇంకొల్లు గ్రామదేవత పోలేరమ్మ తల్లికి గురువారం గ్రామప్రజలు పొంగళ్లు సమర్పించారు. పోలేరమ్మ గుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షం కోసం మహిళలు అమ్మవారికి పొంగళ్లు సమర్పించి మొక్కుకున్నారు.

బస్టాండ్ అభివృద్ధి పనుల ప్రారంభం

- తాత్కాలికంగా అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు

మార్టూరు: ఆర్టీసీ బస్టాండ్ రూపు రేఖలు మార్చడానికి అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. ఎప్పుడో 30 ఏళ్ల క్రితం నిర్మించిన బస్టాండ్ ప్రయాణికులకు అందుబాటులోకి రాలేదు. దీంతో బస్టాండ్ ఆవరణ అంతా చిల్లచెట్లతో మూసుకుపోయింది. ఫ్లాట్ ఫారం కూడా పూర్తిగా దెబ్బతింది. చెప్పాలంటే బస్టాండ్ శిథిల దశలో ఉంది. బస్టాండ్‌ను అద్దె ప్రాతిపదికన ఇవ్వడానికి నిర్ణయించినా ఎవరూ రాకపోవటంతో విరమించుకున్నా రు. ఇటీవల బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆర్టీసీ ఎండీ పి.మాలకొండయ్య ను మార్టూరు తీసుకు వచ్చారు. ఆయన బస్టాండ్‌ను పరిశీలించి వెళ్లారు. ఈ నేపథ్యంలో తాత్కాలికంగా బస్టాండ్‌ను అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. అందులో ఒంగోలు ఆర్టీసీ ఏఈ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణలో ఉన్న చిల్లచెట్లను తొలగించారు. ఫ్లాట్‌ఫామ్‌పై ఉన్న బండలను తొలగించారు. రంగులు వేసి బస్టాండ్ రూపు రేఖలు మార్చి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని ఏఈ తెలిపారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు స్టాప్ బోర్డులు



మార్టూరు: మద్యం తాగి వాహనాలు నడపవద్దు... తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి... మితిమీరిన వేగంతో ప్రయాణించవద్దని సూచిస్తూ మార్టూరు పోలీసుస్టేషన్ పరిధిలో 20 ప్రత్యేక బోర్డులు తయారు చేయించారు. మండల పరిధిలో రాజుపాలెం చెక్‌పోస్టు, జొన్నతాళి సెంటర్, ఇసుకదర్శి పాండురంగ స్వామి గుడి దగ్గర బ్లాక్‌జోన్ పరిధిలో హైవేపై ఈ బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. రాత్రి సమయంలో వేగంగా వస్తున్న వాహనాలను అదుపు చేసుకోలేక ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే చాలా రోడ్డు ప్రమాదాలు జరిగాయి. దీంతో ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా స్టాప్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఇదిలా ఉండగా వినాయక చవితి విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా పోలీసు అనుమతి తీసుకోవాలని నిర్వాహకులను కోరారు.

ప్రకాశం జయంతిని ఘనంగా నిర్వహించాలి

నాగులుప్పలపాడు: టంగుటూరి ప్రకాశం పంతులు 146వ జయంతి వేడుకలు ఈనెల 23న వినోదరాయునిపాలెంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ ముప్పవరపు వీరయ్య చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామన్నారు. గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూలు ప్రాంగణంలో ప్రకాశం పంతులు నిలువెత్తు కాంస్యవిగ్రహ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నట్లు తెలిపారు. మండలంలోని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు ,విద్యార్థులు, ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు.


వెంకటరాజుపాలెంలో ప్రతిష్ఠించిన ఆంజనేయుడి విగ్రహం (ఇన్‌సెట్లో) పూజలు చేస్తున్న విజయ్‌కుమార్

శ్రీఆంజనేయం

వెంకట్రాజుపాలెంలో అభయాంజనేయ విగ్రహం, బొడ్డురాయి ప్రతిష్ఠ

మద్దిపాడురూరల్: మండలంలోని వెంకట్రాజుపాలెం గ్రామంలో గురువారం ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమానికి వేల మంది భక్తులు హాజరై అభయాంజనేయుడి ఆశీస్సులు పొందారు. గ్రామ వీధులన్నీ భక్తులు, వారి బంధువులతో కిక్కిరిశాయి. ఆంజనేయుడి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవంతో పాటు గ్రామంలో సీతలాంబ(బొడ్డురాయి)ను ప్రతిష్ఠించారు. సుమారు నాలుగువేల మంది భక్తులు అన్న సంతర్పణ కార్యక్రమానికి హాజరయినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమానికి ఎస్‌ఎన్‌పాడు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీఎన్ విజయ్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, జడ్‌పీటీసీ సభ్యుడు మొనపాటి చినవీరాంజమ్మ, నాయకులు దుగ్గినేని నరసింహారావు, రైతు నాయకులు నారిపెద్ది వరహాల చౌదరి, గార్లపాడు మాజీ సర్పంచ్ రామకృష్ణ, ఏఎంసీ డైరెక్టరు చుండూరి రఘురాం, గుడ్డపోతల రవి, సుధాకర్, మండవ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లివారిపాలెంలో కలశ ప్రతిష్ఠ

సంతనూతలపాడు : సీతారామస్వామి దేవాలయంలో కలశ పునః ప్రతిష్ఠ సందర్భంగా శాంతి కళ్యాణం నిర్వహించారు. గురువారం వేదపండితులు తిరుమల చార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కలశ పునః ప్రతిష్ఠించారు. మూడు రోజులుగా ప్రత్యేక పూజలు, హోమాలు జరిగాయి. ఆధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి కలశ ప్రతిష్టను కనులారా వీక్షించారు. అనంతరం అన్నదానం జరిగింది. సర్పంచ్ కామేపల్లి పుష్పవతితోపాటు గ్రామస్థులు పూజలలో పాల్గొన్నారు.


శాంతి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

గ్రానైట్ వాహనాలతో రహదారి గుల్ల

గుంతలమయమైన నేకునంబాదు- దొడ్డవరం రహదారి
పట్టించుకోని యంత్రాంగం

చీమకుర్తి : మండల పరిధిలోని నేకునంబాదు నుంచి మద్దిపాడు మండలం దొడ్డవరంకు వెళ్లే రహదారి అధ్వానస్థితికి చేరుకుంది. భారీ లోడుతో అడ్డదారిలో వెళుతున్న గ్రానైట్ వాహనాలు రహదారిని గుల్లగుల్ల చేస్తున్నాయి. దీంతో రహదారి అంతా గుంతలమయంగా మారి ప్రమాదాలకు నెలవుగా మారింది. లక్షల రూపాయల ప్రభుత్వ నిధులు వెచ్చించి వేసిన రహదారి నాలుగేళ్లకే శిథిల స్థితికి చేరుకుంది. నిర్మాణ సమయంలో నాణ్యాత ప్రమాణాలు పాటించక పోవడంతో పాటు భారీ వాహనాలు ఎడతెరిపిలేకుండా అధిక లోడుతో తిరుగాడడం వలన రహదారికి ఈ దుస్థితి పట్టింది. నేకునంబాదు నుంచి దొడ్డవరం వెళ్లే రహదారి దాదాపు మూడు కిలోమీటర్ల మేర ఉంటుంది. అర్‌అండ్‌బీ పరిధిలో ఉన్న ఈ రహదారిని నాగేళ్ల క్రితం తారురోడ్డుగా మార్చారు. దీంతో మండల పరిధిలోని ఈశాన్య ప్రాంత ప్రజలకు పక్కమండలానికి చెందిన వెల్లంపల్లి, మద్దిపాడు వెళ్లేందుకు మార్గం సుగమమైంది. అయితే ఇటీవల కాలంలో గ్రానైట్ ముడిరాయిని అక్రమంగా రవాణా చేసే ఘనులు ఈ రహదారి మార్గాన్ని ఎంచుకున్నారు. రామతీర్థం వద్ద ఉన్న గెలాక్సీ గ్రానైట్ క్వారీలనుంచి గుండ్లాపల్లి గ్రోత్ సెంటర్‌వద్ద ఉన్న ఫ్యాక్టరీలకు గ్రానైట్ ముడిరాయి ఈ అడ్డదారిలో రవాణా జరుగుతోంది. రోజూ రాత్రివేళ వందకు పైగా వాహనాలు సంచరిస్తున్నాయి. దీంతో కెపాసీటికి మించిన వాహనాలు తిరుగాడడంతో రహదారి గుంతలమయమైంది. స్థానిక ప్రజలు ఈ మార్గంపై ప్రయాణం చేయాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.


అధ్వానంగా ఉన్న రహదారి (ఇన్‌సెట్లో) రోడ్డుపై పడిన గుంత

ప్రమాదాలకు నెలవు

ఈ రహదారిపై ఇప్పటి వరకు 20కి పైగా వాహన ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ఐదు మంది మృత్యువాత పడగా,పదులసంఖ్యలో గాయాల పాలయ్యారు. అయినా అధికార యంత్రాంగంలో ఎటువంటి స్పదన లేక పోవడం గమనార్హం. శిథిల స్థితికి చేరుకున్న ఈరహదారిపై భారీ వాహనాలు వేగంగా దూసుకుపోతుండడంతో ప్రమాదాలకు కారణ భూతమౌతున్నాయి. అధికారులు వెంటనే స్పందించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంతో రహదారికి మరమ్మతులు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు.



అధికారులు స్పందించాలి

- తరికొండ చిరంజీవి రాజు , జన్మ భూమి కమిటీ సభ్యులు, నేకునంబాదు

మైనింగ్, రెవెన్యూ, పోలీసు అదికారులు తక్షణమే స్పందించాలి. ప్రమాదాలకు అడ్డుకట్టవేయాలి. అక్రమంగా తిరిగే వాహనాలను నిలువరించాలి.



భయంభయంగా ప్రయాణం

- సారెకొక్కు జాన్సన్- ట్రాక్టర్ డ్రైవర్ , నేకునంబాదు

అధ్వానంగా ఉన్న ఈ రహదారిపై ప్రయాణం చేయాలంటే ఎప్పుడు ఏప్రమాదం చోటు చేసుకుంటుందోనని భయంభయంగా ఉంది. గ్రానైట్ వాహనాల బెడద ఇబ్బందిగా మారింది.

కేంద్రాల నిర్వహణలో
అలసత్వం వహిస్తే చర్యలు

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు) : అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తీసుకుంటామని సూపర్‌వైజర్ కామినేని ఆదిలక్ష్మి తెలిపారు. గురువారం ఉప్పుగుండూరు లోని సెంటర్ 146ను పరిశీలించారు. ఈ సందర్భంగా అన్న ఆమృత హస్తం పథకం ద్వారా గర్భిణులు బాలింతలకు అమలవుతున్న భోజన కార్యక్రమ పనితీరు అడిగి తెలుసుకున్నారు. హాజరు పట్టీలు, స్టాక్ రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహార కేంద్రాలుగా అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేయాలన్నారు. చిన్నారులు , కిశోర బాలికలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారాన్ని అందించాలని కోరారు. ఆటపాటలతో కూడిన విద్యను నేర్పాలని కార్యక్తలకు సూచించారు. అనంతరం గ్రామంలోని మిగిలిన కేంద్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న సూపర్‌వైజన్ ఆదిలక్ష్మి

నేడు ఎంఆర్ టీకాల ప్రత్యేక క్యాంపు

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు) : మీజిల్స్ రూబెల్లా వ్యాధినివారణకు ఎంఆర్ టీకాలువేసేందుకు శుక్రవారం ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీలో ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తున్నట్లు నాగులుప్పలపాడు ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ కె.ఎల్. నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకువేయించుకోని చిన్నారులందరికి టీకాలు వేస్తారని ఆయన తెలిపారు.

లక్ష్యాలు సత్వరమే పూర్తి చేయాలి

నాగులుప్పలపాడు: గ్రామ పంచాయతీలకు నిర్దేశించిన లక్ష్యాలను సత్వరమే పూర్తి చేయాలని ఎంపీడీవో ఎస్‌ఎం సిలార్ తెలిపారు. గురువారం నాగులుప్పలపాడు మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగులుప్పలపాడు మండలాన్ని ఓడీఎఫ్ మండలంగా చేసేందుకు ప్రతి గ్రామ పంచాయతీలో నూరుశాతం మరుగుదొడ్ల లక్ష్యాన్ని త్వరితగిన పూర్తి చేయాలన్నారు. అర్హులైన వారందరికి ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం క్రింద లబ్ధిదారులుగా అర్హులైన వారిని గుర్తించి జాబితాలు సిద్ధం చేయాలన్నారు. పింఛన్ల పంపిణీలో అక్రమాలు చోటు చేసుకోకుండా సకాలంలో అందించేలా చర్యలు చేపట్టాలని కోరారు

మంత్రి ఆదినారాయణ రెడ్డిని భర్తరఫ్ చేయాలి

సంతనూతలపాడు : మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణ రెడ్డిని భర్తరఫ్ చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి సంతనూతలపాడు డివిజన్‌కార్యదర్శి టి. రామారావు డిమాండ్ చేశారు. గురువారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్‌లో నిరసన నిర్వహించారు.

విద్యాభివృద్ధికి నానమ్మ చారిటబుల్ ట్రస్టు కృషి

చైర్మన్ ప్రకాశరావు

మద్దిపాడురూరల్: మండలంలోని తెల్లబాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధికి నానమ్మ చారిటబుల్ ట్రస్టు నిరంతరం కృషి చేస్తుందని ట్రస్టు చైర్మన్ గొల్లపూడి ప్రకాశరావు తెలిపారు. తెల్లబాడు ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు అవసరమయిన పుస్తకాలు, ఇతర వస్తువులను ట్రస్టు తరపున ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గొల్లపూడి వీరేంద్ర చౌదరి, పాటిబండ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పదవ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఉన్నత చదువులు అభ్యసించడానికి ఆర్థికంగా చేయూత అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.


తెల్లబాడు ఉన్నత పాఠశాల్లో విద్యార్థులకు అవసరమయిన వస్తువులు అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్

నేడు కొప్పోలులో సామూహిక శ్రావణ మాస వరలక్ష్మీ వ్రతాలు

ఒంగోలు రూరల్ : నగర పరిధిలోని కొప్పోలులో చెన్నకేశవస్వామి, ప్రసన్నాంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు సామూహిక శ్రావణ మాసవరలక్ష్మీ వ్రతాలు జరుగుతాయని ఈవో ఆళ్ల సాంబశివరావు, దేవస్థానం ధర్మకర్త కొలును వెంకటశేషారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. వ్రతానికి హాజరు కావాలనుకునే మహిళలు కలశానికి చెంబు తీసుకురావాలని, వ్రత సామగ్రి దేవస్థాన కమిటీ వారు అందజేస్తారని పేర్కొన్నారు. చివరి శ్రావణ శుక్రవారం అయిందున మహిళలు ఈ వ్రతాలలో పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు.

సీపీడబ్ల్యూఎస్ స్కీముల పర్యవేక్షణ కమిటీలదే

జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు

ఒంగోలు రూరల్ : సీపీడబ్ల్యూఎస్ స్కీముల పర్యవేక్షణను కమిటీలు బాధ్యతగా నిర్వహించుకోవాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఈదర హరిబాబు చెప్పారు. ఒంగోలు మండల పరిషత్ కార్యాలయం వద్ద మానవ వనరుల సమావేశ భవనంలో ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లోని సీపీడబ్ల్యూఎస్ స్కీముల పర్యవేక్షక కమిటీల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో ఈదర మాట్లాడుతూ ఈ కమిటీలు నీటి పన్నును తప్పక వసూలు చేయాలన్నారు. పన్ను సొమ్ము ఉంటేనే స్కీముల నిర్వహణ సులభతరంగా ఉంటుందని చెప్పారు. ఈ కమిటీలు ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ బిల్లులు క్రమం తప్పకుండా చెల్లించాలని చెప్పారు. క్లోరినేషన్ చేసి నాణ్యమైన నీటిని మాత్రమే ప్రజలకు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో



మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ ఈదర హరిబాబు

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ షేక్ బాబాలతీఫ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ఎస్.సతీష్‌చంద్ర, జొన్నలగడ్డ కాలేషా, బెంజిమన్, పి.రమేష్‌బాబు, ఒంగోలు, కొత్తపట్నం, మద్దిపాడు, సంతనూతలపాడు, చీమకుర్తి మండలాల జడ్పీటీసీ సభ్యులు యర్రంనేని అన్నపూర్ణమ్మ, దాసరి విజయ, మొనపాటి చినవీరాంజమ్మ, తన్నీరు శ్రీనివాసరావు, గంగిరెడ్డి సుబ్బాయమ్మ, కరవది పీఏసీఎస్ అధ్యక్షుడు పోలవరపు వెంకట్రామయ్య, రెండు నియోజకవర్గాల పరిధిలోని సర్పంచ్‌లు పాల్గొన్నారు.

20న పలు పుస్తకావిష్కరణలు

ఒంగోలు కల్చరల్: ముస్లిం రచయితల సంఘం ఆధ్వర్యంలో సంఘ అధ్యక్షుడు షేక్ మహబూబ్‌జాన్ రచించిన జైజవాన్, అమ్మకు వందనం అనే పుస్తకాల ఆవిష్కరణ స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో 20వ తేదీ ఉదయం 10 గంటలకు జరుగుతుందని సంఘ ప్రతినిధులు తెలిపారు. అదే విధంగా ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయంలో సాయంత్రం 5 గంటలకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రముఖ సాహిత్యవేత్త జి.వి. పూర్ణచందు రచించిన ఆహారం ఆరోగ్యం అనే గ్రంథం ఆవిష్కరణ జరుగుతుందని సమాఖ్య అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నూనె అంకమ్మరావు, కుర్రా ప్రసాద్‌బాబులు పేర్కొన్నారు. సాహిత్యాభిమానులు పాల్గొనాలని వారు కోరారు.

ఎంఆర్‌పీఎస్ చెవిలో పువ్వు పెట్టిన బీజేపీ

ఒంగోలు కలెక్టరేట్ : పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెడతామని బీజేపీ మరోసారి ఎంఆర్‌పీఎస్ చెవిలో పువ్వు పెట్టిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు ఎద్దేవా చేశారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో మాలమహాసభ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఎస్సీ వర్గీకరణ-కేంద్ర ప్రభుత్వం అనే అంశంపై జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణకు ప్రస్తుత రాజ్యాంగం నియమాలు ఒప్పుకోవని కేంద్ర మంత్రి విజయ్ సంప్లా పార్లమెంట్‌లో ప్రకటన చేయడం హర్షణీయమన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన మాలమహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండమూరి ప్రకాష్, అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, మేకల హరిబాబు, ఎం. ఆదినారాయణ, గోసాల హనుమంతరావు, ఏలూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై అన్యాయం చేస్తున్న బీజేపీ

ఒంగోలు కలెక్టరేట్ : ఎస్సీ వర్గీకరణను చేస్తామని హామీ ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరివీధి బాబు మాదిగ ఆరోపించారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో గురువారం జరిగిన ఎంఆర్‌పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణపై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పెట్టినా అమలుకాలేదన్నారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే వర్గీకరణ చేస్తామని చెప్పి ఇప్పుడు విస్మరించిందని అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి ఆట్లూరి వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ మాదిగల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పార్టీలకు వచ్చే ఎన్నికల్లో మాదిగల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. సమావేశంలో జడా కొండయ్య, జే. రాజేష్, గాలి ఏసోబు, కొమ్ము ఆశీర్వాదం పాల్గొన్నారు.

చావలి కృష్ణ సేవలు చిరస్మరణీయం

ఎమ్మెల్సీ కరణం బలరామ్

ఒంగోలు కార్పొరేషన్ : యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా, కౌన్సిలర్‌గా చావలి కృష్ణ సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్సీ కరణం బలరామకృష్ణమూర్తి, మాజీ మంత్రి పాలేటి రామారావు పేర్కొన్నారు. స్థానిక నెల్లూరు బస్టాండ్‌లోని బాలకృష్ణ సినిమా హాలులో గురువారం నిర్వహించిన సంస్మరణకు సభకు విచ్చేసిన కరణం బలరాం, పాలేటి రామారావుతోపాటు పలువురు చావలి కృష్ణకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవ పేద విద్యార్థుల అభ్యున్నతికి, అదేవిధంగా యాదవ సామాజిక వర్గం హక్కులు, వారి సమస్యల పరిష్కారంలో చురుకైన పాత్ర పోషించారని కొనియాడారు. అదేవిధంగా కౌన్సిలర్‌గా పనిచేసిన కాలంలో కాలనీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారన్నారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని చెప్పారు. సభలో జడ్పీ మాజీ చైర్మన్ కాటం అరుణమ్మ, విజయవాడ డిప్యూటీ మేయర్ గోగుల వెంకటరమణరావు, కావలి ఏఎంసీ చైర్మన్ దేవరాల సుబ్రమణ్యం, పలువురు మాజీ కౌన్సిలర్లు, యాదవ సంఘం ప్రతినిధులు తదితరులు కృష్ణకు నివాళులు అర్పించారు.

వసతి గృహాన్ని దత్తత తీసుకొన్న ఎస్ఐ

సంతనూతలపాడు : శాంతి భద్రతల పరిరక్షణే కాదు సామాజిక బాధ్యత కూడా తమకర్తవ్యం అంటు ఎస్సీబాలుర వసతి గృహాన్ని సబ్-ఇన్‌స్పెక్టర్ ఎస్.కె.ఖాదర్‌బాషా దత్తత తీసుకున్నారు. గురువారం హాస్టల్‌ను సందర్శించి అక్కడ విద్యార్థులకోసం ప్రతి గదిలో అదనంగా ట్యూబులైట్ ఏర్పాటు చేశారు. టీవీని బహూకరించారు. వసతిగృహంలో పచ్చదనం పెంపొందించేందుకు మొక్కలునాటారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారించేందుకు తమ వంతు కృషి చేస్తానని హాస్టల్ వార్డెన్ అంకబాబుకు హామీఇచ్చారు. ఎస్సై ఖాదర్ బాషాను విద్యార్థులు అభినందించారు.

పేస్ విద్యార్థుల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్



వల్లూరులో పరిసరాలను శుభ్రం చేస్తున్న విద్యార్థులు

ఒంగోలు విద్య : స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో వల్లూరు గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని విద్యార్థుల ద్వారా ప్రజల్లోకి విరివిగా తీసుకెళ్లి అందరికి అవగాహన కలిపించిందన్నారు. తమ కళాశాల ద్వారా రెండురోజులుగా వల్లూరు గ్రామంలో ఉన్నత పాఠశాల, రోడ్లకు ఇరువైపులా ఉన్న చిల్లచెట్లను తొలగించామని చెప్పారు. ప్రజలకు స్వచ్ఛ భారత్ కార్యక్రమ అవసరాన్ని తెలియజేశామన్నారు. ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసన్, ఎన్.ఎస్.ఎస్ అధికారి ప్రకాష్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులను గ్రామస్థులు అభినందించారు.

బాల్య వివాహాన్ని నిలిపివేసిన చైల్డ్‌లైన్

ఒంగోలు క్రైం : పద్నాలుగేళ్ల అమ్మాయికి వివాహం చేస్తున్న విషయం తెలుసుకున్న చైల్డ్‌లైన్ ప్రతినిధులు ఆ వివాహాన్ని అడ్డుకున్నారు. గురువారం స్థానిక గంటాపాలెంలో నివాసం ఉంటున్న కుంచాల దుర్గాప్రసాదుకు తొమ్మిదో తరగతి చదివే విద్యార్థిని ఇచ్చి పెళ్లి చేయబోతున్నారు. సమాచారం తెలుసుకున్న చైల్డ్ లైన్ ప్రతినిధి బి.వి.సాగర్ వెంటనే స్పందించి పోలీసులకు, మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ లక్ష్మీదుర్గలకు తెలిపారు. వెంటనే వారు టూటౌన్ ఇన్‌స్పెక్టర్ పి.దేవప్రభాకర్ ఆధ్వర్యంలో వెళ్లి బాలిక తల్లిదండ్రులకు నచ్చచెప్పి వివాహాన్ని నిలిపివేశారు. బాలికను తిరిగి పాఠశాలలో చేర్పించారు.

మంత్రిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

ఒంగోలు కలెక్టరేట్ : దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాష్ట్రమంత్రి నారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి తొలగించి అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఐఎల్‌వో వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి సుందరం డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యలను నిరసిస్తూ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఎస్‌కే ఖాసీం, కె. వరప్రసాద్, డి. సంగీతరావు, డి. కోటమ్మ, ఉమామహేశ్వరరావు, డి. మారుతి, లక్ష్మయ్య, చీదర్ల నారాయణ, కోటేశ్వరరావు, శ్రీను, పి. ఏసు, కోటయ్య, టి. వెంకయ్య, రామయ్య పాల్గొన్నారు.

నగరంలో నేడు

నేడు ఆఖరి శ్రావణ శుక్రవారం

ఒంగోలు కల్చరల్ : శ్రావణమాస ఆఖరి శుక్రవారం నేడు రానుంది. ఈ సందర్భంగా పలు దేవాలయాలో ప్రత్యేక పూజలు, వ్రతాలు జరగనున్నాయి. ఈ నెల రెండో శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం నిర్వహించుకోలేని మహిళలు నేడు ఆ వ్రతాన్ని ఆచరిస్తారు. అంతేకాకుండా ఈ రోజు వరలక్ష్మీ వ్రతం చేసుకునే మహిళల కోసం కేశవస్వామిపేట శ్రీలక్ష్మీ ప్రసన్న చెన్నకేశవ దేవస్థానంలో ఏర్పాట్లు చేశారు. సంతపేట సాయిబాబా మందిరంలోని నాగలక్ష్మి అమ్మవారు, అచలానంద ఆశ్రమంలో, లలితాశ్రమం, శ్రీవిజయదుర్గా దేవస్థానం, లాయర్‌పేట సాయిబాబా మందిరంలోని రాజరాజేశ్వరి ఆలయం, గాయత్రీ మందిరం, కంచి కామాక్షి దేవస్థానం, శ్రీభువనేశ్వరి సమేత పశుపతీశ్వర స్వామి దేవస్థానం తదితర దేవస్థానాలలో ఆఖరి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు, పూజలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

ఈఎస్ఐ వైద్య సేవలు కోరుతూ నేడు గుంటూరులో ధర్నా

ఒంగోలు కార్పొరేషన్ : ఈఎస్ఐ వైద్య సేవలకు సక్రమంగా అందించాలని కోరుతూ ఈఎస్ఐ సబ్‌స్క్రైబర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం గుంటూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు డి. నాగరాజు, మల్లేశ్వరరావు, రాఘవేంద్రరావు తెలిపారు. నగరంలోని సుందరయ్య భవన్ రోడ్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి ఈఎస్ఐ రెఫరల్ ఆసుపత్రిగా గుర్తింపు ఇచ్చారన్నారు. అక్కడ వైద్య సేవలు సక్రమంగా లభించని కారణంగా పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని, అందుకు నిరసనగా ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ధర్నాలో మునిసిపల్, కార్పొరేషన్ కార్మికులు పాల్గొనాలని వారు కోరారు.

జర్నలిస్టు చేవూరి కుటుంబానికి సాయం

ఒంగోలు కలెక్టరేట్ : ఉద్యోగుల పాట్లు పత్రికా ఎడిటర్, ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ నాయకుడు దివంగత చేవూరి శ్రీరామ్మూర్తికి పలువురు నివాళి అర్పించారు. ఆయన సంతాప సభ స్థానిక సంఘ కార్యాలయంలో గురువారం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడు మేకపాటి మాల్యాద్రి ఆద్వర్యంలో శ్రీరామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రామ్మూర్తి తల్లికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గట్టుపల్లి శివకుమార్, బి. లింగరాజు, ఎస్‌కే అన్వర్‌బాషా, టి. శ్రీనివాసులు, ఎస్‌డి. హమీద్, ఎం. కరీంబేగ్, పి. విఠల్, టి. హనుమంతరావు, ఎం. గోపీ పాల్గొన్నారు.

సినిమా గైడ్

థియేటర్ --- సినిమా

సత్యం --- ఫిదా
రత్నమహల్---ఆనందోబ్రహ్మ
గోపి ---జయజానకి నాయక
సాయిసరోజ్ -- లై
తులసీరాం --- జయ జానకి నాయక
జయరాం ---నిన్నుకోరి
గోరంట్ల సినిమాస్ స్క్రీన్స్‌లలో----
నక్షత్రం, గౌతమ్‌నంద, జయజానకి నాయక, నేనే రాజు నేనేమంత్రి,